ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ : fb.com/vaartha Digital

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

21-12-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 320 పేజీలు: 10+4 వెల: 8.00



కపిల్ చిట్స్ మీ వెంట ఆనందం మీ ఇంట
కపిల్ చిట్స్
KAPIL GROUP
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం




ఢిల్లీలో పలు విమానాలు, రైళ్లు రద్దు

ఆగ్రాలో తాజ్‌మహల్ 'అదృశ్యం'

బెంగాల్‌లో ప్రధాని హెలికాప్టర్ దారిమళ్లింపు

ఉత్తరాదిలో చలి మరింత అధికం

# మంచు ముంపు

పొగమంచు పొరల కింద కరుగుతున్న ఉత్తర భారతం



**న్యూఢిల్లీ, డిసెంబరు 20:** ఉత్తర భారతావని పొగమంచు కమ్మేసింది. ఉదయం వేళ దట్టమైన పొగమంచు అలముకుంటోంది. రెండు మూడు అడుగుల దూరంలో ఎదురుగా ఏముందో కూడా కనిపించని పరిస్థితి నెలకొంది. పంజాబ్ నుంచి ఢిల్లీ, ఉత్తర్‌ప్రదేశ్, బీహార్, బెంగాల్, అసోం తదితర రాష్ట్రాలలో చలి తీవ్రత పెరిగింది. అలాగే పంట వ్యర్థాల తగలబెట్టడంతో వాయుకాలుష్యం తీవ్రస్థాయిలో ఉంది. పొగమంచు కారణంగా ఢిల్లీ విమానాశ్రయంలో విమానాల రాకపోకలకు అంతరాయం కలిగింది. వందకు పైగా విమానాలు రద్దు కాగా, పలు విమానాల రాకపోకలు ఆలస్యమవుతున్నాయి. అలాగే రైళ్ల రాకపోకలపైనా తీవ్ర ప్రభావం పడింది. ఢిల్లీతోపాటు ఉత్తరాది రాష్ట్రాలలో రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి. రోడ్డు రవాణాకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. ఢిల్లీ – ఆగ్రా జాతీయ రహదారిపై పరిస్థితి దారుణంగా ఉంది. 50 మీటర్ల దూరంలో ఉన్న వాహనం కూడా కనిపించని పరిస్థితి ఏర్పడింది. పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తూ

>>2



శనివారం హైదరాబాద్‌లో బ్రహ్మకుమారీస్ కార్యక్రమాన్ని జ్యోతివెలిగించి ప్రారంభిస్తున్న రాష్ట్రపతి ముర్ము. చిత్రంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, మంత్రి సీతక్క తదితరులు

## 'శాంతి సరోవర్'లో ముర్ము

### హైదరాబాద్‌లో కొనసాగుతున్న రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ పర్యటనలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబర్ 20:** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ హైదరాబాద్‌లో పర్యటిస్తున్నారు. ద్రౌపది ముర్ము గురువారం మధ్యాహ్నం నగరానికి రాగా... శనివారం సీపీ రాధాకృష్ణన్ చేరుకున్నారు. మధ్యాహ్న సమయంలో శంషాబాద్ విమానాశ్రయానికి ఆయన చేరుకోగా.. మంత్రి శ్రీధర్ బాబు, అధికారులు ఘనస్వాగతం పలికారు. రామోజీ ఫిల్మ్‌సిటీలో పబ్లిక్ సర్వీస్ కమిషనర్ల ముగింపు సదస్సులో ఉప రాష్ట్రపతి పాల్గొన్నారు. మరోవైపు శీతాకాల విడిది కోసం వచ్చిన రాష్ట్రపతి.. రామోజీ ఫిల్మ్‌సిటీలో శుక్రవారం జరిగిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్‌పర్సన్ల జాతీయ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. శనివారం గచ్చిబౌలిలో బ్రహ్మకుమారిస్ శాంతిసరోవర్‌ను ఆమె సందర్శించారు. ఈ

>>2

# మత విద్వేషులపై కొరడా

### వారిపై కఠిన చర్యలకు వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో చట్టం తెస్తాం

### కాంగ్రెస్‌కు డిసెంబరు 'మిరాకిల్ మంత్'

### సంక్షేమంలో తెలంగాణ దేశంలోనే నం.1

### క్రిస్మస్ వేడుకల్లో సిఎం రేవంత్



శనివారం హైదరాబాద్‌లో క్రిస్మస్ వేడుకల్లో కేక్ కట్ చేస్తున్న సిఎం రేవంత్. చిత్రంలో మంత్రులు తదితరులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబర్ 20:** ఏసుక్రీస్తు జన్మించిన డిసెంబర్ నెల మిరాకిల్ మంత్, డిసెంబర్ నెల క్రీస్తు ఆరాధకులకు మాత్రమే కాదు..తెలంగాణ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీకి కూడా ఒక మిరాకిల్ మంత్ కాంగ్రెస్ అధినేత్రి, తెలంగాణ ప్రదాత సోనియాగాంధీ పుట్టింది డిసెంబర్ నెలలోనే ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నెల కూడా డిసెంబర్ నెలనే అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రభువు బోధనల స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం పని చేస్తోంది ఎవరు ఎన్ని విధాలుగా ఇబ్బంది పెట్టినా, దుష్ప్రచారం చేసినా రాష్ట్రంలో శాంతిని కాపాడుతూ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం అని చెప్పారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడులకు సిఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. మానవ సేవయే మాధవ సేవగా భావించి ప్రేమను పంచాలి, శాంతిని పెంచాలి అని ఏసుక్రీస్తు చాటారు. ద్వేషించే వారిని సైతం ప్రేమించాలని మానవాళికి ఏసుక్రీస్తు సందేశం ఇచ్చా రు అని చెప్పారు. ఎవరి మతాన్ని వారు ఆచరిస్తూనే ఇతర మతాలను గౌరవించాలి మత ప్రాతిపదికన దాడులు చేయాలని చూసి నవారిని, అలాంటి ఘటనలను ప్రభుత్వం అణచివేసిందని తెలిపారు. ఇతర మతాలను కించపరిచేలా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని త్వరలో శాసన సభలో చట్టం ప్రవేశపెడతామని చెప్పారు. ఇతర మతాలను కించపరిచేలా మాట్లాడితే శిక్షించేలా చట్టాన్ని సవరిస్తాం అని చెప్పారు. ఇతర మతాల వారిపై ద్వేష భావం పెంచేలా వ్యవహరించినా, దాడులు చేసినా శిక్షించేలా కర్ణాటకలోచట్టం తెచ్చారని, అన్ని మతాలకు సమాన గౌరవాన్ని కల్పిస్తామని చెప్పారు. క్రిస్టియన్, ముస్లింల శ్మశాన వాటికల సమస్యను తీరుస్తామని, చాలా గ్రామాల్లో దగ్గరలో ప్రభుత్వ స్థలాలు లేనందున దూరంగానైనా ప్రభుత్వం స్థలాలను

>>2

### 18 మంది ఎమ్మెల్యేలకు సిఎం వార్నింగ్

సర్పంచ్ ఎన్నికల ఫలితాలపై అధిష్ఠానం సమీక్ష

సొంత బంధువులకు టిక్కెట్లు ఇవ్వడంతోనే నష్టం

2

# బిఆర్ఎస్ కీలక భేటీ నేడే



హాజరు కానున్న మాజీ సిఎం కెసిఆర్

రాష్ట్రానికి జరుగుతున్న జలదోపిడిపై ప్రత్యేక చర్చ

ప్రజా ఉద్యమాలపై కార్యాచరణ ప్రకటించే అవకాశం

**ప్రభాతవార్త ప్రధానప్రతినిధి, హైదరాబాద్, డిసెంబర్ 20:** బీఆర్ఎస్ అధినేత,మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అధ్యక్షతన ఆదివారం మధ్యాహ్నం 2గంటలకు తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ఎల్పీ, రాష్ట్ర కార్యవర్గ సంయుక్త సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో పాల్గొనేందుకు ఎర్రవల్లి నుంచి హైదరాబాద్‌లోని నందినగర్ నివాసానికి కేసీఆర్ శనివారం సాయంత్రం వచ్చారు. ఆదివారం మధ్యాహ్నం తెలంగాణ భవన్‌లో జరగనున్న భేటీలో తెలంగాణ రాష్ట్రానికి జరుగుతున్న జలదోపిడీపై చర్చించనున్నారు. కృష్ణా, గోదావరి జలాల విషయంలో రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయంపై, పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన నీటిపారుదల ప్రాజెక్టులను కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు తీసుకుపోవడంలో నిరక్ష్య వైఖరి చూపిస్తుందంటూ ఈ సమావేశంలో చర్చ జరుగనున్నది. గోదావరి, కృష్ణ జలాలను కొల్లగొడుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దోపిడీని అడ్డుకోవడంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని స్పష్టం చేయనున్నారు. ఈ క్రమంలో తెలంగాణ ప్రజల రైతాంగ సాగునీటి హకులను కాపాడుకోవడానికి మరో ప్రజా ఉద్యమం తప్పదని బీఆర్ఎస్ భావిస్తున్నది. ఏపీ జలదోపిడీపై తెలంగాణ ప్రజా ఉద్యమాలు ఎలా చేపట్టాలనే అంశంపై పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో పార్టీ నాయకులతో కలిసి అధినేత కేసీఆర్ లోతుగా చర్చించనున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వమే తిరిగి వచ్చి ఉంటే ఈపాటికి పాలమూరు ఎత్తిపోతల ప్రాజెక్టు నుంచి నీళ్లు అందేవి. పాలమూరు, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల ప్రజల, రైతాంగ ప్రయోజనాలు కాపాడబడేవి. కానీ, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కారు పాలమూరు ప్రాజెక్టుపై పూర్తి నిరక్ష్య వైఖరిని ప్రదర్శిస్తున్నది. బీఆర్ఎస్ 90 శాతం పనులు పూర్తిచేయగా, మిగిలిన 10 శాతం పనులు చేయకపోవడంతో మూడు జిల్లాల ప్రజలు, రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. రెండేండ్లు గడిచినా రాష్ట్ర రైతాంగ ప్రయోజనాలను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వంపై ఇంకా తెలంగాణ సమాజం మోనం వహించజాలదు. పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు, కృష్ణా జలాల్లో కేవలం 45 టీఎంసీలకు ఒప్పుకోవడం క్షమించరాని ఘోరం. సాగునీటి అంశంలో తెలంగాణ రైతాంగ ప్రయోజనాలను కాపాడే విషయంలో బీఆర్ఎస్ పార్టీ ఎన్నటికీ రాజీ పడబోద్దు అని కేసీఆర్ స్పష్టంచేశారు. ఇలాంటి కీలక సమయంలో నీటి కేటాయింపులు, ఏపీ జలదోపిడీ వంటి విషయాలతోపాటు, పార్టీ సంస్థాగత నిర్మాణ విషయాలు సహా పలు అంశాలను రేపు

>>2

## ఖమ్మం ఆర్‌టిఒలో 'ఏజెంట్ రాజ్యం'

### ఎసిబి దాడితో వెలుగులోకి వచ్చిన వ్యవస్థాగత అవినీతి

**ఖమ్మం బ్యూరో ప్రభాతవార్త డిసెంబర్20:** ఖమ్మం రోడ్డు రవాణా కార్యాలయం (ఆర్‌టిఓ) లో ఎన్నాళ్లుగానో నడుస్తున్న ఏజెంట్ల వ్యవస్థ అక్రమాలు ఏసీబీ ఆకస్మిక తనిఖీతో బద్దలైంది. ప్రజల నుంచి నేరుగా సేవలు అందాల్సి న కార్యాలయం, మధ్యవర్తుల చేతుల్లో బందీ అయిందన్న అనుమానాలకు ఈదాడి బలమైన ఆధారాలను చూపించింది. 13 మంది ఏజెంట్లు అదుపులోకిఏజెంట్లు అవినీతి కార్యకలాపాలకు పాల్పడుతున్నారన్న విశ్వసనీయ సమాచారంతో, శనివారం మధ్యాహ్నం 1 గంటల సమయంలో ఖమ్మం ఏసీబీ రేంజ్ అధికారులు ఆర్‌టిఓ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలో 13 మంది ఏజెంట్లను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టడం గమనార్హం.లెక్కలేని నగదు, వందల సంఖ్యలో అసలైన పత్రాలు తనిఖీల్లో ఏజెంట్ల వద్ద నుంచి రూ.78,120/ లెక్క చూపని నగదును స్వాధీనం చేసుకున్నారు. అంతకన్నా ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే!

>>2



# 1000 విజయ డెయిరీ పార్లర్లు

### రాష్ట్ర ప్రజలకు చేరువలో పాల ఉత్పత్తులు

### కేటాయింపులో మహిళలకు పెద్ద పీట

### బృహత్తర ప్రణాళిక సిద్ధం చేసిన సర్కార్

**హైదరాబాద్, డిసెంబరు 20, ప్రభాతవార్త:** విజయ డెయిరీ ఉత్పత్తులను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇదే సమయంలో మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించేలా ఒక బృహత్తర ప్రణాళికను సిద్ధం చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 1,000 విజయ డెయిరీ పార్లర్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు పాడి పరిశ్రమాభివృద్ధి సమాఖ్యకు ఆదేశాలు జారీ చేసింది. మండలానికి ఒకటి, ప్రతి మున్సిపాల్టీకి 2 చొప్పున ఈ పార్లర్లను అందుబాటులోకి తీసుకురానున్నారు. పశుసంవర్ధక శాఖ అధికారవర్గాల వివరాల ప్రకారం ముఖ్యంగా ఇందిరా మహిళా శక్తి పథకం కిందమహిళలకు ప్రాధాన్యత ఇస్తూ వారిని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడమే ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశ్యం. ఈ పార్లర్ల ఏర్పాటుకు అవసరమైన ఆర్థిక వనరులను ప్రభుత్వం వివిధ రూపాల్లో సమకూరుస్తోంది. ఒక్కో పార్లర్ ఏర్పాటుకు సుమారు 5 లక్షల రూపాయల వ్యయం అవుతుందని అంచనా. ఇందులో 3 లక్షల రూపాయలు డిపాజిట్ కోసం, మరో 2 లక్షల రూపాయలు మౌలిక సదుపాయాల కోసం కేటాయిస్తారు. అలాగే ఇంకో 2 లక్షల రూపాయల సాయం ప్రభుత్వ శాఖ ద్వారా అందుతుంది. మహిళలు వ్యక్తిగతంగా లేక సంఘాల కింద తమ వాటాగా ఒక లక్ష రూపాయలు సమకూర్చుకుంటే, మిగిలిన 2 లక్షల రూపాయలను రుణంగా అందిస్తారు. తద్వారా సామాన్య మహిళలు కూడా సులభంగా ఈ వ్యాపారంలో అడుగుపెట్టే అవకాశం కలిగింది. మరోపక్క విజయ డెయిరీ విక్రయాలను

>>2


అన్నిటికన్నా ముందు లైఫ్ ఇన్సూరెన్స్

ప్రీమియంలు ఆగిపోతాయి.



ప్రయోజనాలు నడుస్తూంటాయి.

ఆకర్షణీయమైన రాబడులతోపాటు జీవిత బీమా రక్షణ

| పాలసీ గడువు | ప్రీమియం చెల్లింపు గడువు |
|---|---|
| 16 | 10 |
| 21 | 15 |
| 25 | 16 |

ఎల్ఐసి వారి జీవన్ లాభ్

పార్, నాన్-లింక్డ్, లైఫ్, ఇండివిడ్యువల్, సేవింగ్స్ ప్లాన్

Plan No.: 736 UIN No.: 512N304V03

- కనీస జీవిత బీమా మొత్తం : ₹200,000/-.
- గరిష్ట జీవిత బీమా మొత్తం : పరిమితి లేదు
- కనీస ప్రవేశ వయసు : 8 ఏళ్ళు
- గరిష్ట ప్రవేశ వయసు : పాలసీ గడువు 25/21/16 ఏళ్ళకు 50/54/59 ఏళ్ళు

వివరాల కొరకు, మీ ఏజెంట్‌ని/సమీపంలో ఉన్న ఎల్ఐసి బ్రాంచిని సంప్రదించండి లేదా 56767474కి మీ నగరం పేరు ఎస్ఎంఎస్ చేయండి

డౌన్‌లోడ్ చేసుకోండి ఎల్ఐసి మొబైల్ యాప్ LIC digital | సందర్శించండి: licindia.in | కాల్ సెంటర్ సర్వీసు (022) 6827 6827 | మా వాట్సాప్ నం. 8976862090 'Hi' చెప్పండి

మమ్మల్ని ఫాలో అవ్వండి: LIC India Forever | IRDAI Regn No.: 512

ప్రొడక్ట్‌లో అంచనావేసిన బోనస్‌ల యొక్క నష్ట కారకాలు గ్యారంటీ అయినవి కావు. గత పనితీరు భవిష్యత్తు బోనస్‌లను సూచించాలని లేదు మరియు ఈ ప్రొడక్ట్‌లు పెట్టుబడులు, ఖర్చుల నిర్వహణ, మోర్టాలిటి మరియు ల్యాప్స్‌ల పరంగా ఇన్సూరర్ యొక్క మొత్తం పనితీరుకు లోబడి ఉంటాయి.

LIC లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా LIFE INSURANCE CORPORATION OF INDIA

ప్రతి క్షణం మీకు తోడుగా

LIC/P1/2024-25/52/Tel



శనివారం అసోంలోని నాగావ్ జిల్లాలో సైరాంగ్- న్యూఢిల్లీ రాజధాని ఎక్స్‌ప్రెస్ రైలు ఏనుగుల గుంపును ఢీకొన్న దృశ్యం

## 'శాంతి సరోవర్'లో ముర్ము

>> సందర్భంగా గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, మంత్రి సీతక్క రాష్ట్రపతి ముర్ముకి ఘనస్వాగతం పలికారు. బ్రహ్మ కుమారిస్ 21వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆమె మొక్కలు నాటారు. కాగా, రెండ్రోజుల పర్యటన సందర్భంగా శనివారం హైదరాబాద్‌కు చేరుకున్న ఉపరాష్ట్రపతి.. నేరుగా రామోజీ ఫిల్మ్ సిటీకి వెళ్లారు. అక్కడ నిర్వహిస్తున్న జాతీయ స్థాయి పబ్లిక్ సర్వీస్ కమిషన్ల ఛైర్‌పర్సన్ల సమావేశ ముగింపు సెషన్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం లోక్‌భవన్‌కి రోడ్డు మార్గంలో వెళ్లి రాత్రికి అక్కడే బస చేశారు.

ఆదివారం ఉదయంశ్రీ రామచంద్ర మిషన్, హార్ట్‌ఫుల్‌నెస్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కన్హా శాంతి వనంలో నిర్వహించే వరల్డ్ మెడిటేషన్ డే కార్యక్రమానికి ఆయన హాజరవుతారు. అనంతరం ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ నేరుగా ఢిల్లీకి బయలుదేరుతారు. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి పర్యటనల నేపథ్యంలో తెలంగాణ, హైదరాబాద్ పోలీసులు భారీ బందోబస్తు నిర్వహిస్తున్నారు.

## ఖమ్మం ఆర్‌టిఒలో 'ఏజెంట్ రాజ్యం'

>> 837 అసలైన వాహన రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్లు, డ్రైవింగ్ లైసెన్సులు ఏజెంట్ల వద్ద ఉండటం. ఇవన్నీ అధికారిక కార్యాలయాల పరిధిలో మాత్రమే ఉండాల్సిన పత్రాలే కావడం గమనార్హం.ఆర్‌టిఓ కార్యాలయంలో పర్యవేక్షణ లోపాలా? లేక మౌన సమ్మతమా?హాజరు రిజిస్టర్, నగదు రిజిస్టర్ వంటి కీలక రికార్డులు సరిగా నిర్వహించకపోవడం బయటపడింది. అనధికార వ్యక్తులు అధికారిక పత్రాలను నిర్వహిస్తున్నప్పటికీ, ఇది ఎలా సాధ్యమయ్యిందన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇది కేవలం నిరక్ష్యమ్లా? లేక వ్యవస్థలోపల నుంచే ఇచ్చిన మౌన సమ్మతమా అన్న అనుమానాలకు ఆస్కారం కలుగుతోంది.

ప్రజలకే నష్టం.. మధ్యవర్తులకే లాభండ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్ వంటి సేవలు నేరుగా, పారదర్శకంగా అందాల్సిన చోట, ఏజెంట్ల జోక్యం వల్ల సాధారణ దరఖాస్తుదారులు అనవసర ఆర్థిక భారాన్ని మోసిన పరిస్థితి స్పష్టమవుతోంది. 'డబ్బులిస్తేనే పని' అన్న భావన బలపడటంతో ప్రజలు వ్యవస్థపై విశ్వాసం కోల్పోతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.ప్రభుత్వానికి సమగ్ర నివేదిక.. చర్యలపై ఎదురుచూపులుఈ వ్యవహారంలో సంబంధిత అధికారులు తమ విధులను సమర్థంగా నిర్వర్తించలేదన్న అభిప్రాయానికి ఏసీబీ వచ్చినట్లు తెలుస్తోంది. ఏజెంట్లకు స్వేచ్ఛగా అవకాశం కల్పించిన అధికారులపై క్రమశిక్షణా, చట్టపరమైన చర్యలు సూచిస్తూ ప్రభుత్వానికి సమగ్ర నివేదిక సమర్పించనున్నట్లు అధికారులు తెలిపారు.లంచాలపై పోరాటానికి 1064ప్రభుత్వ కార్యాలయాల్లో ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే ప్రజలు ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ 1064ను సంప్రదించవచ్చని అధికారులు మరోసారి గుర్తు చేశారు. ఫిర్యాదుదారుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు.

## అజ్మీర్ షరీఫ్ దర్గాకు చాదర్ సమర్పించిన సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్20:** అజ్మీర్ షరీఫ్ దర్గాకు రాష్ట్ర ప్రభుత్వం తరపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చాదర్ సమర్పించారు. ఈ సందర్భంగా శనివారం సచివాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో... మంత్రులు అజారుద్దీన్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి,ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యేలు, టిఎంఆర్ ఈఐఎస్ వైస్ ఛైర్మన్ ఫహీం ఖురేషీ, తెలంగాణ హజ్ కమిటీ ఛైర్మన్ అఫ్జల్ బియాబని, వక్ఫ్ బోర్డు ఛైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీ, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, ముస్లిం మైనారిటీ నేతలు పాల్గొన్నారు.

## నాంపల్లి కోర్టుకు హాజరైన ముఖ్యమంత్రి రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్20:** ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి శనివారం నాంపల్లిలోని ప్రజాప్రతినిదుల కోర్టుకు హాజరయ్యారు. ఓయు,తిరుమలగిరి,మట్టంపల్లి పిఎస్‌లలో నమోదైన కేసుల్లో ప్రజాప్రతినిధుల కోర్టుకు విచారణకు వ్యక్తిగతంగా హాజరయ్యారు.

కోర్టులో జడ్జి ముందు రేవంత్ రెడ్డి ఎగ్జామినేషన్ (ప్రశ్నోత్తరాలు) ప్రక్రియ పూర్తి చేశారు. 3 కేసుల విచారణను ప్రజాప్రతినిధుల కోర్టు ఫిబ్రవరి 4కు వాయిదా వేసింది. కాగా, ఎన్నికల ప్రచార సమయంలో తనపై నమోదైన కేసుల విషయంలో గతంలోనూ సిఎం రేవంత్‌రెడ్డి ప్రజాప్రతినిధుల కోర్టుకు వ్యక్తిగతంగా హాజరయ్యారు.

## అసెంబ్లీ కార్యదర్శిగా తిరుపతి, మండలి కార్యదర్శిగా నరసింహాచార్యులు నియామకం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్20:** అసెంబ్లీ కార్యదర్శిగా తెలంగాణ స్టేట్ వక్ఫ్ ట్రిబునల్ ఛైర్మన్ జస్టిస్ రెండ్ల తిరుపతి నియామకం అయ్యారు. తిరుపతి 2023లో సచివాలయంలో లా సెక్రటరీగా రేండేళ్ల పాటు విధులు నిర్వహించారు. వివిధ జిల్లాల్లో జడ్జీగా బాధ్యతలు నిర్వహించారు. ఇదిలా ఉండగా, ఇప్పటి వరకు అసెంబ్లీ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించిన డాక్టర్ వి.నరసింహాచార్యులు శాసనమండలి కార్యదర్శిగా బదిలీ అయ్యారు.

ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు శనివారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. అసెంబ్లీ కార్యదర్శిగా నరసింహాచార్యులు 2017లో నియమితులు కాగా, 2019లో రిటైర్ అయినప్పటికీ, ఆయన సర్వీస్‌ను గత ప్రభుత్వం,ప్రస్తుత ప్రభుత్వం పొడిగించింది. కాగా లోక్‌సభ,రాజ్యసభ తరహాలో అసెంబ్లీ,మండలి కార్యాకలాపాల నిర్వహణకు వేర్వేరు సెక్రటరీలను నియమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో అసెంబ్లీ కార్యదర్శిగా తిరుపతి,మండలి కార్యదర్శిగా నరసింహాచార్యుల నియామకాలకు ఉత్తర్వులు జారీ అయ్యాయి.

## విద్వేషులపై కొరడా

>> సమకూరుస్తుందని తెలిపారు. అయితే గ్రామాల్లో నుంచి భౌతిక కాయాలను దూరం తీసుకెళ్లి అంత్యక్రియలు చేసుకునేందుకు అంబులెన్స్‌లను వినియోగించుకోవాలని సూచించారు.ప్రజా ప్రభుత్వంలో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం అందిస్తున్నాం 50 లక్షల పేద కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత కరెంట్ అందించి పేదల కుటుంబాల్లో వెలుగులు నింపాం అని చెప్పారు.రెండేళ్లలో వ్యవసాయంపై రూ.1.4లక్షల కోట్లు ఖర్చు పెట్టామని చెప్పారు. ఆనాడు ఆహార భద్రత చట్టం తీసుకువచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం, ఇవాళ రాష్ట్రంలో 3 కోట్ల 10 లక్షల మంది పేదలకు సన్న బియ్యం అందిస్తున్నాం పేదలను మా కుటుంబ సభ్యులుగా భావించి వారికి సన్న బియ్యం అందిస్తున్నాం అని చెప్పారు. క్రిస్టియన్ మిషనరీలు విద్య, వైద్యాన్ని ప్రాధాన్యతగా తీసుకుని పేదలకు అందించాయి ఒక యుద్ధంలా, యజ్ఞంలా అంకితభావంతో ప్రభుత్వంతో పోటీ పడి పేదలకు విద్య, వైద్యాన్ని అందించాయని అభినందించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు మనిషి సగటు జీవన ప్రమాణం 32 ఏళ్లు, ప్రస్తుతం 72 ఏళ్లకు చేరుకున్నామంటే ఇందుకోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎంత ప్రయత్నం చేశాయో,అంతే సమానంగా క్రిస్టియన్ మిషనరీస్ సంస్థలు కృషి చేశాయన్నారు. మైనారిటీలకు అందించే సంక్షేమం ఎవరి దయ కాదు.. అదివారిహక్కు అని చెప్పారు. తెలంగాణ రైసింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ కు అనుగుణంగా రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళతాం అభివృద్ధి, సంక్షేమంలో దేశంలోనే తెలంగాణను నెంబర్ వన్‌గా తీర్చిదిద్దుతాం అని చెప్పారు. ఈ వేడుకల్లో సిఎంతో పాటు మంత్రులు అజారుద్దీన్, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి,అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ క్రిస్టియన్ మత పెద్దలు పాల్గొన్నారు.

## డెయిరీ పార్లర్లు

>> రెట్టింపు చేయడమే లక్ష్యంగా రద్దీగా ఉండే ప్రదేశాలు, ప్రభుత్వ కార్యాలయాల ఆవరణల్లో ఈ పార్లర్లను నెలకొల్పనున్నారు. హైదరాబాద్‌లో నిరుద్యోగుల కోసం ప్రత్యేకంగా ఇప్పటికే ఉన్న వాటికి అదనంగా మరో 100 పార్లర్లను ఏర్పాటు చేయాలని కూడా నిర్ణయించారు. ఈ పార్లర్ల ద్వారా పాలు,పెరుగుతో పాటు విజయ డెయిరీ తయా రుచేసే పలురకాల ఉత్పత్తులను విక్రయిం చవచ్చు.

వ్యాపారం సమర్థవంతంగా సాగితే నిర్వహణ ఖర్చులు పోను నెలకు సుమారు లక్ష రూపాయల వరకు ఆదాయం పొందే అవకాశం ఉండటం ఉంటుందని అంచనా.

### వారం - వర్జ్యం

21-12-2025, ఆదివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
పుష్యమాసం, ఉత్తరాయణం
హేమంత ఋతువు, శుక్లపక్షం
శు.పాడ్యమి ఉ.9.10
పూర్వాషాఢ రా.3.38, మూల కార్తె
వర్జ్యం : మ.12.14-1.57
దు.సా.4.08-4.53
రాహుకాలం - సా.4.30-6.00

### వార్తాఫలం

**మేషం:** జీవిత భాగస్వామితో స్వల్ప విభేదాలు తలెత్తుతాయి. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది.

**వృషభం:** ఇంటిలో తల్లి ఆరోగ్యం కొంతకలవర పెడుతుంది. గృహనిర్మాణ యత్నాలు ఫలించవు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది.

**మిథునం:** శాస్త్ర, సాంకేతిక విషయాలయందు ఆసక్తి చూపుతారు. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం.

**కర్కాటకం:** పట్టుదలతో ముందుకు సాగి పనులు పూర్తి చేస్తారు. చర్చాగోష్ఠులలో చురుకుగా పాల్గంటారు. విందు,వినోదాలు

**సింహం:** పారిశ్రామిక, రాజకీయ రంగాల వారు అరుదైన ఆహ్వానాలు అందుకుంటారు. మిత్రుల కలయిక.

**కన్య :** ఆస్తి వివాదాలు పరిష్కార దశకు చేరుకుంటాయి. కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన ఉంటుంది.ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహ కరంగా ఉంటుంది.

**తుల :** దూర ప్రయాణాలలో నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. ఇంటా బయటా అనుకూలం.

**వృశ్చికం:** సంఘంలో పలుకుబడి కలిగిన వ్యక్తులతో పరిచయాలు ఏర్పరచుకుంటారు. వస్తు కొనుగోలు.స్వల్ప ధనలాభం పొందుతారు.

**ధనుస్సు:** సన్నిహితల సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. కాంట్రాక్టులు లాభిస్తాయి.వస్త్రలాభం.

**మకరం:** భూ సంబంధిత వివాదాలు తీరి లబ్ధిపొందుతారు. బంధువుల రాక ఆనందం కలిగిస్తుంది.క్రయవిక్రయాలలో ప్రోత్సాహం.

**కుంభం:** సోదరుల నుండి స్వల్ప విభేదాలు తలెత్తుతాయి. రాజకీయరంగాలలోని వారికి విదేశీ పర్యటనలు. మిత్రుల కలయిక.

**మీనం:** ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. సెల్ఫ్ డ్రైవింగ్ పట్ల మెలకువ అవసరం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# మంచు ముంపు

>> వాహనాల రాకపోకలను నియంత్రిస్తున్నారు. మరో వైపు ఢిల్లీలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ (ఏక్యూఐ) పడిపోతుండటంతో జనం అనారోగ్యాలపాలవుతున్నారు. ముఖ్యంగా చిన్నారులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. వాయు కాలుష్యం కారణంగా స్కూళ్లకు సెలవులు ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఈ నేపథ్యంలో విద్యా సంస్థలలో ఎయిర్ ప్యూరిఫైయర్లు ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.

ఉత్తర్‌ప్రదేశ్, బిహార్, అసోం తదితర ఉత్తరాది రాష్ట్రాలలో పరిస్థితి దారుణంగా ఉంది. ప్రధానంగా రైలు, రోడ్డు రవాణాపై తీవ్ర ప్రభావం పడింది. పలు రైళ్లు రద్దు కాగా, మరికొన్ని రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి. ఓ వైపు పొగమంచు, మరోవైపు పెరిగిన చలితీవ్రతతో చిన్నారులు, వృద్ధులు ఇళ్ల నుంచి బయటకు రాని పరిస్థితి నెలకొంది. సాధారణ జనజీవనానికి తీవ్ర ఇబ్బంది పరిస్థితి నెలకొంది.

**తాజ్‌మహల్ అదృశ్యం**

అటు ఆగ్రాలోని తాజ్‌మహల్‌ను పొగమంచు కప్పేసింది. పొగమంచు కారణంగా వ్యూ పాయింట్ నుంచి తాజ్ అందాలను చూడలేకపోతున్నామని పర్యాటకులు వాపోతున్నారు. తాజ్ మహల్ అందాలను కనులారా వీక్షించాలని వేల కిలోమీటర్ల దూరం నుంచి వస్తున్న సందర్శకులు, పొగమంచు కారణంగా ఏమీ కనిపించకపోవడంతో తీవ్ర నిరాశతో వెనుదిరుగుతున్నారు. శనివారం ఉదయం పొగమంచు తాజ్ మహల్ ను కమ్మేసిన దృశ్యాన్ని ఓ పర్యాటకుడు వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. వ్యూ పాయింట్ నుంచి చూస్తే తెల్లటి పొగమంచు తప్ప తాజ్ కనిపించలేదని ఆయన పేర్కొన్నారు. ఆ వీడియో చూసిన నెటిజన్లు అక్కడ తాజ్ మహల్ ఎక్కడుందంటూ కామెంట్లు పెడుతున్నారు. శనివారం ఉదయం తాజ్ మహల్ ప్రధాన ద్వారం వద్ద నిలబడినా లోపల ఉన్న కట్టడం కనిపించలేదు. దీంతో పర్యాటకులు దీనిని 'తాజ్ మహల్' అనాలా? లేక 'ఫాగ్ మహల్' అనాలా? అంటూ సోషల్ మీడియాలో సెటైర్లు వేస్తున్నారు.

**ప్రధాని హెలికాప్టర్ మళ్లింపు**

ప్రధాని మోడీ శనివారం ఉదయం 11గం.ల సమయంలో కోల్‌కతా ఎయిర్‌పోర్ట్ నుంచి నదియా జిల్లాలోని తహెర్‌పూర్‌కు హెలికాప్టర్‌లో బయలుదేరి వెళ్లారు. పొగమంచు కారణంగా ల్యాండింగ్‌కు సాధ్యం కాలేదు. భారీ పొగమంచు కారణంగా విజిబిలిటీ తగ్గడంతో హెలికాప్టర్ కొద్దిసేపు అదే ప్రాంతంలో చక్కర్లు కొట్టి తిరిగి కోల్‌కతా విమానాశ్రయానికి వెళ్లాల్సి వచ్చింది. పొగమంచు కమ్మేయడంతో ఈ పరిస్థితి తలెత్తిందని అధికారులు పేర్కొన్నారు. వాతావరణ పరిస్థితులు అనుకూలించే వరకూ మోడీ అక్కడే వేచి చూశారని అధికారులు తెలిపారు.

## 18మంది ఎమ్మెల్యేలకు సిఎం రేవంత్ వార్నింగ్

### సర్పంచ్ ఎన్నికల ఫలితాలపై అధిష్ఠానం సమీక్ష

### సొంత బంధువులకు టిక్కెట్లు ఇవ్వడంతోనే నష్టం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్20:** పంచాయతీ ఎన్నికల్లో సరిగ్గా పని చేయలేదంటూ 18 మంది ఎమ్మెల్యేలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయతీ ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం శనివారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షినటరాజన్ తదితరులు సమావేశానికి హాజరయ్యారు. పంచాయతీ ఎన్నికల ఫలితాలపై చర్చించారు. ఈ సందర్భంగా, పలు ప్రాంతాల్లో రెబల్స్‌ను సమన్వయం చేయలేకపోయారంటూ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులపై రేవంత్ రెడ్డి, మహేశ్ కుమార్ గౌడ్ అసహనం వ్యక్తం చేశారు.

రెబల్స్‌తో సమన్వయ లోపం, బంధువులను అభ్యర్థులుగా నిలబెట్టడం ద్వారా పార్టీకి తీరని నష్టం చేశారని సీఎం అన్నారు. ఇప్పటికైనా తీరు మార్చుకుని పార్టీ నియమ నిబంధనలకు లోబడి పని చేయాలని ఆదేశించారు. ఎన్నికలు జరిగిన 12,702 గ్రామ పంచాయతీలలో 7,527 కాంగ్రెస్, 808 మంది కాంగ్రెస్ రెబల్స్ నెగ్గారు,మొత్తంగా 8,335 గ్రామ పంచాయతీలలో కాంగ్రెస్, కాంగ్రెస్ రెబల్స్ గెలుచుకున్నారు. అంటే 66 శాతం సర్పంచ్ స్థానాలను కాంగ్రెస్ గెలుచుకుంది. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్(3511-27.64శాతం), బీజేపీ(710-5.59శాతం) కూటమిగా 4,221 సర్పంచ్ స్థానాల్లో గెలిచారు.అంటే 33 శాతం ఓట్లు సాధించారు. కమ్యూనిస్టులు(సిపిఐ,సిపిఎం),ఇతరులు 146సర్పంచ్ స్థానాల్లో గెలిచారు. అంటే 1 శాతం ఫలితాలు సాధించారు. రాష్ట్రంలో కోటీ 58లక్షల 53వేల 960 మంది ఓటర్లు ఉండగా, కోటీ 35లక్షల 23వేల 137 మంది ఓటర్లు పోలింగ్‌లో పాల్గొన్నారు.రాష్ట్రంలో 94 శాసనసభ నియోజవర్గాల్లో గ్రామ పంచాయతీఎన్నికల జరిగితే అందులో 87 శాసనసభ స్థానాల్లో కాంగ్రెస్ అత్యధిక ఫలితాలు సాధించింది. బీఆరెస్ 6 నియోజవర్గాల్లో , బీజేపీ 1(ముధోల్) నియోజకవర్గంలో అత్యధిక ఫలితాలు సాధించింది. కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లోనూ ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టారు.ప్రస్తుతం 66 అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే స్థానిక సంస్థల పంచాయతీల ఫలితాల మేరకు ఇప్పుడు 21 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అధిక్యం సాధించింది. కాగా, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పూర్తిగా పట్టున్న స్థానాలను కోల్పోవడంపై కాంగ్రెస్ అధిష్ఠానం సీరియస్‌గా ఉంది. ఈ క్రమంలో బాధ్యులపై అధిష్ఠానం ఆగ్రహం వ్యక్తం చేసింది. దాదాపు 18 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉన్న చోట పంచాయతీ ఎన్నికల ఫలితాలు అత్యల్ప స్థాయిలో ఉండటంపై సిఎం రేవంత్‌రెడ్డి,టిపిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌తో కలిసి అధిష్ఠానం విశ్లేషణ చేసినట్లు సమాచారం. పంచాయతీ ఎన్నికల్లో ఎమ్మెల్యేల పనితీరు బాగా లేదని, చాలా చోట్ల ఎన్నికల పట్ల నిర్లక్ష్యం వహించారని అభ్యర్థుల ఎంపికను పట్టించుకలేదని సమాచారం. రెబల్స్‌ను బుజ్జగించలేదు, సొంత బంధువులకు టికెట్ ఇప్పించేందుకు పార్టీకి నష్టం చేశారని పిసిసి తేల్చింది. దీంతో అగ్ర నాయకులు ఎమ్మెల్యేలకు అక్షింతలు వేశారు. ఎమ్మెల్యేల పనితీరుపై దాదాపు రెండు,మూడు రోజులుగా సమీక్ష జరిగినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ ఘటన మరోసారి రిపీట్ అయ్యిందంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఇకనైనా వచ్చే జెడ్పిటీసీ,ఎంపిటీసీ ఎన్నికల్లో నైనా అప్రమత్తంగా ఉండి అత్యధిక స్థానాలు సాధించేలా ఇప్పటి నుంచి ప్లాన్ చేసుకోవాలని అధిష్ఠాన పెద్దలు ఎమ్మెల్యేలకు సూచించినట్లు సమాచారం.



గౌహతిలో లోక్‌ప్రియ గోపీనాథ్ బర్దోలోయ్ అంతర్జాతీయ విమానాశ్రయం కొత్త టెర్మినల్ భవనాన్ని శనివారం ప్రారంభిస్తున్న ప్రధాని మోడీ. చిత్రంలో అసోం సిఎం హిమంత బిస్వ తదితరులు

## బిఆర్ఎస్ కీలక భేటీనేడే

>> జరిగే సంయుక్త సమావేశంలో పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన కూలంకషంగా చర్చ జరగనున్నది. అందుకు అనుగుణంగా చేపట్టబోయే ప్రజా ఉద్యమాల నిర్మాణం, అనుసరించాల్సిన కార్యాచరణపై కీలక నిర్ణయాలు ఉంటాయి. తెలంగాణ సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణ, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల నిర్మాణం, జలాల కేటాయింపు, కృష్ణా, గోదావరి జలాల విషయంలో ఏపీ జలదోపిడీపైన పోరాడేందుకు ఒక ఉద్యమ స్వరూపానికి ఈ సమావేశంలో బీజం పడనున్నది.పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం 91 టీఎంసీలు కేటాయిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు కేవలం 45 టీఎంసీలు ఇస్తే చాలని కేంద్రం ఎదుట దేబిరించడం బాధాకరం. 45 టీఎంసీలకు అంగీకరిస్తూ కేంద్రం వద్ద రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మోకరిల్లి రావడం రాష్ట్ర రైతాంగ ప్రయోజనాలను తాకట్టు పెట్టడమే. కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేయడమే. రాష్ట్రానికి, ముఖ్యంగా పాలమూరు, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల రైతాంగ ప్రయోజనాలు దెబ్బతింటున్న నేపథ్యంలో రాష్ట్రం నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు ఉండి కూడా ఒకరూ మాట్లాడిన పాపాన పోవట్లేదు. బీజేపీయే తెలంగాణ రైతాంగ ప్రయోజనాలకు గండి కొడుతున్నదనే విషయం స్పష్టమవుతున్నది. రాష్ట్రానికి సాగునీటి పథకాల విషయంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేస్తున్న అన్యాయాన్ని, కావేరి తదితర నదుల అనుసంధానం పేరుతో ఏపీ జలదోపిడీకి సహకరిస్తున్న కేంద్రం విధానాన్ని ఎదురోవాలంటే తెలంగాణ సమాజానికి మరోసారి ప్రత్యక్ష పోరాటాలే శరణ్యం అని పార్టీ అధినేత కేసీఆర్ భావిస్తున్నారు.

## బడ్జెట్‌పై ఊహాజనిత అంచనాలు పంపొద్దు

### అన్ని శాఖలను ఆదేశించిన తెలంగాణ ఆర్థిక శాఖ

### 2026-27 వార్షిక బడ్జెట్ కసరత్తు ప్రారంభం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్20:** తెలంగాణ ఆర్థిక శాఖ 2026-27 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ రూపకల్పనకు శ్రీకారం చుట్టింది. ఈ మేరకు అన్ని శాఖల నుంచి బడ్జెట్ ప్రతిపాదనలు కోరింది. జనవరి 3లోపు ప్రతిపాదనలు పంపాలని అన్ని శాఖలకు సూచించింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో సవరించిన ప్రతిపాదనలు కూడా పంపించాలని ఆర్థిక శాఖ అధికారులు కోరారు. 2026-27 బడ్జెట్‌కు ఊహాజనిత అంచనాలు పంపొద్దని ప్రభుత్వం అన్ని శాఖలను అదేశించింది, ఖర్చు హేతుబద్ధంగా ఉండాలి. ఎక్కువ,తక్కువలు లేకుండా వాస్తవ రిక్వైర్‌మెంట్ మాత్రమే పంపాలి. అమసరం మేరకే మెయింటెనెన్స్, రెంట్,వాహనాలకు ఖర్చు చేయాలి అని ఆర్థిక శాఖ ఉత్తర్వులు ఇచ్చింది. కాంట్రాక్టు,ఔట్ సోర్సింగ్ స్టాఫ్ విషయంలో రేట్ కాంట్రాక్ట్,కాలం,ఎంతమంది అవసరం,ఖర్చు అంశాలు హెచ్ఆర్ఎం నిబంధనల ప్రకారమే ఉండాలని సూచించింది.

## ఫిరాయింపు ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి

# ఉపఎన్నికకు రావాలి

### నేను ఫెయిల్ కాలేదు.. రేవంత్ నుంచి నేర్చుకోవాల్సిన అవసరం లేదు

### మీడియాతో చిట్ చాట్ చేసిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్20:** రేవంత్ రెడ్డి ఎవరితోనైనా ఫుట్‌బాల్ ఆడుకోవచ్చు కానీ ఆయనతో ప్రజలు ఫుట్‌బాల్ ఆడుకోవడం ఖాయమని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు వ్యాఖ్యానించారు. రేవంత్ ఇంట్లో ఉన్న మహిళలు, పిల్లలు, మనువడి గురించి మాట్లాడనని, రేవంత్ రెడ్డి మాదిరి కుటుంబసభ్యుల విషయంలో చిల్లర రాజకీయాలు చేయనని స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో శనివారం సాయంత్రం మీడియాతో చిట్‌చాట్‌లో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. అన్ని విషయాలపై కేసీఆర్ సోమవారం దిశానిర్దేశం చేస్తారని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ పార్టీ మెంబర్ షిప్ మొదలవుతుందని కేటీఆర్ తెలిపారు. రేవంత్ రెడ్డి సర్కార్‌కు హనీమూన్ ముగిసిందని.. ఇక కేసీఆర్ ప్రజల్లోకి వస్తారని వెల్లడించారు. కేసీఆర్ బహిరంగ సభలపై సోమవారం సమావేశంలో నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆఫీసులోనే ప్రెస్‌మీట్ పెట్టి బీఆర్ఎస్‌లోనే ఉన్నామనడం పెద్ద కామెడీ అని అన్నారు. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ 66 శాతం స్థానాల్లో గెలిచినట్లు రేవంత్ రెడ్డి చెబుతున్నది నిజమైతే.. ఫిరాయింపు ఎమ్మెల్యేలు పది మందితో రాజీనామా చేయించి ఉప ఎన్నికకు రావాలని సవాలు విసిరారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నేను ఫెయిల్ కాలేదని కేటీఆర్ తెలిపారు. తాను వర్కింగ్ ప్రెసిడెంట్ అయ్యాకనే 32 జిల్లా పరిషత్, 136 మున్సిపాలిటీలను గెలిచామని పేర్కొన్నారు. అదే రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక సొంత పార్లమెంట్ స్థానాన్ని కూడా గెలిపించుకోలేకపోయాడని విమర్శించారు. తాను ఐరెన్ లెగ్ కాదని.. రేవంత్ రెడ్డి, రాహుల్‌గాంధీలు ఐరన్ లెగ్‌లు అని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి పాలనకు పంచాయతీ ఎన్నికల ఫలితాలే సూచిక అని అన్నారు. పంచాయతీ ఎన్నికల దెబ్బకు ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించదని అన్నారు. మొదట మున్సిపల్ ఎన్నికలు నిర్వహిస్తారని తెలిపారు. జీహెచ్ఎంసీల్లో మున్సిపాలిటీల విలీనం సక్రమంగా జరగలేదని ఆరోపించారు. గ్రేటర్‌ను మూడు కార్పొరేషన్లు చేయాలన్నది రేవంత్ రెడ్డి ఆలోచన అని తెలిపారు. గ్రేటర్ ఎన్నికలు ఎప్పుడు పెట్టాలనే దానిపై ముఖ్యమంత్రికి స్పష్టత లేదని అన్నారు. 2028లో బీఆర్ఎస్ అధికారంలోకి రావడం పక్కా అని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ కిట్టీ పార్టీ ఆంటీ మాదిరిగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఫార్ములా ఈ కార్ రేస్, కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో ఏమీ లేదని రేవంత్ రెడ్డికి అర్థమైందని అన్నారు. రేవంత్ రెడ్డి దెబ్బకు పరిశ్రమలు ఆంధ్రాకు వెళ్లిపోతున్నాయని తెలిపారు. విరూపాక్ష అనే కంపెనీ కర్నూలుకు వెళ్లిపోయిందని తెలిపారు. ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని.. టైమ్ కోసం ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను పార్టీపరంగా ఇవ్వమని చెప్పడానికి రేవంత్ రెడ్డి ఎవరని కేటీఆర్ ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికల్లో 50 శాతం, అసెంబ్లీ ఎన్నికల్లో 30 శాతం సీట్లు బీసీలకే ఇచ్చామని గుర్తు చేశారు. రేవంత్ నుంచి నేర్చుకోవాల్సిన అవసరం తమకేమీ లేదని స్పష్టం చేశారు. మార్కెట్ యార్డులు బీసీలకు ఇచ్చింది మేమే అని తెలిపారు. రాజకీయం వేరే.. విద్య, ఉపాధిలో బీసీలకు ఎందుకు రిజర్వేషన్లు ఇవ్వరని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. అఖిలేశ్ యాదవ్ మా పాత దోస్త్ అని కేటీఆర్ తెలిపారు. అఖిలేశ్‌ను కలిస్తే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావుకు బాధ ఎందుకు అని ప్రశ్నించారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ మధ్య లోపాయికారి ఒప్పందం ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ఏటీఎంలా మారిందని ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్‌షా స్వయంగా అన్నారని గుర్తుచేశారు. బీజేపీ ఎంపీ దుబే గృహప్రవేశానికి సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు పోయాడో రామచంద్రరావు చెప్పాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో రేవంత్ రెడ్డి విందులు, వినోదాలు ఎవరి ఇళ్లలో జరుగుతున్నాయో తెలుసని అన్నారు. ఢిల్లీ తుగ్లక్ రోడ్డులో రేవంత్ రెడ్డి ఇల్లు రీమోడల్ చేయించిందే బీజేపీ అని తెలిపారు. బీజేపీ ఎంపీ సీఎం రమేశ్‌కు కాంట్రాక్టులు ఇచ్చిందే రేవంత్ రెడ్డి అని తెలిపారు. రేవంత్ రెడ్డి ఒక కాలు కాంగ్రెస్‌లో.. మరో కాలు బీజేపీలో ఉందనన్నారు. కిషన్ రెడ్డితో మాకు అండర్ స్టాండింగ్ ఉంటే.. కిషన్ రెడ్డి మాకు చేసిందేంటో చెప్పాలని డిమాండ్ చేశారు.



## డాక్టర్లు విదేశాలకు స్వేచ్ఛగా పోవచ్చు!

### కేంద్ర వైద్య ఆరోగ్య మంత్రి జెపి నడ్డా

**లక్నో, డిసెంబరు 20:** దేశంలో వైద్య సౌకర్యాలు సరిగా లేవని యువ డాక్టర్లు ఇక ఫిర్యాదు చేయరాదు అని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జగత్ ప్రకాశ్ నడ్డాబఅన్నారు. దేశంలో ఉన్న వనరులను, సంస్థలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. విదేశాలకు వెళ్లాలనుకుంటున్న యువ డాక్టర్లు స్వేచ్ఛగా వెళ్లవచ్చు అని, కానీ విదేశాలకు వెళ్లే నెపంతో దేశంలో వైద్య సౌకర్యాలు సరిగా లేవని నిందలు వేయకూడదని మంత్రి నడ్డా పేర్కొన్నారు. లక్నోలో కింగ్ జార్జి మెడికల్ యూనివర్సిటీ 21వ స్నాతకోత్సవంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ విదేశాలకు వెళ్లే యువ డాక్టర్లు స్వేచ్ఛగా వెళ్లవచ్చు అని, కానీ భారత్‌లో సదుపాయాలు లేవని నిందలు వేయవద్దు అన్నారు. ఇక్కడ ఉన్న సంస్థలను, సదుపాయాల్ని వాడుకోవాలన్నారు. ప్రధాని మోదీ నేతృత్వంలో దేశ వైద్య వ్యవస్థ పూర్తిగా మారిందన్నారు. దేశంలో ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ సంస్థల సంఖ్య ఇప్పుడు 23కు పెరిగిందన్నారు.

## హోం శాఖ విధివిధానాలపై సివి ఆనంద్ ట్వీట్

**హైదరాబాద్, డిసెంబరు 20, ప్రభాతవార్త:** ట్విటర్‌లో తరచూ తనదైన శైలిలో సమాచారం వెల్లడించే హోం శాఖ ప్రత్యేక కార్యదర్శి సి.వి ఆనంద్ శనివారం నాడు తన శాఖకు సంబంధించిన విధి, విధానాలపై ట్విటర్‌లో వివరించారు. మూడు నెలలుగా హోం శాఖ విధులు నిర్వహిస్తున్న ఆనంద్ అంతకు ముందు సిటీ పోలీసు కమిషనర్‌గా పనిచేయడం తెలిసిందే. తన విధి, విధానాలపై తనను సంప్రదించిన పలువురు అధికారుల అభ్యర్ధన మేరకు ఆయన ఈ వివరాలను ట్విటర్ ద్వారా పంచుకున్నారు. హోం శాఖ పరిధిలో పోలీసు విభాగం కీలకంగా వుందని, దీనికి డిజిపిగా వుండే అధికారి బాస్‌గా వుంటారని ఆయన తెలిపారు. పోలీసు శాఖకు సంబంధించిన సర్వీస్ అంశాలు, శిక్షలపై అప్పీలు, బడ్జెట్, పరిపాలనకు సంబంధించి న అన్ని ప్రతిపాదనలు హోం శాఖ ద్వారా ఖరారవుతాయని ఆయన తెలిపారు. దీంతో పాటు స్పెషల్ సిఎస్ (హోం) నేరుగా పర్యవేక్షించే మరికొన్ని కీలక శాఖలు కూడా వున్నాయని ఆనంద్ వివరించారు. వీటిలో ఫైర్ అండ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్, ప్రిజన్స్ అండ్ కరెక్షనల్ సర్వీసెస్, ఎస్‌పిఎఫ్, ప్రింటింగ్ అండ్ స్టేషనరీ, డైరక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్, సైనిక్ వెల్ఫేర్ విభాగాలు వున్నాయని ఆయన తెలిపారు. ఈ శాఖలకు సీనియర్ ఐపిఎస్ అధికారులు నేతృత్వం వహిస్తారని ఆనంద్ వెల్లడించారు. ఆయా విభాగాల నుంచి వచ్చే ఫైళ్లను ప్రభుత్వ ఆమోదం కోసం హోం శాఖకు పంపుతారని, హోం శాఖలో ఈ ఫైళ్లను బిజినెస్ రూల్స్ ప్రకారం పరిశీలన చేసి, అవసరం అయితే న్యాయ శాఖ, ఆర్థిక శాఖ, సాధారణ పరిపాలన శాఖలతో పాటు చీఫ్ సెక్రటరీకి అభిప్రాయాలు, అనుమతుల కోసం పంపుతామని ఆయన తెలిపారు. అనంతరం ఇవి హోం మంత్రి, డిప్యూటీ సిఎం లేదా ముఖ్యమంత్రి తుది ఆమోదం కోసం వెళతాయని ఆనంద్ తెలిపారు. ఈ శాఖలకు సంబంధించిన విధాన నిర్ణయాలు, చట్టపరమైన పరిపాలన, ఆర్థిక అంశాలను సమగ్రంగా పరిశీలించి ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకుంటుందని, అవసరమైన సందర్భాలలో హోం శాఖకు సంబంధించిన కీలక ప్ర భుత్వ ఉత్తర్వులు జారీ అవుతాయని ఆనంద్ తన ట్విట్‌లో వివరించారు.

# బీహార్ నుంచి బెంగాల్‌కు గంగలా బిజెపి ప్రవాహం

### జంగిల్ రాజ్ నుంచి బెంగాల్‌కు విముక్తి కల్పించాలి

### చొరబాటుదారులను రక్షించడానికే సర్‌ను వ్యతిరేకిస్తున్నారు

### ఈశాన్య ప్రాంత అభివృద్ధిపై దశాబ్దాలుగా కాంగ్రెస్ నిర్లక్ష్యం

### బెంగాల్, అసోం సభల్లో ప్రధాని మోడీ ధ్వజం

**కోల్‌కతా/ గువాహాటి, డిసెంబరు 20:** పవిత్ర గంగానది బీహార్ మీదుగా పశ్చిమ బెంగాల్‌కు ప్రవహించినట్లే ఇటీవల బీహార్‌లో బిజెపి సాధించిన విజయం వచ్చే ఏడాది బెంగాల్‌లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లోనూ పునరావృతమవుతుందని ప్రధానమంత్రి నరేంద్రమోడీ ధీమా వ్యక్తం చేశారు. బెంగాల్‌లోని తాహేర్‌పూర్‌లో నిర్వహించిన బహిరంగ సభలో ప్రధాని మోడీ వర్చువల్‌గా ప్రసంగించారు. అంతకు ముందు కోల్‌కతా నుంచి తాహేర్‌పూర్‌కు ప్రధాని మోడీ హెలికాప్టర్‌లో వెళ్లగా, పొగమంచు కారణంగా ల్యాండింగ్ సాధ్యం కాలేదు. దీంతో కొద్దిసేపు చక్కర్లు కొట్టి తిరిగి కోల్‌కతా వచ్చేశారు. అక్కడి నుంచే ప్రధాని మోడీ తాహేర్‌పూర్ సభనుద్దేశించి వర్చువల్‌గా ప్రసంగించారు. ప్రతికూల వాతావరణం వల్ల ర్యాలీకి హాజరుకాలేకపోయినందుకు క్షమాపణలు తెలిపారు. బీహార్‌లో బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ పాలనలో అటవీ రాజనయం అంతమైందని, అదే విధంగా బిజెపి అధికారంలోకి వస్తే పశ్చిమబెంగాల్‌లో ప్రస్తుత భయానక పాలన కూడా అంతమవుతుందని అన్నారు. బెంగాల్‌లో బిజెపికి పాలించే అవకాశం ఇస్తే, రాష్ట్రం అభివృద్ధి కార్యక్రమాలతో నిండిపోతుందని మోడీ పేర్కొన్నారు. తృణమూల్ కాంగ్రెస్ తన ఇష్టం వచ్చినంతగా తనను, బిజెపిని వ్యతిరేకించవచ్చు. కానీ వారు విచ్చలవిడి అవినీతి పరిపాలనతో రాష్ట్రంలో అభివృద్ధిని అడ్డుకుంటున్నారు కదా? అని ప్రధానమంత్రి ప్రశ్నించారు.

అవినీతి, ఆశ్రితపక్షపాతం, బుజ్జగింపు రాజకీయాలు రాష్ట్రాన్ని ఏలుతున్నాయని ఆరోపించారు. చొరబాటుదారుల సమస్యను ప్రస్తావిస్తూ మమత బెనర్జీ సర్కారుపై ప్రధాని మోడీ విమర్శలు గుప్పించారు. "వారు.. 'చొరబాటుదారులారా, వెనక్కి వెళ్లండి అని చెప్పాల్సిన చోట, మోడీ వెనక్కి వెళ్లండి' అని అంటున్నారు. ఎందుకంటే ఆ చొరబాటుదారులు అధికార పార్టీకి అంకితభావం గల మద్దతుదారులు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం, అధికార పార్టీ చొరబాటుదారులను లాలన చేస్తున్నాయి" అని మోడీ మండిపడ్డారు. వారిని గుర్తించే ప్రక్రియకు సంబంధించిన ఎస్ఐఆర్ (సర్)ను టిఎంసి వ్యతిరేకిస్తోందని, చొరబాటుదారులు బయటపడకుండా కాపాడేందుకే ఇలా చేస్తోందని విమర్శించారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ బెంగాల్‌కు, త్రిపురకు మధ్య



ఉన్న పోలికను ప్రస్తావించారు. "త్రిపురలో 30ఏళ్ల కమ్యూనిస్టుల దుర్పాలన తర్వాత బిజెపి అధికారంలోకి వచ్చాకే అక్కడ నిజమైన అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. పశ్చిమబెంగాల్‌లో కమ్యూనిస్టుల పాలన ముగిసిన తర్వాత, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అందరూ భావించారు. కానీ వాస్తవానికి, వామపక్ష శక్తుల దుర్లక్షణాలన్నింటినీ స్వీకరించారు. ప్రస్తుత పాలనలో అవినీతి అనేక రెట్లు పెరిగింది" అని తీవ్ర ఆరోపణలు చేశారు.

ఈ సందర్భంగా ఆయన బంకిం చంద్ర ఛటర్జీకి నివాళి అర్పించారు. వందేమాతరం బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటానికి మంత్రమని, వందేమాతరాన్ని దేశ నిర్మాణానికి మంత్రంగా మార్చాలన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశ పౌరులతో భుజం భుజం కలిపి నడుస్తోందని తెలిపారు. తాను బెంగాల్ ప్రజలకు మనస్ఫూర్తిగా అంకితమయ్యానని, రాష్ట్రానికి నిధుల కొరత లేదన్నారు. పశ్చిమ బెంగాల్‌లో అనేక అభివృద్ధి ప్రాజెక్టులు రాష్ట్ర ప్రభుత్వ వైఖరి కారణంగా పెండింగ్‌లో ఉన్నాయన్న ఆయన.. బిజెపిని వ్యతిరేకించాలనుకుంటే టిఎంసి వ్యతిరేకించవచ్చని, రాజకీయ లబ్ధి కోసం అభివృద్ధిని అడ్డుకోవడం అర్థరహితమన్నారు. బిజెపికి ఒక అవకాశం ఇచ్చి, డబుల్ ఇంజిన్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని ప్రధాని మోడీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం బెంగాల్ అభివృద్ధికి పూర్తిగా కట్టుబడి ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ రూ.3200 కోట్ల విలువైన జాతీయ రహదారి ప్రాజెక్టులను ప్రారంభించారు.

**ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధిపై దశాబ్దాలుగా కాంగ్రెస్ నిర్లక్ష్యం**

కాంగ్రెస్ పార్టీ దశాబ్దాలుగా ఈశాన్య ప్రాంత అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిందని ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆరోపించారు. ఈ వైఫల్యం జాతీయ భద్రతపై తీవ్ర ప్రభావం చూపిందన్నారు. గువహటి విమానాశ్రయంలో కొత్త టెర్మినల్ భవనాన్ని ప్రారంభించారు. అలాగే అసోం తొలి ముఖ్యమంత్రి గోపీనాథ్ బర్దోలోయి విగ్రహాన్ని మోడీ ఆవిష్కరించారు. అనంతరం ప్రధాని మోడీ మాట్లాడుతూ, గత కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వాల హయాంలో విధాన పక్షవాతం, రాజకీయ సంకనపలం లేకపోవడం వల్లే ఈ ప్రాంతం చాలా కాలంగా అభివృద్ధికి దూరమైందన్నారు. ఈశాన్య భారతంలో దశాబ్దాలుగా కాంగ్రెస్ చేసిన తప్పులను తాము సరిచేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా అసోం సిఎం హిమంతబిశ్వ శర్మను ప్రధాని ప్రశంసించారు.

# మాసబ్‌ట్యాంక్‌లో డ్రగ్స్ కలకలం

### 43.7 గ్రాముల కొకైన్, 11.5 గ్రాముల ఎండిఎంఎ లభ్యం

### కారు స్వాధీనం, 8 మందిపై కేసు నమోదు

**హైదరాబాద్ (జూబ్లీహిల్స్), డిసెంబరు 20, ప్రభాతవార్త:** బంజారాహిల్స్ ఏసీపీ డివిజన్ పరిధిలోని మాసబ్‌ట్యాంక్‌లో డ్రగ్స్ కలకలం చోటుచేసుకొంది. ఛాచా నెహ్రూ పార్క్ పార్కింగ్ ప్రాంతంలో డ్రగ్స్‌ను, వాహనాన్ని స్వాధీనం చేసుకోవడంతోపాటు ఎనిమిది మందిపై కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. నితిన్ సింగానియా, శ్రానిక్ సింగ్వీ అనే ఇద్దరు చాచా నెహ్రూ పార్క్ సమీపంలో డ్రగ్స్ విక్రయించడానికి వస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో మహిళా ఎస్సై చందన తన సిబ్బంది కలిసి ఆ ప్రాంతంపై ప్రత్యేకంగా నిఘా పెట్టి వారిని అదుపులోకి తీసుకొన్నారు. కాగా నితిన్ 2023లో దూల్‌పేటకు చెందిన వ్యక్తుల నుంచి గంజాయి కొనుగోలు చేసి దానికి అలవాటుపడ్డాడు. గత కొద్ది నెలల నుంచి అతను రిషబ్ అనే వ్యక్తి నుంచి గంజాయిని ఒక ఔన్సుకు రూ. 70 వేల నుంచి రూ. 80వేలకు కొనుగోలు చేస్తున్నాడు. గతేడాది ఏప్రిల్ నుంచి అతను తన స్నేహితుడైన శ్రానిక్ సంగ్వీతో కలిసి కొకైన్, ఎండిఎంఏ ఉపయోగించడానికి అలవాటుపడ్డాడు. డ్రగ్స్‌ను విక్రయించేందుకు పెద్దమొత్తంలో వాటిని నగరానికి తీసుకొస్తున్నారు. తద్వారా వాటిని నగరంలోని తమ స్నేహితులైన సోమాజీగూడకు చెందిన వేదాంత్, జూబ్లీహిల్స్‌కు చెందిన యశ్, అమన్ ప్రీత్ సింగ్, బంజారా హిల్స్‌కు చెందిన చింతపల్లి ధర్మతేజలకు రూ. 6 వేలకు గ్రాము వంతున ఎండీఎంఏ, రూ. 12వేలకు గ్రాము వంతున కొకైన్‌ను విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. నితిన్ సింగానియా, శ్రానిక్ సంగ్వీలను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి ఒక టాటా కర్వ్ ఈవీ కారు (టీఎస్ 11 ఏటీఆర్ 6191)ను, 43.7 గ్రాముల కొకైన్, 11.5 గ్రాముల ఎండీఎంఏ, రెండు ఖరీదైన సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఎనిమిది మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**ఆస్పత్రి సిబ్బంది వద్ద డ్రగ్స్ లభ్యం**

అమీర్‌పేటలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో పనిచేసే సిబ్బంది నుంచి ఈగల్ ఫోర్స్ బృందం డ్రగ్స్‌ను పట్టుకొంది. వివరాల్లోకి వెళితే.. అమీర్‌పేటలోని ధరం కరం రోడ్డులో ఉన్న గురుగోవింద్‌సింగ్ మల్టీస్పోర్ట్స్ కాంప్లెక్స్ వద్ద మాదక ద్రవ్యాల విక్రయం జరుగుతున్నట్లు సమాచారం అందుకున్న ఈగల్ ఫోర్స్ బృందం, ఎస్సార్‌నగర్ పోలీసులతో కలిసి ఆకస్మికంగా దాడి చేశారు. ఆసిఫ్ గౌలానీ(31) అనే వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద నుంచి 5 గ్రాములు ఎండీఎంఏ స్వాధీనం చేసుకున్నారు. గుజరాత్ రాష్ట్రంలోని బావ్‌నగర్ జిల్లాకు చెందిన ఆసిఫ్ గౌలానీ కుటుంబం జీవనోపాధి నిమిత్తం రంగారెడ్డి జిల్లా కొంపల్లికి చేరుకుని స్థిరపడింది. మద్యానికి బానిసై 2021లో స్నేహితులతో కలిసి గోవాకు వెళ్లి మాదక ద్రవ్యాలను వినియోగించడం అలవాటు చేసుకున్నాడు. ఇటీవల కొరియర్ ద్వారా 10 గ్రాములు ఎండీఎంఏ తెప్పించుకుని 5 గ్రాములు తానే వినియోగించాడు. మిగిలినది విక్రయిస్తుండగా ఈగల్ ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. నిందితుడిని అరెస్ట్ చేసి ఎస్సార్‌నగర్ పోలీసులకు అప్పగించగా పోలీసులు అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించారు.

# హైదరాబాద్‌లో బడా సైబర్ మోసం

### స్టాక్ మార్కెట్లో పెట్టుబడుల పేరిట డాక్టర్‌కు రూ.14 కోట్ల టోకరా

**హైదరాబాద్, డిసెంబరు 20, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో మరో బడా సైబర్ నేరం వెలుగు చూసింది. స్టార్ మార్కెట్లో పెట్టుబడుల పేరిట ఓ డాక్టర్ ను సైబర్ నేరగాళ్లు పథకం ప్రకారం 14 కోట్ల రూపాయలను మోసం ద్వారా కాజేశారు. ఒక పథకం ప్రకారం సైబర్ నేరగాళ్లు ఒక అందమైన అమ్మాయి ఫోటోను సదరు వైద్యుడి వాట్సాప్‌కు పంపి ముగ్గులోకి లాగారు. అనంతరం ఆ అమ్మాయి తాను ఒంటరిదానినని, స్టాక్ మార్కెట్లో పెట్టుబడు ల కిటుకులు చెబుతానని నమ్మబలికింది. ఆ తరువాత మెల్లిమెల్లిగా దండిగా లాభాలు వచ్చేలా చేస్తానని నమ్మించి దశల వారిగా ఏకంగా 14 కోట్ల రూపాయలను కాజేసింది. ఈ క్రమంలో సదరు వైద్యుడు తన ఇంటిని కూడా అమ్ముకుని మరీ ఆ మాయ లేడి చెప్పినట్లుగా డబ్బులు పంపుతూ పోయాడు. 14 కోట్ల రూపాయల డబ్బులు దోచుకున్న తరువాత ఆ నేరగత్తె ఫోన్ స్విచాఫ్ చేసింది. దీంతో బాధితుడు లబోదిబోమంటూ సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని విచారించిన సైబర్ క్రైం పోలీసులు ఈ గోల్‌మాల్ కాంబోడియా కేంద్రం గా చైనాకు చెందిన సైబర్ నేరగాళ్లు చేసినట్లుగా తేల్చారు. ఈ గోల్‌మాల్‌కు మ్యూల్ ఖాతాలు ఇచ్చిన నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. అయితే వీరివద్ద నయాపైస కూడా లేకపోవడంతో పోలీసులు ఏమీ చేయలేక పోయారు. ఈ రాకెట్‌లో నలుగురికి సహకరించిన వారి కోసం గాలిస్తున్నారు. కాగా ఈ తరహా నేరాల పట్ల అందరు జాగ్రత్తగా ఉండాలని సైబర్ క్రైం పోలీసులు కోరుతున్నారు.


తెలంగాణ ప్రభుత్వం
మున్సిపల్ కౌన్సిల్ కార్యాలయం వికారాబాద్, వికారాబాద్ జిల్లా
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
Lr.No.MCV/E/2055/2025 తేది: 20.12.2025
వికారాబాద్ మునిసిపాలిటీలో ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్ ఫారం (వెబ్‌సైట్ : tender.telangana.gov.in) DRC సెంటర్ మరియు ఘన వ్యర్థాల నిర్వహణ మెషినరీ స్థాపించడానికి టెండర్లు కోరబడుచున్నవి. టెండరు షెడ్యూల్: 1) బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 22.12.2025 ఉ.11.00గం. 2) బిడ్ దాఖలు ముగింపు తేది: 24.12.2025 సా.4.00గం. 3) బిడ్ తెరచు తేది: 24.12.2025 సా.4.01 గం. 4) మొత్తం పనుల సంఖ్య: 02 పనులు. 5) మొత్తం సొమ్ము: రూ. 209.77 లక్షలు. తదుపరి వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ (వెబ్‌సైట్ : tender.telangana.gov.in) సంప్రదించండి.
సం/-. కమిషనర్, వికారాబాద్ మునిసిపాలిటీ.
DIPR.NO. 12388-PP/CL/ADVT/1/2025-26 తేది: 20.12.2025



నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ (NFL)
(భారత ప్రభుత్వ సంస్థ)
జోనల్ మార్కెటింగ్ కార్యాలయం
3-6-666, బర్కాలే ఛాంబర్స్, వీధి నం. 10, హిమాయత్ నగర్, హైదరాబాద్, తెలంగాణ - 500029
మొబైల్ నెం.: +91 9516607536
అద్దెకు షాపులు మరియు గోడౌన్లు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో పెద్దపల్లి (పెద్దపల్లి జిల్లా), చెన్నూర్ (మంచిర్యాల జిల్లా) నందు నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ (NFL), ఎరువులు మరియు ఇతర వ్యవసాయ ఇన్‌పుట్ల విక్రయానికి NFL డైరెక్ట్ సేల్ సెంటర్లు (COCO) ఏర్పాటు చేయ దలిచింది, కావున షాప్ మరియు గోడౌన్‌ను అద్దెకు ఇవ్వగల యజమానులు / పార్టీల నుంచి ఆఫర్లు ఆహ్వానిస్తోంది.
పూర్తి సమాచారం మరియు నిబంధనలు కొరకు NFL అధికారిక వెబ్‌సైట్: www.nationalfertilizers.com ను సందర్శించగలరు.
సంప్రదించండి: స్టేట్ మేనేజర్ - తెలంగాణ, నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ (NFL), హైదరాబాద్
మొబైల్ నంబర్లు: +91 6281402595, +91 9440629143



भारत हेवी इलेक्ट्रिकल्स लिमिटेड
(भारत सरकार का उपक्रम)
BHARAT HEAVY ELECTRICALS LIMITED
(GOVT. OF INDIA UNDERTAKING)
Corp. R&D, Hyderabad – 500042
Human Resource Management
Advt No. Med.Prof -PTMC 2025 / 01
BHEL, Corp. R&D, Hyderabad invites applications from eligible candidates for engagement as Part Time Medical Consultants (PTMC) for specializations of Orthopedics (MS) & Psychiatry (MS). The engagement is purely on temporary basis for a period of one year (extendable based on requirement and performance). Remuneration will be on hourly basis as per the position.
Interested and eligible candidates may refer to the detailed Advertisement available on our website http://careers.bhel.in for complete information relating to submission of application form and other details. Date of walk-in interview is 30.12.2025 09.00 hrs.


# బిఆర్ఎస్, బిజెపి విమర్శలను తిప్పికొట్టేలా పంచాయతీ ఫలితాలు

### వివాదాస్పద వ్యవసాయ చట్టాల తరహాగా విబిజిరామ్‌జిపై కేంద్రం వెనుకడుగు తథ్యం

### ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గే ప్రియాంకలతో మల్లు రవి సమావేశం

**హైదరాబాద్, డిసెంబరు 20, ప్రభాతవార్త :** తెలంగాణలో బిఆర్ఎస్, బిజెపి పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయడంలేదని కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేసున్నా, ఆ విమర్శలను తిప్పికొట్టేలా గ్రామ పంచాయతీ ఎన్నికల ఫలితాలు వచ్చాయనీ ప్రియాంక గాంధీకి తెలంగాణ పార్లమెంట్ పార్టీ కన్వీనర్ మల్లు రవి తెలిపారు. న్యూఢిల్లీలో ఎఐసిసిస అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీతో శనివారం సమావేశమై బిఆర్ఎస్ నాయకులు కెటిఆర్, హరీష్ రావు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చేస్తున్న విమర్శలను ప్రజలు పట్టించుకోలేదని వివరించాను. తెలంగాణలో మొత్తం 12,702 పంచాయతీలకి ఎన్నికలు జరిగితే 8,335 పంచాయతీలను కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు కైవసం చేసుకున్నారని గణాంకాలతో ఖర్గే, ప్రియాంక గాంధీకి చెప్పారు. దాదాపు 66శాతం పంచాయతీల్లో కాంగ్రెస్ పార్టీ నిలబెట్టిన అభ్యర్థులే విజయం సాధించారని తెలిపారు. కాంగ్రెస్ మద్దతు దారులు నిజంగా 66శాతం సర్పంచ్‌లు గెలిస్తే అసెంబ్లీ స్థానాల్లో ఉప ఎన్నికలు పెట్టి దీన్ని నిరూపించుకోవాలని పంచాయతీ ఎన్నికల ఫలితాలు వచ్చాక కెటిఆర్ చేస్తున్న సవాల్ విషయంపై ప్రియాంక ఆరా తీయగా మల్లు రవి దానికి స్పందిస్తూ 2023 అసెంబ్లీ ఎన్నికల తర్వాత తెలంగాణలో రెండు ఉప ఎన్నికలు వచ్చాయి. కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ లో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు మృతి చెందితే ఆ పార్టీ ఆయా ఎమ్మెల్యేల భార్యలకు టికెట్లు ఇచ్చింది. కానీ ఈ రెండు చోట్ల కాంగ్రెస్ పార్టీనే విజయం సాధించిందనీ ప్రియాంకకు తెలిపారు. ఈ రెండు చోట్ల ప్రజలు కర్రు కాల్చి బిఆర్ఎస్ నేతలకు వాతలు పెట్టారని వివరించారు. తాము కాంగ్రెస్ పార్టీతోనే ఉన్నామని ప్రజలు ఓట్ల ద్వారా నిరూపించారని చెప్పారు. కెటిఆర్ వాస్తవాలను మర్చిపోయి పగటి కలలు కంటూ నోటికి వచ్చినట్టు మాట్లాడుతున్నారనీ వీటిని పెద్దగా పరిగణలోకి తీసుకోవద్దని ప్రియాంకను సమాధానపరిచారు. ఈ పరిస్థితుల్లో రాష్ట్రంలో ఉప ఎన్నికలు పెట్టాల్సిన అవసరం లేదు. ఒకవేళ బై ఎలక్షన్ జరిగితే కాంగ్రెస్ పార్టీని గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన జోస్యం చెప్పారు. త్వరలో జరగబోయే ఎంపిటిసి, జడ్పీటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దాదాపు 70 నుంచి 75శాతం వరకు స్థానాల్లో విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు.



మండల పరిషత్ లు, జిల్లా పరిషత్తులను కూడా గెలిపించి బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు వాత పెడతారని అన్నారు. మల్లు రవి చెబుతున్న తీరుకు ప్రియాంక గాంధీకి మంత్రముగ్ధులై ఆసాంతం ఆసక్తిగా విన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పనితీరు, ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనితీరుపై ప్రియాంక గాంధీ సంతృప్తిని వ్యక్తం చేశారు.

మల్లికార్జున ఖర్గే కూడా ఈ ఫలితాలపై సంతృప్తిని వ్యక్తపరిచారు. బిఆర్ఎస్, బిజెపి నాయకులు చేస్తున్న విమర్శలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల్లో బలపడిపోతున్నారని చెప్పారు. ఈ ఎన్నికల ఫలితాలు మా పాలనకు రెఫరెండమ్‌గా భావిస్తున్నామని ఆయన చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాల పట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇకనుంచి ఏ ఎన్నికలు జరిగినా, ప్రజలు కాంగ్రెస్ పార్టీకే మద్దతు ఇస్తారని అన్నారు. కేంద్రప్రభుత్వం గ్రామీణ ఉపాధి పథకం పేరు మార్పు చేయడంతోపాటు నిధులకోత విధించడంపై క్షేత్రస్థాయిలో ప్రజలను సమీకరించి వివాదాస్పద వ్యవసాయచట్టాలకు వ్యతిరేకంగా పోరాడినట్లు పోరాటం చేస్తామని ఆయన తెలిపారు. విబిజిరామ్‌జిపై వెనక్కి తగ్గేదే లేదని కేంద్రం ఈ చట్టంకూడా వెనక్కి తీసుకొంటుందని ఆయన తెలిపారు.

## కోదాడ రూరల్ సిఐ సస్పెన్షన్

### దళిత యువకుడి లాకప్ డెత్ ఉదంతం

**కోదాడ, డిసెంబరు 20, ప్రభాతవార్త:** 2022లో జరిగిన సీఎం రిలీఫ్ ఫండ్ గోల్మాల్ వ్యవహారానికి సంబంధించి పట్టణానికి చెందిన కర్ల రాజేష్ అనే దళిత యువకుడిని నవంబర్ 4వ తేదీన అదుపులోకి తీసుకొని నాలుగు రోజులు అనంతరం కోర్టులో ప్రవేశపెట్టి హుజూర్‌గగర్ సబ్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న క్రమంలో నవంబర్ 10న యువకుడు మృతి చెందడంతో పోలీసుల వైఖరితోనే రాజేష్ మృతి చెందాడని మృతుని బంధువులు కుటుంబ సభ్యులు ఆరోపణలు చేశారు. కుల సంఘాలు, ఎమ్మార్పీ ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ మృతుని కుటుంబాన్ని పరామర్శించి పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విశారదన్ మహారాజ్ రోజంతా గాంధీనగర్‌లో సంబంధిత పోలీ సు అధికారులపై చర్యలు తీసుకో వాలని దీక్ష నిర్వహించారు.

న్యాయం చేయా లని డీజీపీని కోరారు. కోదాడ రూరల్ సిఐ ప్రతాపలింగంను సస్పెన్షన్ చేసి, చిలుకూరు ఎస్సై సురేష్‌రెడ్డిని ఎస్పీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ శనివారం జిల్లా పోలీస్ శాఖ చర్యలు తీసుకుంది.


హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ
4వ అంతస్తు, స్వర్ణజయంతి కమర్షియల్ కాంప్లెక్స్, అమీర్‌పేట్, హైదరాబాద్
HMDA చట్టం 2008 యొక్క 15(3) సెక్షన్ క్రింద బహిరంగ ప్రకటన
(ప్రభుత్వ మెమో నం. 16482/Plg.I(1)/2025, తేది : 02.12.2025)
G.O.Ms.No.33 MA&UD, తేది: 24.01.2013 ప్రకారం ప్రభుత్వంచే అనుమతింపబడిన MDP-2031 ప్రకటనలో సూచించబడిన భూమి వినియోగానికి HMDA చట్టం 2008 (2008 యొక్క చట్టం నం.8) యొక్క సెక్షన్ 15 యొక్క సబ్-సెక్షన్ (1)చే సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఈ క్రింది ముసాయిదా మార్పు చేయటానికి ప్రతిపాదించడమైనది.
సంగారెడ్డి జిల్లా, పటాన్‌చెరు (మం) ఇస్నాపూర్ (గ్రా) యొక్క సర్వే నం. 172P, 173P, & 174P లోని 3409.7 చ.మీ. విస్తీర్ణ స్థలం ఏదైతే G.O.Ms.No.33 MA&UD, తేది: 24.01.2013 ప్రకారం ప్రభుత్వంచే అనుమతింపబడి MDP-2031 ప్రకటన అనుసరించి నివాసిత వినియోగ జోన్‌గా ప్రస్తుతం గుర్తింపబడిందో అది ఇప్పుడు కమర్షియల్ వినియోగ జోన్‌గా అధికారయుతంగా నిర్దేశింపబడుతూ ప్రతిపాదించడమైనది.
వెబ్ సైట్‌లు: http://gazette.telangana.gov.in// మరియు http://hmda.gov.in// లో పై సంబంధిత వివరాలు అందుబాటులో ఉన్నాయి. సదరు ప్రతిపాదనలకు సంబంధించి ఏవ్యక్తి లేదా సంస్థ నుండి అయినా అభ్యంతరాలు/సూచనలు పరిగణించబడతాయి. వారి అభ్యంతరాలు/ సూచనలను రాతపూర్వకంగా MC, HMDAకు గానీ లేదా హైదరాబాద్, తెలంగాణ సెక్రటేరియట్, MA & UD విభాగం, చీఫ్ సెక్రటరీకి గానీ ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి పదిహేను (15) రోజులలో దాఖలు చేయవచ్చును.
సం/-. చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ (PR), HMDA.
DIPR.NO. 12300-PP/CL/ADVT/1/2025-26 తేది: 20.12.2025


# రోడ్డు ప్రమాదాల నివారణకు కఠిన చర్యలు

### హైవేలపై రాంగ్‌రూట్‌లో వాహనాలు వస్తే వెంటనే జప్తు

### మందుబాబులు పట్టుబడితే నేరుగా జైలుకే

**హైదరాబాద్, డిసెంబరు 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల నివారణకు మరిన్ని కఠినచర్యలకు పోలీసు శాఖ సిద్ధమవుతోంది. ఇప్పటికే పలుచర్యలు తీసుకున్న పోలీసు శాఖ 'అరైవ్, అలైవ్' పథకంలో భాగంగా జాతీయ రహదా రులపై రాంగ్‌రూట్‌లో వచ్చే వాహనాలను వెంటనే జప్తు చేయాలని నిర్ణయిం చింది. జాతీయ రహదారులపై జరిగే ప్రమాదాల్లో రాంగ్ రూట్లలో వచ్చే వాహనాల వల్ల జరుగుతున్నవే ఎక్కువగా ఉండడంతో వీటి విషయంలో కఠినంగా ఉండేందుకు పోలీసు శాఖ ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది. జాతీయ రహదారులపై రోడ్డు ప్రమాదాల నివారణకు ఇప్పటికే చాలాచోట్ల సిగ్నళ్లకు బదులు యు టర్న్‌లు, అండర్‌పాస్‌లు, ఫ్లైఓవర్ బ్రిడ్జిలు నిర్మించడం తెలిసిందే. కేంద్ర ఉపరితల రవాణా శాఖ జాతీయ రహదారులను అభివృద్ధి పరుస్తోంది. అయినప్పటికీ అనేకచోట్ల రాంగ్‌రూట్లలో వాహనాల రాకపోకలు సాగుతున్నాయి. వీటివల్ల ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఇలా వచ్చే వాహ నాలను వెంటనే జప్తు చేసేందుకు పోలీసు శాఖ నిర్ణయించినట్లుగా తెలుస్తోంది. ఒక వాహనదారుడి ఆతృత, నిర్లక్ష్యం ఎంతోమంది ప్రయాణికుల ప్రాణాలను బలిగొంటుండడంతో రాంగ్ రూట్లలో వచ్చే వాహనాలను జప్తు చేసేందుకు సర్కారు నిర్ణయించి నట్లుగా తెలిసింది. మొదట జాతీయ రహదారులపై వీటిని అమలు చేసి ఆ తరువాత రాష్ట్ర రహదారులపైనా అమలు చేయాలని సర్కారు భావిస్తున్న ట్లుగా తెలిసింది. అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణపై పోలీసు శాఖ రాష్ట్ర వ్యాప్తంగా ప్రచార కార్యక్రమం కొనసాగిస్తు ఒడడం విదితమే. ఇందులో విద్యార్థులతో పాటు స్వచ్ఛంద సంస్థలను, సర్కారీ విభాగాలను పాలుపంచుకునేలా చేయడంలో పోలీసు శాఖ సఫలం అయ్యింది.

ఇందులో భాగంగా ఇప్పుడు రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో చైతన్యం తీసుకువస్తున్నారు. ఈ క్రమంలో కొన్ని రోజుల పాటు హైవేపై రాంగ్ రూట్లో వచ్చే వాహనాలను జప్తు చేస్తామని ప్రచారం చేసి, అధికారికంగా దీనిపై ప్రకటన చేసి ఆ తరువాత అమలు చేయాలని పోలీసు శాఖ నిర్ణయించినట్లు సమాచారం. రాంగ్ రూట్లో వచ్చే వాహనాలతో పాటు పరిమితికి మించి వేగంతో వచ్చే వాహనాల విషయంలోనూ కఠినంగా వుండాలని పోలీసు శాఖ నిర్ణయించింది. ఈ తరహా వాహనాలకు భారీ జరిమానాలను విధించి స్పీడ్ లాకర్లను అమలు చేయాలని నిర్ణయించింది. వీ టి సంగతి ఇలావుంటే మద్యం తాగి వాహనాలు నడిపే వారి విషయంలోనూ కఠినంగా వుండాలని పోలీసు శాఖ నిర్ణయించింది. డ్రంకన్ డ్రైవ్ కేసు ల్లో ఇప్పుడు వాహనాలను జప్తు చేసి వాహనదారులను ఆటోలో లేదా మరేదైనా వాహనంలో పంపుతున్నారు. వారం పది రోజుల తరువాత కోర్టుల కు రావాలని చెబుతున్నారు. కోర్టులో చాలా ఘటనల్లో జరిమానాలతో సరిపుచ్చుతున్నారు. ఇక ముందు డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుబడ్డ వారి వాహనాల ను జప్తు చేయడంతో పాటు మరుసటి రోజు నేరూ కోర్టులో హాజరు పరిచి జైలుకు తరలించే అంశాన్ని పోలీసు శాఖ పరిశీలిస్తోంది. ఈ విషయంలో కొత్త చట్టం తీసుకురావాలని యోచిస్తోందని సమాచారం. ఇలాంటి చర్యల వల్ల వాహనదారులు బుద్ధిగా వుంటారని, డ్రంకన్ డ్రైవ్ జోలికి వెళ్లరని అ ధికారులు భావిస్తున్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం సగటున రోజుకు 74 ప్రమాదాలు జరుగుతుండగా 20 మంది చనిపోతున్నారు. ట్రాఫిక్ ఉల్లంఘన కే సులు 72 వేలకు పైగానే వుంటోంది. వీటిని కనిష్టస్థాయికి తెచ్చేందుకు ఈ నిర్ణయాలను అమలుకు పోలీసు శాఖ నిర్ణయించిందని తెలిసింది.


తెలంగాణ ప్రభుత్వం
మున్సిపల్ కౌన్సిల్ కార్యాలయం వికారాబాద్, వికారాబాద్ జిల్లా
కొటేషన్ నోటీసు
Lr.No.MCV/E/144/1/2025 తేది: 19.12.2025
వికారాబాద్ మునిసిపాలిటీలో క్రింది ఐటమ్‌లకు వివరణతో రేట్స్ పొందడానికి స్థానిక అధీకృత ఏజన్సీలు/ సరఫరాదారులు/ తయారీదారులు/కాంట్రాక్టరుల నుండి కార్యాలయ వేళలలో 20.12.2025 తేది నుండి 22.12.2025 తేది వరకు సీల్డ్ కొటేషన్‌లు కోరబడుతున్నవి. క్ర.సం.1, 2, 3, 4 ఐటమ్‌ల పేరు: 1) 5000 లీటర్ సామర్థ్యం తయారీ 5mm దళసరి షీట్ యొక్క ప్రస్తుతం వున్న ట్యాంకర్, ఛాస్సిస్ మరియు టైర్‌లతో, మెట్లతో అన్ని ట్యాక్స్‌లు కలిపి శాశ్వత రిజిస్ట్రేషన్ కలుపుకొని వగైరా, సంపూర్తిగా, ఆ వాటర్ ట్యాంకర్ యొక్క సరఫరా మరియు అందజేత. 2) 100HP పంప్ యొక్క మరమ్మతులు, కొత్త షాఫ్ట్ రాడ్స్, ఆయిల్ సీల్స్, బుష్‌లు, కూలింగ్ ఫ్యాన్, షాఫ్ట్ బేరింగ్స్ బుష్ బేరింగ్స్ మరియు పూర్తి సర్వీసింగ్ పై అన్నింటి రిప్లేస్‌మెంట్ కలుపుకొని టెస్టింగ్ మరియు కమిషనింగ్ కలుపుకొని మరియు అన్ని ఛార్జీలు కలిపి వగైరా సంపూర్ణంగా. 3) 60HP పంప్ యొక్క మరమ్మతులు, కొత్త షాఫ్ట్ రాడ్స్ ఆయిల్ సీల్స్, బుష్‌లు, కూలింగ్ ఫ్యాన్, షాఫ్ట్ బేరింగ్స్, బుష్ బేరింగ్స్ మరియు పూర్తి సర్వీసింగ్, పై అన్నింటి యొక్క రిప్లేస్‌మెంట్ కలుపుకొని, టెస్టింగ్ మరియు కమీషనింగ్ కలిపి, మరియు అన్ని ఛార్జీలు కలుపుకొని వగైరా, సంపూర్ణంగా క్ర.సం.1, 2, 3లకు పరిమాణం/యూనిట్‌లు: మూడింటికీ 2నం.లు చొప్పున. 4) 80 Amp యొక్క పవర్ కంటాక్టర్ యొక్క సరఫరా మరియు అందజేత 3 పోల్ (AC3 రేటింగ్) హెవీ డ్యూటీ విద్యుత్ పవర్ లోడ్స్ కొరకు, అన్ని ఛార్జీలు కలుపుకొని వగైరా., సంపూర్ణంగా - పరిమాణం/యూనిట్‌లు : 1నం. తదుపరి ఎక్కువ వివరాల కొరకు, మునిసిపల్ కమిషనర్ 9849905910 మరియు మునిసిపల్ ఇంజనీర్ 9849907661లను కార్యాలయ వేళలలో సంప్రదించవచ్చును.
సం/-. కమిషనర్, వికారాబాద్ మునిసిపాలిటీ.
DIPR.NO. 12356-PP/CL/ADVT/1/2025-26 తేది: 20.12.2025

# పసిపిల్లల 'అదృశ్యం'తో తల్లడిల్లుతున్న తల్లులు

**ఘంటా విజయకుమార్**

ఏపీలో పాపం, పుణ్యం తెలియని పసిపాపలను పొత్తిళ్ల నుంచి ఎత్తుకుని(కిడ్నాప్) చేసుకుని పోతున్న ముఠాలు రోజురోజుకు చెలరేగిపోతున్నాయి. నేరుగా ఆస్పత్రుల్లో ప్రసూతి వార్డుల నుంచి పిల్లలను అపహరించుకుని పోతున్నారు. తల్లి దండ్రులు ఏ మాత్రం నిర్లక్ష్యంగా ఉన్నప్పుడే పుట్టిన బిడ్డల నుంచి మూడు, నాలుగేళ్ల పిల్లలను కిడ్నాప్ చేస్తున్నారు. వీరిలో కొందరి ఆచూకీ పోలీసులు కిడ్నాప్‌కు గురైన పిల్లల తల్లి దండ్రుల సమాచారం మేరకు గుర్తిస్తే కొందరు ఏళ్ల తరబడి ఎక్కడ ఉన్నారో తెలియని పరిస్థిలుంటున్నాయి. ప్రభుత్వం అనాధ శరణాయాలను నుంచి పిల్లలు, కీలకంగా ఆడపిల్లలు అదృశ్యమవుతున్నారు. ప్రతిరోజు ఎక్కడో ఒకచోట నుంచి పిల్లల కిడ్నాప్ ఉదాంతాలు బయట పడుతున్నాయి. పిల్లలను అపహరించి ఎవ్వరికో ఒక్కరి దత్తత నివ్వడం, లేదా కొన్ని అసాంఘిక శక్తులకు అమ్మేస్తున్న పరిస్థితులున్నాయి. రాష్ట్రంలో పునరుత్పత్తి పరిస్థితులు అధికంగా ఉన్న నేపథ్యంలో వారు అక్రమ మార్గాల్లో బిడ్డలను కొనుగోలు చేస్తున్నారు. నిజానికి ఏపీలో దాదాపు 65, 16 ఎన్‌హెచ్ రహదారులపై కొందరిని గమనిస్తే మైనర్‌బాలికలు నెలలు నిండని పసిపిల్లతో భిక్షాటన చేస్తుంటారు. వీరిని గట్టిగా బెదిరిస్తే తాము బిడ్డలనుఅనాధలు ఎవ్వరో వదిలి పెడితే తెచ్చుకుని పెంచుకుంటున్నామని బుకా యిస్తారు. ఇటువంటి వారి నుంచి ఎన్టీఆర్ జిల్లాలో ఉత్త రాంధ్రకు చెందిన శ్రామిక జంట తమ బిడ్డను తీసుకుని వెళ్ళారు. ఇటువంటి ముఠాలు పిల్లలతో రోడ్లపై తిరుగుతుంటే పోలీసుగాని, ఐసిడిఎస్‌గాని స్పందించే పరిస్థితి ఉండదు. ఎవ్వ రైనా జాలితో ఫిర్యాదు చేస్తే నాటకీయ వాతావరణం సృష్టించి పిల్లలను గుర్తించే ప్రయత్నం చేస్తున్నారు. అయితే తాజాగా పోలీసులు కొన్ని కేసుల్లో చురుగ్గా వ్యవహరించి కిడ్నాప్‌కు గురైన పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు చేర్చిన ఘట నలు ఉన్నాయి. ఇక్కడో విషయం ఉత్తరాది రాష్ట్రాల నుంచి శిశువులను తీసుకొచ్చి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో విక్రయి స్తున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో గుర్తించినట్లు పోలీసులు వెల్లడించారు. పిల్లలను అపహరించి మాతృశోకాన్ని మిగులు స్తోన్న ఈ ముఠా మూలాలను వెలికితీసేందుకు పోలీసులు ప్రత్యేక బృందాలతో ఏర్పాటు చేశారు. విజయవాడ ప్రాంతం లో విక్రయించిన నలుగురు శిశువులను కూడా త్వరిగతిన కాపాడేందుకు బృందాలు అప్పట్లో విస్తృతంగా గాలింపు చర్య లు చేపట్టాయి. ఢిల్లీ, అహ్మదాబాద్ తదితర ప్రాంతాల నుంచి పిల్లలను తీసుకువచ్చి విక్రయిస్తూ ఈ ముఠా కార్యకలాపాలు సాగిస్తోంది. ఇప్పటికే సరోజిని 19 మందిని విక్రయించినట్లు పోలీసులు గుర్తించారు. రాచకొండ పోలీసు కమిషనరేట్,



ముంబైలలో ఆమెపై పలు పోలీసు కేసులున్నాయి. ఈమెకు 17 మంది వరకు సహాయం చేస్తున్నట్లు సమాచారం ఉందని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా విజయవాడ సీపీ రాజశేఖర్ బాబు వెల్లడించారు. ఈ ముఠాలోని కీలక వ్యక్తులను గుర్తిం చేందుకు, ఇతర రాష్ట్రాల పోలీసుల సహకారం కూడా తీసు కుంటామని వెల్లడించారు. సరోజినిపై పీడీ యాక్ట్ కింద కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. శిశువులను విక్రయించిన వారే కాకుండా కొనుగోలు చేసిన వారిపైనా కేసులు తప్పవనిఆయన స్పష్టం చేశారు. బలగం సరోజిని వయసు 31ఏళ్లు. 7వ తర గతివరకు చదువుకుంది. ఇప్పటికే శిశువిక్రయ కేసులో అరెస్టు అయి జైలుకెళ్లి వచ్చింది. అయినా ఆమె తన నేరప్రవృత్తిని మార్చుకోలేదు. తనకు ఇద్దరు పిల్లలున్నప్పటికీ శిశు విక్రయాల ద్వారా వారి మాతృమూర్తులకు గర్భశోకం కలిగించడం తీవ్ర మైన నేరంగా భావిస్తున్నట్లు విజయవాడ పోలీసులుతెలిపారు.

పిల్లలను విక్రయిస్తున్న ముఠాలో ప్రధాన నిందితురాలుబలగం సరోజినీతో సహామరో నలుగురిని అరెస్టు చేశామని నిందితుల నుంచి ఆరుగురు పిల్లలను రక్షించామని పోలీసు అధికారులు చెబుతున్నారు. పిల్లలను ఢిల్లీ నుంచి రూ.లక్ష రూపాయలకు కొని రూ.5 లక్షలకు విక్రయిస్తున్నట్లు చెప్పారు. ఈ ఏడాది మార్చి1న విజయవాడలో ఈ ముఠాను అరెస్టు చేయగా ఇప్ప టివరకు పిల్లలవిక్రయం కేసులో 10మందిని అరెస్టు చేసినట్లు సీపీ వెల్లడించారు. సరోజినీతోపాటు షేక్ ఫరీనా అనే వ్యక్తి ముఠాలో ఉన్నట్లు ఇద్దరిపై పీడీయాక్ట్ నమోదు చేయనున్నట్లు సీపీ తెలిపారు. ముంబై నుంచి ముగ్గురు వ్యక్తుల ద్వారా లక్ష రూపాయలకు సరోజిని కొని ఇక్కడ అమ్ముతోందని తెలిపారు. ఆరుగురు శిశువులను విక్రయించిన క్రమంలో పోలీసులు చాక చక్యంగా ముఠాలోని సభ్యులను పట్టుకున్నారు. పిల్లలను అమ్మేందుకు ప్రయత్నిస్తున్నట్లు వచ్చి న పక్కా సమాచారంతో పోలీసులు తనిఖీలు జరిపారు. ఆరుగురు చిన్నా రులను అక్ర మార్కుల చేతుల్లో నుంచి క్షేమంగా కాపాడారు. ఈ ముఠాపై మొత్తం 3 కేసులు నమోదు చేసినట్లు సీపీ వెల్లడించారు. ఈఏడాది మార్చిలో పసి పిల్లల్ని అమ్మి సొమ్ము చేసుకుంటున్న ఘరానా లేడీ ముఠాను విజయవాడ టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఏడుగురు శిశువులను విక్రయించిన క్రమంలో పోలీసులు చాకచక్యంగా ముఠాలోని కొందరు సభ్యులను పట్టుకున్నారు. ముగ్గురు శిశువులను అమ్మేందుకు ప్రయత్నిస్తున్నట్లు వచ్చిన పక్కా సమాచారంతో పోలీసులు తనిఖీలు జరిపారు. ముగ్గురు చిన్నారులను అక్ర మార్కుల చేతుల్లో నుంచి క్షేమంగా కాపాడారు. ఉత్తరాది రాష్ట్రాల నుంచి శిశువులను తీసుకొచ్చి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో విక్రయిస్తున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో గుర్తించా రు. మాతృశోకాన్ని మిగులుస్తోన్న ఈ ముఠా మూలాలను వెలికితీసేందుకు విజయవాడ పోలీసుకమి షనర్ ఎస్.వి రాజశేఖర్‌బాబు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు. తాజాగా విక్రయించిన నలుగురు శిశువులను కూడా త్వరిగతిన కాపాడేందుకు బృందాలు విస్తృతంగా గాలింపు చేప ట్టాయి. వారి నుంచి ఓ మగ శిశువుని విక్రయించగా వచ్చిన నాలుగు లక్షల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నా రు. చిన్నపిల్లల విక్రయాల్లో కీలకంగా వ్యవహరిస్తున్న పాత నేరస్తురాలు బలగం సరోజినితోపాటు అజిత్‌సింగ్ నగర్ ప్రాం తానికి చెందిన షేక్ ఫరీనా, షేక్ సైదాబీ, ప్రకాశ్‌నగర్‌కు చెం దిన కొవ్వరపు కరుణ శ్రీ, పెదాల శిరీషలను అరెస్టు చేశారు. సితార ప్రాంతానికి చెందిన సరోజిని సులభంగా డబ్బులు సంపాదించేందుకు సంతానంలేని వారికిపిల్ల లను విక్రయిస్తే ఎక్కువ ఆదాయం పొంద వచ్చని హైదరాబాద్‌కు చెందిన ఓ మహిళ సూచించింది. అప్పటి నుంచి ఆమె ద్వారా ఢిల్లీకి చెందిన ప్రీతి కిరణ్, అహ్మదాబాద్‌కు చెందిన అనిల్ అనే వ్యక్తులను పరిచయం చేసుకుని వారి సహాయంతో అక్కడి నుంచి విజయవాడకు పిల్లలను తీసుకువచ్చి విక్ర యాలు ప్రారంభించింది. తనతోపాటు తన బంధువులు ఇద్దరిని, మరికొందరిని పిల్లల విక్రయాలకు తరలించేందుకు తన బృందం లో చేర్చుకుంది. ఒక్కో శిశువును డిమాండ్ ఆధారంగా లక్షనుంచి రెండు లక్షలరూపాయ లకు విక్రయిస్తారు. పిల్లలు లేని వారిని, సంతానలేమితో బాధ పడుతున్న వారిని లక్ష్యంగా చేసుకుని వారి నుంచి నాలుగు లక్షల రూపాయల నుంచి ఐదు లక్షల రూపాయల వరకు బేరం కుదుర్చుకుని విక్రయాలు చేస్తున్నట్లు ప్రాథమిక దర్యా ప్తులో తేలిందని సీపీ రాజశేఖరబాబు తెలిపారు. తల్లికి రోడ్డు ప్రమాదం జరిగిందని కిడ్నాప్ చాకచక్యంగా తప్పించుకున్న బాలిక ఢిల్లీ, అహ్మదాబాద్ తదితర ప్రాంతాల నుంచి పిల్లలను తీసుకొచ్చి విక్రయించడమే ఈ ముఠా కార్యకలాపాలు సాగి స్తోంది. ఇప్పటికే సరోజిని 19మందిని విక్రయించినట్లు పోలీ సులు గుర్తించారు. రాచకొండ పోలీసు కమిషనరేట్, ముంబైల లో ఆమెపై పలుపోలీసు కేసులున్నాయి. ఈమెకు 17 మంది వరకు సహాయం చేస్తున్నట్లు సమాచారం ఉందని విజయవాడ సీపీ తెలిపారు. కీలక వ్యక్తులను గుర్తించేందుకు, ఇతర రాష్ట్రాల పోలీసుల సహకారంకూడా తీసుకుంటామని వెల్లడించారు. సరోజినిపై పీడీయాక్ట్ కింద కఠినచర్యలుతీసుకుంటామన్నారు. శిశువులను విక్రయించిన వారే కాకుండా కొనుగోలు చేసిన వారిపైనా కేసులు తప్పవని స్పష్టం చేశారు. ●

ఏడో తరగతి వరకు చదివిన 31 ఏళ్ల బలగం సరోజిని శిశువిక్రయకేసులోనే అరెస్టు అయి జైలుకెళ్లి వచ్చింది. అయినతన నేరప్రవృత్తిని మార్చుకోలేదు. తనకు ఇద్దరు పిల్లలున్నప్పటికీ శిశు విక్రయాల ద్వారా వారి మాతృమూర్తులకు గర్భశోకం కలిగించడంతీవ్ర మైన నేరంగా భావిస్తున్నట్లు పోలీసులు తెలి పారు. విశాఖజిల్లా పాడేరులో పిల్లలనుఎత్తుకెళ్లే ముఠాను పోలీసులు అరెస్టుచేశారు. 10 మంది సభ్యులుగల ముఠాను అరెస్టు చేసిన పాడేరు పోలీసులు. వారి బారినుంచి నలుగురు పిల్ల లను కాపాడి తల్లిదండ్రులకు అప్పగించారు. నిందితుల నుంచి రూ. 4.2లక్షలు, 3 వాహనా లు, 9చరవాణులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్పీ కృష్ణారావు తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల2న విశాఖ ఏజెన్సీ డుంబ్రిగూడమండ లంలో మధ్యప్రదేశ్ నుంచి వచ్చిన వలస కూ లీలు ఆరుబయట నిద్రిస్తుండగా వారి నుంచి మూడు నెలలచిన్నారిని గుర్తుతెలియని వ్యక్తు లు అపహరించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. సెప్టెంబర్18న అరకులోయలోనూ 8నెలల చిన్నారి అపహ రణకు గురి కావటంతో పోలీసులు ఆ దిశగా దర్యాప్తును ముమ్మరం చేశారు. కిడ్నాప్‌లు జరి గిన తీరు, ప్రాథమికసమాచారం మేరకువిశాఖ కేజీహెచ్ హాస్పిటల్‌లో సెక్యూరిటీ గార్డ్‌గాపని చేస్తున్న నీలపు మని ప్రధాన ముద్దాయి అని తేలింది. మనీతోసహా 10 మంది ముఠాగా ఏర్పడి ఆరుబయట నిద్రిస్తున్నపిల్లలతోపాటు, యాచ కుల పిల్లలను అపహరించి పిల్లలులేని వారికి విక్రయించాలని పథకంరచించారు. చాక చక్యంగా కేసును చేధించిన పోలీసులుప్రధాన నిందితురాలు నీలపుమని, ఆమెకు సహకరిం చిన మరో ఐదురుగురిని అదుపులోకి తీసు కున్నారు. తాజాగా విజయవాడలో పిల్లలను విక్రయించే ముఠాలను పట్టుకున్నారు. పిల్లల విక్రయాల నియంత్రణలో తల్లిదండ్రులుబాధ్య తగా వ్యవహరించాలి. ఈ విషయంలో ఐసిడి ఎస్, పోలీసులు, ప్రసూతి వైద్యశాలలు నిర్వహకులు అప్రమత్తంగా వ్యవహరించాలి.

---

కేరళ

# 'ఎర్ర' కోటకు బీటలు!

**ఎ.వి.వి ప్రసాద్**

ఓడలు బండ్లు, బండ్లు ఓడల వుతాయంటారు. కేరళ రాజకీ యాల్లో ప్రస్తుతం లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ (ఎల్డీఎఫ్) ఓడలన్నీ బండ్ల వుతున్న దృశ్యం ఆశ్చర్యం కలిగి స్తోంది. దాదాపు 45 సంవత్సరా లుగా లెఫ్ట్‌కు కంచుకోటలుగా ఉన్న కార్పొరేషన్లు, మునిసిపాలిటీలు, గ్రామపంచాయ తీలు అధికశాతం కూలిపోతున్నాయి. కొన్నిటికి పెద్దపెద్ద బీటలు పడుతున్నాయి. వచ్చే ఏప్రిల్, మే నెలలో అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్న తరుణంలో మారుతున్న రాజకీయ పరిస్థితులు వామపక్షాల్లో, ముఖ్యంగా ముఖ్యమంత్రి పినరై విజయన్‌లో కలవరాన్ని కలిగిస్తున్నాయి. రాష్ట్ర మంతా తాజాగా జరిగిన స్థానిక ఎన్నికలు ఎల్డీఎఫ్‌కు చెమటలు పట్టిస్తే కాంగ్రెస్, బిజెపిపై పన్నీటి జల్లుకురిపించాయి. ఈనెల 9, 11 తేదీ ల్లో రాష్ట్రంలోని 6 మునిసి పల్ కార్పొరేషన్లు, 14 జిల్లా పంచాయతీలు, 87మునిసిపాలిటీలు, 152 బ్లాక్ పంచాయతీలు, 941 గ్రామపంచాయ తీలకు ఒకేసారి ఎన్నికలు జరిగాయి. వాటి ఫలితాలు అధికార ఎల్డీఎఫ్‌కు చుక్కలు చూపిం చాయి. దాదాపు దశాబ్దం నుంచి అధికారానికి దూరంగా ఉన్న కాంగ్రెస్ నాయకత్వంలోని యుడిఎఫ్‌కు ప్రజలు అధిక స్థానాల్లో పట్టం కట్టడంతో వారి పరిస్థితి ఆశాజనకంగా మా రింది. 'కమల' వికాసం కూడా ఆశాజనకంగానే ఉంది. గత 45 సంవత్సరాలుగా లెఫ్ట్‌కు పెట్టని కోటగా ఉన్న తిరువనంత పురం కార్పొరేషన్‌లో ఈసారి బిజెపి పాగావేయడం విశేషం. కార్పొరే షన్ లోని 101 వార్డులలో 50 గెలుచుకొని బిజెపి కాషాయపతాకాన్ని ఎగురవేసింది. తిరువ నంతపురం పార్లమెంటు సీటుకు కాంగ్రెస్ సీని యర్ నేత శశిథరూర్ ప్రాతినిధ్యం వహిస్తున్నా రు. ఇటీవల ఆయన 'స్వరం'లో మార్పునకు నిదర్శనమా! అన్నట్లు ఆ పార్లమెంటు సీటులోని కార్పొరేషన్‌లో బిజెపి విజయం సాధించడంగమ నించవలసిన అంశం. గత పార్లమెంటుఎన్నికల్లో ఒక్క సీటు, అంతకు ముందు ఒకేఒక్క అసెంబ్లీ సీటు మాత్రమే బిజెపికి ఉన్నాయి. స్థానిక ఎన్ని కల్లో ఇంతవరకుదొరకని విజయం ఇప్పుడు ఏకం గా తిరువనంత పురంతో లభించడంతో ఆ పార్టీ తంతే గారెల బుట్టలో పడినట్లయింది. మిగిలిన కార్పొరేషన్లు మునిసిపాలిటీలలో కాంగ్రెస్‌విజయ ఢంకా మోగించింది. ఇటీవల బీహార్ ఎన్నికల్లో గట్టి దెబ్బతిన్న కాంగ్రెస్‌కు కేరళ ఫలితాలు గొప్ప ఊరటను కలిగించాయని చెప్పవచ్చు. మొత్తం 87 మునిసిపాలిటీలలో యుడిఎఫ్‌కు 54 లభిం చగా, ఎల్డీఎఫ్‌కు 28, ఎన్డీయేకు రెండు లభిం చాయి. 941 గ్రామపంచాయతీలలో యుడిఎఫ్ కు 505 లభించగా ఎల్డీఎఫ్ కు 340, టిఐఇ కి 64, ఎన్డీయే కు 26 లభించాయి. 14 జిల్లా పంచాయతీల్లో మాత్రం ఎల్డీఎఫ్, యుడి ఎఫ్‌కు చెరో ఏడేసి స్థానాలు లభించడం విశేషం. ఇలా ఏ స్థాయిలో చూసినా ఎల్డీఎఫ్‌కు ఈ ఎన్నికల్లో గట్టి దెబ్బ తగిలింది. చేపట్టిన అభివృద్ధి, సంక్షే మ కార్యక్రమాల ప్రభా వం స్థానిక ఎన్నికల్లోనే ఎక్కువ కనిపిస్తుంది. అందుకే సాధారణంగా



పినరై విజయన్

అధికార పక్షానికే గ్రామీణ ఓటర్లు పట్టం కదు తూంటారు. కానీ కేరళ స్థానిక ఎన్నికల్లో అందు కు భిన్నమైన దృశ్యం కనిపించింది. ప్రభుత్వ వ్యతిరేకత స్పష్టంగా కనిపించింది. శబరిమల అయ్యప్పస్వామి ఆలయంలో కొన్ని స్వర్ణాభరణా లు అదృశ్యం కావడం, అరెస్టయిన ఆలయ మేనేజ్‌మెంట్ బోర్డ్ అధ్యక్షుడు, సిపిఎం నేతపై పార్టీ ఎటువంటి చర్య తీసుకొనకపోవడం భక్తు లకే గాక ప్రజల్లో కూడా తీవ్ర ఆగ్రహాన్ని కలిగిం చిందనే చెప్పాలి. అలాగే ముఖ్యమంత్రి విజ యన్ పై అనేక ఆరోపణలు ఇటీవల వెలుగు చుశాయి. వాటిలో కొన్నిటికి సరైన ఆధారాలు లభించకపోయినా ప్రజలు మాత్రం ఆయన పట్ల వ్యతిరేకతతోనే ఉన్నట్లు కనిపిస్తోంది. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 140 సీట్లలో యుడి ఎఫ్ 99 గెలుచుకొని విజయబావుటా ఎగుర వేసింది. యుడిఎఫ్‌కు 41, బిజెపికి ఒక్కటి (త్రిసూర్) మాత్రమే లభించాయి. కేరళలో ఇంతకాలం పోటీ ఎల్డీఎఫ్, యుడిఎఫ్ మధ్య మాత్రమే ఉంటోంది. కానీ స్థానిక ఎన్నికల్లో బిజెపి పుంజుకోవడంతో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే మూడో ఫ్రంట్‌గా బరిలోకి దిగే సూచన లున్నాయి. సిపిఎం కంచుకోటల్లో కాంగ్రెస్, బిజెపి జెండాలు ఎగురుతూండడంతో కేరళలో గాలి ఎటు వీస్తున్నదో అర్థమవుతోంది. కాంగ్రెస్ లో అంతర్గత విభేదాలు ఎక్కువగా ఉన్నా, ప్రజలు తిరిగి ఆ పార్టీకే ఆధిక్యత ఇస్తున్నారంటే సిపిఎం పట్ల ఎంత వ్యతిరేకత ఉన్నదో కూడా అర్థమవుతుంది. రెండు పర్యాయాలుగా ఎల్డీఎఫ్ అధికారంలో కొనసాగుతున్నా ప్రజల నాడిని పట్టుకోవడంలో విఫలమైందనే చెప్పాలి. తిరువ నంతపురంలో వచ్చిన మొదటి మేయర్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేస్తారని బిజెపి అధిష్ఠానం విశ్వసిస్తోంది. అందువల్ల ఆ పార్టీ రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తుందనడంలో సందేహం లేదు. వచ్చే ఎన్నికల్లో పోటీ ప్రధా నంగా ఎల్డీఎఫ్, ఎన్డీయేమధ్య ఉన్నా ఆశ్చర్యపో నక్కర్లేదు. జిల్లా పంచాయతీలు, బ్లాక్ పంచా యతీలలో బిజెపి పట్టు పెంచుకోగలిగితే అసెంబ్లీ ఎన్నికల్లో తగిన ఫలితాలు వస్తాయి. 2024 లోక్ సభఎన్నికల్లో త్రిసూర్ సీటు బిజెపి సాధించినా ఇప్పుడు ఆ మునిసిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ వశమైంది. ఈ మార్పును గమనించి బిజెపి తన వ్యూహాలను మార్చుకోవలసి ఉంటుంది. దేశంలో ప్రస్తుతం ఒక రాష్ట్రంలోనే వామపక్ష ప్రభుత్వం ఉంది. కమ్యూనిస్టు ప్రభుత్వం తిరిగి ఏర్పాటు కోసం పశ్చిమ బెంగాల్‌లోనూ, త్రిపురలోనూ జరిగిన ప్రయత్నాలు విఫలం కావడంతో కేరళ పైనే వామపక్ష వారులంతా ఆశలుపెట్టుకున్నారు. ఇప్పుడున్న పరిస్థితే కొనసాగితే కొద్ది నెలల్లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఎల్డీఎఫ్ తిరిగి అధికారంలోకి వచ్చే అవకాశాలు తక్కువే అని చెప్పాలి. సిఎం పినరై విజయన్ కూడా తనపై వచ్చిన ఆరోపణల నుంచి బయటపడవలసి ఉంది. ఏదిఏమైనా కేరళలో కూడా ఎర్రకోటలు భారీగానే బీటలు వారాయని చెప్పాలి. ●

---

నేపాల్

# పదవీచ్యుతి ప్రధానికే మళ్లీ పగ్గాలు!

**గన్ని మోహన్**

హిమాలయ దేశం నేపాల్‌లో పదవీచ్యుతుడయిన ప్రధాని కెపిశర్మ ఓలి పార్టీ చీఫ్‌గా మళ్లీ ఎన్నిక కావడం నేపాల్ రాజకీయా ల్లో కొత్త పరిణామాలను తెచ్చిపెడు తోంది. జన్‌జడ్ ఉద్యమంతో అట్టు డికిపోయిన నేపాల్‌లో అప్పటి ప్రధానిగా ఉన్న కెపిశర్మ ఓలి గద్దెదిగేంతవరకూ కూడా యువత ఉద్యమాన్ని తీవ్రతరం చేసింది. చివరకు ఉద్య మానికి తలొగ్గిన కెపిశర్మ ఓలి పదవి నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించి రాజీనామా చేసా రు. తదనంతరం ఉద్యమకారుల అభీష్టం మేరకే సుప్రీంకోర్టు మాజీ చీఫ్‌జస్టిస్ సుశీల కర్కి దేశ మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రిగా బాధ్య తలు స్వీకరించి ఎన్నికలు సైతం నిర్వహిస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే. మార్చి 2026లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న తరుణంలో మాజీ ప్రధాని నేపాల్‌లో ఎక్కువ ప్రాబల్యం ఉన్న పార్టీకి మళ్లీ చీఫ్‌గా ఎన్నిక కావడం రాజ కీయ స్థితిగతులను మారుస్తున్నదనే చెప్పాలి. కమ్యూ నిస్టుపార్టీ ఆఫ్ నేపాల్ యునిఫైడ్ మార్క్సిస్టు లెనినిస్ట్ పార్టీ ఛైర్మన్‌గా భారీ ఓట్ల మెజార్టీతో అధ్యక్ష పదవిని చేజిక్కించుకున్నారు. పార్టీ 11వ సర్వప్రతినిధుల సభలోనే ఈ ఎన్నిక జరిగింది. ప్రత్యర్థిగా మాజీ అధ్యక్షురాలు బిద్యా దేవి భండారి మద్దతున్న ఈశ్వర్ పోఖారెల్ పోటీ చేసినా కేవలం 584 ఓట్లతోనే సరిపెట్టు కోవాల్సి వచ్చింది. కెపిశర్మ ఓలి అయితే 1663 ఓట్లు సాధించి పోఖారెల్‌పై భారీ మెజార్టీని సాధించారు. అలాగే శంకర్ పోఖారెల్‌ను పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారు. కెపిశర్మ ఓలి మూడోసారి పార్టీ చీఫ్‌గా ఎన్నికయితే ప్రధాన కార్యదర్శిగా పోఖా రెల్ రెండోసారి ఎన్నిక కావడం ఇక్కడ చెప్పు కోదగిన అంశం. మొత్తం 19 మంది కార్యవర్గా నికి గాను 17 మంది కేవలం ఓలి ప్యానెల్ నుంచే ఎన్నికయ్యా రు. అయితే పార్టీపైనా మళ్లీ ప్రభుత్వం పైనా ఓలి తన పట్టును నిరూపించు కోగలరని నేపాల్ రాజకీయ పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. నేపాల్ చిత్రపటంలో భారత్‌లోని భూ భాగాలను తమవిగా చెప్పుకోవడం, నేపాల్ రాజ్యాంగంలో కూడా వీటిని తమవిగానే పేర్కొనే విధంగా సవరణలు చేయడంతోపాటు ఇటు చైనా వైపు మొగ్గుచూపించిన ఓలి అటు సంస్థాగతంగాను, పార్టీపరంగాను ఒడిదొడుకులు చవి చూసారు. దీనికితోడు ప్రభుత్వంలో పెచ్చుమీరిన అవినీ తిపై, ఉపాధి కొరవడుతున్నదని గ్రహించిన యువత ఒక్కసారిగా ఆగ్రహావేశాలు వ్యక్తంచేసిం ది. దశలవారీగా మారిన జన్‌జడ్ ఉద్యమానికి కెపిశర్మ ఓలి ప్రభుత్వం గద్దెదిగక తప్పలేదు. ఒక దశలో నేపాల్ మళ్లీ రాచరిక వ్యవస్థను కోరుకుం టున్నదన్న భావన కూడా జోరుగా ప్రచారం జరి గింది. 2008లో రాజ రికం రద్దు చేయడానికి ముందు జ్ఞానేంద్రషా నేపాల్ చిట్టచివరి రాజుగా కొనసాగారు. అప్పటినుంచి ఈ మాజీ రాజు ఒక ప్రైవేటు పౌరుడిగానే జీవించారు. ముందు సోషల్ మీడియాను ఆసరాగా చేసుకుని అవి నీతి నిరోధక సంస్కరణ లు తీసుకురావాలని, బాధ్యతాయుతమైన ప్రభు త్వం కావాలని, సుపరిపాలన వంటివి రావాలని కోరుతూ ఉద్యమం నడిపితే ప్రభుత్వం సోషల్ మీడియాపై మొత్తం నిషేధం విధించింది. అవి నీతి, అసమానతలు, రాజకీయ నాయకులవిలాస జీవితాలు, ఆర్థిక అసమానతలు పనిచేసే యువ తకు భద్రత లేకపోవడం వంటి వాటిపై జెన్‌జడ్ ఉద్యమం ఉధృత స్థాయికి చేరింది. ముందు సోషల్ మీడియా నుంచి ప్రారంభమై తర్వాత సామూహిక నిరసనలు, హింసాత్మక ఆందోళన లుగా మారిపోయి నేపాల్ రావణకాష్టంగా మారి పోయింది. చివరకు జెన్‌జడ్ గ్రూపులు, ప్రభుత్వం మధ్య పది అంశాల ఒప్పందం జరగడంతో ఆందోళన శాంతించింది. అలాంటి తీవ్రస్థాయి ఉద్యమానికి శిరసు వంచిన కెపిశర్మ ఓలి ఇప్పుడు మళ్లీ పార్టీ చీఫ్‌గా ఎన్నిక కావడం నేపాల్ రాజకీయాలను కచ్చితంగా ప్రభావితం చేస్తుందనే చెప్పాలి. అయితే ఆయన అను సరించే భారత్ వ్యతిరేక వైఖరి వల్లనే ఆయనపై అసమ్మతి, నిరసనలు పెరిగాయని చెప్పాలి. అలాగే కెపి శర్మ ఓలి ఇప్పుడు నేపాల్ సిపిఎన్-యుఎంఎల్‌చీఫ్‌గా వచ్చారంటే మళ్లీ అనిశ్చితి ఎదురవుతుందన్న సందేహాలు అక్కడి యువత ను చుట్టుముడుతున్నాయి. ప్రస్తుత ప్రధాని కేర్ టేకర్ సుశీలా కర్కి వ్యవహారశైలి కూడా ఇప్పుడు కీలకంగా మారుతుందనే చెప్పాలి. ఎందుకంటే ఉత్తరాఖండ్ ప్రాంత సరిహద్దు గ్రామాలు కాలా పానీ, లింపియాధురా, లిపులేక్ వంటివి తమవే నని చెప్పుకున్న నేపాల్ ఆనాడు చైనా వత్తాసు తోనే ఇదంతా చేస్తుందని భారత్ కూడా బహి రంగంగానే విమర్శించింది. నేపాల్ రాయబారికి కూడా ఇదే విషయం స్పష్టంచేసింది. ఏతావాతా నేపాల్‌కు ఆర్థికంగా కూడాసాయం చేసే భారత్ ను దూరం చేసుకోకూడదని చెపుతున్నా కెపిశర్మ ఓలి మొండివైఖరితో కొనసాగడంతోనే పదవికి ఎసరు తెచ్చుకున్నారు. ఇప్పుడు మళ్లీ పార్టీ చీఫ్ గా ఎన్నికయి నేపాల్‌లో తన పూర్వ ప్రాభవాన్ని కొనసాగించాలనుకుంటున్న ఓలికి రాజకీయ పరి స్థితులు అనుకూలిస్తాయా అన్నదే ఇప్పుడుసందే హం. అయితే పాలనా పరంగాను, దశాబ్దకాలంగా పార్టీ రాజకీయాల్లో దిట్టఅయిన కెపిశర్మఅందుకు అనుగుణంగా తన వైఖరిని మార్చుకోగలరని భా వించవచ్చు. ఒక్క ఏడాదిలో అకస్మాత్తుగా ఎగిసి పడిన ఉద్యమ జ్వాలలు మూడు నెలల పాటు దేశాన్ని అతలాకుతలం చేసాయి. చివరకు మం త్రులు సైతం తలదాచుకోవాల్సిన పరిస్థితులు అలుముకున్నాయంటే ఆనాడు కెపిశర్మ అనుసరించిన వైఖరేనని చెప్పకతప్పదు. ఒక్క సోషల్ మీడియాతోనే నాయకత్వం అంటూలేని ఉద్య మం నడిచిందంటే అది నేపాల్‌లోనే అని కూడా చెప్పుకోవాలి. గత అనుభవాలను నెమరు వేసు కుంటూ భవిష్యత్తులో మరేఇతర ముప్పు ఎదు రుకాకుండా జాగ్రత్తలు తీసుకుంటారనే ఆశించా లి. మరీ ముఖ్యంగా భారత్‌తో ఆయన వైఖరి ఎలా ఉంటుందన్నదే ఆయన స్పష్టం చేయక పోతే మళ్లీ నిరసనలు, అసమ్మతి ఎదుర్కొనక తప్పదని నిస్సందేహంగా చెప్పగలం. ●




కెపిశర్మ ఓలి

---

# ఆదేశ సూత్రాలకు న్యాయబద్ధతే ఊపిరి!

**డా.జె. రవీంద్రనాథ్**

సోషలిస్టు భావన వాస్తవ రూపం దాల్చ డానికి రాజ్యాంగం నాల్గవ భాగంలో మన రాజ్యాంగ నిర్మాతలు ఆదేశ సూత్రాలను పొందు పరిచారు. ఆ రోజుల్లో జరిగిన చర్చల్లో డా. అంబేద్కర్ పాల్గొంటూ ఈ ఆదేశ సూత్రాలు తమ దిశ, సారంలో సోషలిస్టు కాని పక్షంలో, ఇంత కంటే సోషలిజం ఏమిటో నాకు అర్థం కాదు" అన్నారు. రాజ్యాంగంలో 39 (బి) ఆర్టికల్ ప్రకారం సమాజం భౌతిక వనరులపై యాజమాన్యం, నియంత్రణలు సమాజ శ్రేయస్సు అత్యున్నతంగా ఉండేలా పంపిణీకావాలి. ఇక 39 (సి) ఆర్టికల్ దేశ ఆర్థిక వ్యవస్థ నిర్వహణ సమాజ శ్రేయస్సుకు భంగకరంఅయ్యే విధంగా సంపద, ఉత్పత్తి సాధనాల కేంద్రీకరణ ఫలితాన్ని ఈయరాదని చెబుతోంది. ఆదేశ సూత్రా ల ఆధారంగానే దేశపాలన ఉండాలని అంబేద్కర్ భావన. వీటి అమలుకు తగు ఆర్థిక వనరులు లేవని, ఆ దిశలో సాగలేమని ఏ ప్రభుత్వమైనా చెప్పే అవకాశముంది. వీటి ఘనత ఎప్పుడు అర్థం అవుతుంది అంటే కుడి పక్షశక్తులు అధికా రం చేపట్టే ప్రయత్నాలు చేసేటప్పుడు అనికూడా పలికారు. నెహ్రూ సైతం ఆ రోజుల్లో జరిగిన చర్చల్లో సోషలిస్టు రాజ్యస్థాపన దిశగా భారత దేశం సాగుతుందని, ఏ విధమైన సోషలిజం అనేది వేరే విషయమని చెప్పారు. తొలి రోజుల్లో ఆర్థిక వనరులు అంతగా లేకపోవడంతో ఆదేశ సూత్రాలను అంటే న్యాయబద్ధం కానివని లేదా కోర్టులో వాటికోసం అడిగే అవకాశంలేదని భావించారు. కానీ ఈనాడు దేశ ఆర్థిక వ్యవస్థ ఎంతో మెరుగై ప్రపంచంలో నాల్గవ స్థానంలో ఉన్నప్పు డు ప్రభుత్వం ఆదేశ సూత్రాలను పూర్తిగా అమ లు చేసి సంక్షేమ రాజ్యభావనను సాకారం చేయగలదు. అయితే ప్రజాచైతన్యం డిమాండ్ చేయ నిదే ఇది జరిగే అవకాశం తక్కువ. పలు కేసుల్లో ఆదేశ సూత్రాల ప్రాముఖ్యతను సుప్రీం కోర్టు కాల క్రమేణా నొక్కి వక్కా ణించింది. మొదట స్టేట్ ఆఫ్ మద్రాస్ వర్సెస్ చంపకం దొరైరాజన్ (1951) కేసులో ప్రాథమిక హక్కులది పై చేయి అని చెప్పింది. జి.బి.పంత్ యూనివర్సిటీ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ టెక్నాలజీ వర్సెస్ స్టేట్ ఆఫ్ ఉత్తరప్రదేశ్ ఇతరులు (1970) కేసులో రాజ్యాం గం మూడు, నాలుగు భాగాల్లో పొందుపర్చిన సోషలిస్టు భావన రాజ్యాంగ వాస్తవ స్ఫూర్తి లో అమలు చేయాలని సుప్రీంకోర్టు తెలిపింది. కేశవానంద భారతి కేసు (1973)లో పార్లమెంటు కు రాజ్యాంగాన్ని మార్చేహక్కు ఉన్నామౌలిక స్వరూపం మార్చే వీలులేదని, ఆదేశ సూత్రాలకు, ప్రాథమిక హక్కుల మధ్య సమన్వయం ఉండాలని చెప్పింది. పిదప పాతుమ్మ వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ (1978) కేసులో ఆదేశ సూత్రాల ప్రధాన ఉద్దేశం సాంఘిక ఆర్థిక లక్ష్యాల సాధన అనినుడివింది. ఇక మినర్వా మిల్స్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా (1980) కేసులో కూడా ప్రాథమిక హక్కులు, ఆదేశ సూత్రాల మధ్య సామరస్యత నొక్కి చెప్పి రాజ్యాంగ మౌలిక స్వరూపం మినహా పార్ల మెంటు ఏ భాగాన్ని అయినా సవరించవచ్చు అని తెలిపింది. ఇదే సుప్రీం కోర్టు ఉన్నికృష్ణన్ వర్సెస్ స్టేట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (1993) కేసులో ప్రాథమిక హక్కులు, ఆదేశ సూత్రాలు పరస్పర అనుబంధం, పూరకాలు అని, దేశపాలనలో రెండూ ఆవశ్యకాలని తేల్చింది. స్టేట్ ఆఫ్ కర్ణాటక మరొ కరు ప్రభుత్వ వర్సెస్ శ్రీ రంగనాథ రెడ్డి, ఇంకొ కరు (1977) కేసులో భౌతిక వనరులంటే మొత్తం జాతీయ సంపద అనికేవలం సహజవన రులు, ప్రభుత్వ స్వాధీనం లోనివికాక భౌతిక అవ సరాలు తీర్చే అన్ని ప్రవేటు, పబ్లిక్ వనరులు అని కోర్టు చెప్పింది. అయితే సుప్రీం కోర్టు ఆచరణలో వచ్చేటప్పటికీ పలు సందర్భాల్లో జోక్యానికి విము ఖంగా ఉందని బొజ్జా తారకం తనపుస్తకం ఇన్ క్వెస్ట్ ఆఫ్ ఈక్వా లిటీ ఇండియన్ కానిస్టిట్యూ షన్ సిన్స్ ఇండిపెండెన్స్‌లో రాశారు. కానీ ఈ నాడు ఆదేశ సూత్రాలకు విరుద్ధంగా మన ఆర్థిక వ్యవస్థ దిశ, గమనాలు రెండూ భౌతికవనరు లు, సంపదల కేంద్రీకరణకు సాగుతు న్నాయి అనేది విస్ప ష్టమే దేశ జనాభాలో ఒక శాతం మందికి జాతీయ సంపదలో 40 నుంచి 42.5 శాతం



ఉండగా, అడుగున ఉన్న యాభైశాతానికి కేవలం 2.8 నుంచి 3శాతం సంపద ఉంది. పై ఐదుశాతం జనాభా జాతీయ సంపదలో 60 నుంచి 62 శాతం హస్తగతం చేసుకోగా, పై పదిశాతం చేతు ల్లో 74-77శాతం సంపద ఉంది. ఇంతేకాకుండా 1991లో ఒకరే బిలియనీర్ దేశంలో ఉండగా 2022 నాటికి 162 మంది, నేటికి 358మంది ప్రస్తుతం 358మందికి వీరి సంఖ్య పెరిగింది. వీరి దగ్గర 167 లక్షల కోట్ల రూపాయల సంపద పోగువడింది అని హురున్ ఇండియా రిచ్ లిస్ట్ 2025 పేర్కొంది. ఇది స్పెయిన్ జీడీపీ కంటే ఎక్కువ. భారత్ జీడీపీలో దాదాపు సగానికి సమానం. ఫోర్బ్స్ నివేదికను బట్టి భారత్ 205 మంది బిలియనీర్లతో అమెరికా, చైనాల తర్వాత మూడో స్థానంలో ఉందనీ, ఈ అధిక సంపన్నుల దగ్గర 941 బిలియన్ డాలర్ల సంపద ఉందని తెలుస్తోంది. ఈరకమైన సంపద కేంద్రీకరణ మన రాజ్యాంగంలో ఆదేశ సూత్రాలకు పూర్తిగా వ్యతిరేకం. అయితే కాలక్రమేణా కొన్ని ఆదేశ సూత్రాలను చట్టాల ద్వారా అమలు చేశారు. ఆదేశ సూత్రాలు చెప్పిన విద్య, పరిశుద్ధ పరిసరాలు, జీవనోపాధి ఇమిడేలా ఆర్టికల్ 21లోని ప్రాథమిక హక్కు ఆయన జీవించేహక్కు నిర్వచనాన్ని విశాలం చేశారు. హుస్సేనరా ఖతూన్ వెర్సెస్ స్టేట్ ఆఫ్ బీహార్ (1979)కేసులో ఉచిత న్యాయ సహాయం అమలుచేయదగింది అనే తీర్పువచ్చింది. అంతేకాక ప్రభుత్వం కొన్ని చర్యలు వ్యవసాయ భూములు, నగర భూములపై సీలింగ్, ఎస్టేట్ రద్దు, కొంత భూసంస్క రణలు, పౌరహక్కుల రక్షణ, వెట్టిచాకిరి రద్దు, జోగినీ దేవ దాసీ వ్యవస్థల రద్దు, ఇంటాబయటా స్త్రీలకురక్షణ, పర్యా వరణ పరిరక్షణ, అటవీ చట్టాలు, గ్రామీణ రుణ సంబంధిత చట్టాలు తెచ్చింది. ఓల్గా టెలిస్ ఇత రులు వెర్సెస్ బాంబే మున్సిపల్ కార్పొరేషన్ ఇతరులు (1985) కేసులోచట్ట విరుద్ధంగా ఉపాధి కోల్పోయిన వారు ఆర్టికల్ 21లోని ప్రాథమిక హక్కు అయిన జీవించే హక్కుకు విఘాతం కలిగిందని కోర్టుకు వెళ్ళవచ్చని చెప్పింది. సంపద కేంద్రీకరణ నిరోధానికి సంపదపై పన్ను, పారిశ్రామిక వేత్తలకునగరాల్లో అప్పనంగా భూములు ఇవ్వడం, ప్రభుత్వ సంస్థలు తెగన మ్మకుండా భూ సంస్కరణలు అమలు చేయడం, గృహవసతి కల్పన, కార్మికులకు కనీస వేతనం గ్యారంటీ, గౌరవప్రద పని పరిస్థితులు కల్పించడం, విరామ సమయంలో సాంస్క ృతిక అవకాశాల కల్పన, గ్రామాల్లో కుటీర, సహకార పరిశ్ర మల స్థాపన, పరిసరాల, వన్య ప్రాణుల సంరక్షణ, లైంగిక అసమానతల నిర్మూలన మొదలగు వాటివల్లసంపద కేంద్రీ కరణ చెడు ఫలితాలు తగ్గుతాయి. ప్రభుత్వం ఆ విధంగా చేయని పక్షంలో వాటిసాధనకు కోర్టులకు ప్రజలు వెళ్లగల గాలి. చట్టం లేని నినాదాలు శక్తి హీనమైతే, సామాజిక శక్తి లేని చట్టం మృతఅక్షరాలు లేదా న్యాయానికి ప్రమాదకర మని జస్టిస్ కృష్ణ అయ్యర్ చట్ట బద్ధపాలన నమ్మకం, ఆశ, వాగ్దానం" అనే వ్యాసంలో రాశారు రాజ్యాంగలోని సంక్షేమ రాజ్య భావనకు అనుగుణంగా మరికొన్నిఆదేశ సూత్రాలను కూడా వివిధ ఆర్టికల్స్‌లో పొందుపరచారు. వీటిలో ప్రజా సంక్షేమ పెంపుదలకు సాంఘిక వ్యవస్థ (ఆర్టికల్ 38), పౌరులకు, స్త్రీ పురుషులకుసమంగా తగు ఉపాధి హక్కు (39ఏ), సమాజ భౌతిక వనరులపై యాజమాన్యం, నియం త్రణ (39 బి), స్త్రీ పురుషులకు సమాన పనికి సమాన వేతనం (39 డి), శ్రామికులు, బాలలకు ఆరోగ్యం దెబ్బ తినకుండా, ఆర్థిక అవసరం రీత్యా తమ వయసు, బలానికి తగని పని చేయమని ఒత్తిడి చేయరాదని (39ఈ), పిల్లలు ఆరోగ్యంగా, స్వేచ్ఛగా, గౌరవప్రదంగా పెరిగే అవకాశాలు, దోపిడీకి, భౌతిక, నైతిక నిరాదరణకు గురికాకుండా రక్షణ (39 ఎఫ్), షెడ్యూల్ కులాలు, తెగల, ఇతర బలహీన తర గతులకు విద్యా, ఆరోగ్య ప్రయోజనాల పెంపు (46), ప్రజల పోషణ, జీవన ప్రమాణస్థాయి, ప్రజారోగ్య పెంపు (47) వంటి ఎంతో ప్రాధాన్యత కల ఆర్టికల్స్ ఉన్నాయి. సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్‌వి ఆర్ కృష్ణ అయ్యర్ రాజ్యాంగ విలువలను నిజంగా అంగీకరించి, సజీవ క్రియాశీలతతో సాం ఘిక వ్యవస్థను మార్చి సెక్యులర్, సోషలిస్టుగా, అగ్రరాజ్య కార్పొరేట్ మార్కెట్ కేనిబాలిజమ్‌కు లేదా మరల వలస వాదానికి ఎన్నడూ తలవగ్గని సాహసిక నవభారత నిర్మా తలైన సోదరన్యాయమూర్తులబృందం కావాలని తనవ్యాసం లోరాశారు. ఆదేశసూత్రాలు పలుసందర్భాల్లో న్యాయసమీక్ష పేరు మీద ప్రాథమిక హక్కుల పరిధిలోకి వచ్చాయి. ●



## దీపూ చంద్రదాస్ హత్యకేసు

# బంగ్లాలో ఏడుగురి అరెస్టు

**ఢాకా, డిసెంబరు 20:** ఇటీవల బంగ్లాదేశ్‌లో నెలకొన్న ఆందోళనల్లో ఇస్లాంకు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేశాడన్న ఆరోపణలతో 25 యేళ్ల దీపూ చంద్రదాస్ అనే హిందూ మతానికి చెందిన వ్యక్తిని ఆందోళనకారులు తీవ్రంగా కొట్టి చంపిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై పెద్దఎత్తున విమర్శలు వెల్లువెత్తుతుండటంపై యూనస్ ప్రభుత్వం స్పందించింది. ఈ హత్య కేసులో ఇప్పటివరకు ఏడుగురిని అరెస్టు చేసినట్లు బంగ్లాదేశ్ ప్రభుత్వ ప్రధాన సలహాదారు వెల్లడించారు. తమ ప్రభుత్వ పాలనలో మూక దాడులకు చోటు లేదని, ఈ కేసులో నిందితులకు కఠిన శిక్ష విధిస్తామని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిషన్ అల్లర్లపై దర్యాప్తు చేస్తోందన్నారు. ప్రజలంతా సంయమనం పాటించాలని, మూకహింసకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. మరోవైపు గతంలో 'విద్యార్థుల ఉద్యమం'లో కీలక పాత్ర పోషించిన ఇంక్విలాబ్ మోంచో యువ నేత షరీఫ్ ఉస్మాన్ హాదీ ఇటీవల మరణించిన విషయం తెలిసిందే. అతడి మృతదేహానికి శనివారం అంత్యక్రియలు నిర్వహించినట్లు స్థానిక మీడియా వర్గాలు వెల్లడించాయి. బంగ్లాదేశ్‌లో ఆందోళనలు కొనసాగుతోన్న నేపథ్యంలో అక్కడ నివసిస్తున్న భారతీయులు అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని ఆ దేశంలోని భారత హైకమిషన్ అక్కడి భారతీయులకు సూచించింది. బంగ్లాదేశ్ అల్లర్లలో మైనార్టీ వర్గానికి చెందిన దీపూచంద్రదాస్‌ను హత్య చేయడం చాలా విషాదకర ఘటనగా కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ పేర్కొన్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా.. నిందితులపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని ప్రశ్నించారు.

బంగ్లాదేశ్‌లో నెలకొన్న ఉద్రిక్తతలపై భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది ఆ దేశ ఆర్మీ చీఫ్ జనరల్ వాకర్-ఉజ్-జమాన్‌తో చర్చించారు. ఈ సందర్భంగా బంగ్లా ఆర్మీ చీఫ్ మాట్లాడుతూ.. తమ దేశంలోని అన్ని భారతీయ ఆస్తులు సురక్షితంగా ఉన్నాయన్నారు. దేశంలో ఉద్రిక్తతలు కొనసాగు తోన్నప్పటికీ ప్రజల భద్రతను కాపాడడానికి యూనస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# బంగ్లాదేశ్‌లో తొలిసారి పత్రికల ప్రచురణ నిలిపివేత

**ఢాకా, డిసెంబరు 20:** బంగ్లాదేశ్‌లో ఓ యువ నాయకుడి హత్యకు ప్రతీకారంగా వందలాది మంది ఆందోళనకారులు సృష్టించిన విధ్వంసం దేశ రాజధాని ఢాకాను వణికించింది. దేశంలోని రెండు ప్రతిష్ఠాత్మక దినపత్రికలైన ప్రొథొమ్ ఆలో, ది డైలీ స్టార్ కార్యాలయాలపై పెట్రోల్ బాంబులతో దాడి చేసి, నిలువునా దహనం చేశారు. ఈ భయానక పరిస్థితుల కారణంగా 27 ఏళ్ల సుదీర్ఘ చరిత్రలో తొలిసారిగా ప్రొథొమ్ ఆల్తో పత్రిక ప్రచురణను నిలిపివేసింది. స్థానిక యువజన నాయకుడు, 32 ఏళ్ల షరీఫ్ ఉస్మాన్ హాదీ తన ఎన్నికల ప్రచారానికి సిద్ధమవుతుండగా డిసెంబర్ 12న గుర్తుతెలియని దుండగులు ఆయన తలపై కాల్పులు జరిపారు. తీవ్ర గాయాలపాలైన ఆయనను మెరుగైన చికిత్స కోసం సింగపూర్‌లోని ఆసుపత్రికి తరలించగా, ఈ నెల 18న అక్కడ మృతి చెందారు. ఈ వార్త తెలియగానే ఆయన మద్దతుదారులు ఆగ్రహంతో రగిలిపోయారు. వందలాది మంది ఒక్కసారిగా ఢాకా వీధుల్లోకి వచ్చి, తమ నాయకుడి హత్యకు మీడియానే కారణమంటూ ప్రచారం చేస్తూ విధ్వంసానికి తెగబడ్డారు. ఈ దాడిపై ప్రొథొమ్ ఆలో ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ సజ్జద్ షరీఫ్ తీవ్ర ఆవేదనతో స్పందించారు. మా జర్నలిస్టులు ప్రాణభయంతో వణికిపోయారు. ఆఫీసులో పనిచేస్తున్న వారిపై రాళ్లు, పెట్రోల్ బాంబులతో దాడి చేశారు. కిటికీలు బద్దలుకొట్టి, లోపలికి ప్రవేశించేందుకు ప్రయత్నించారు. ఇది మా 27 ఏళ్ల చరిత్రలోనే అత్యంత చీకటి రాత్రి. భద్రత లేని కారణంగా, చరిత్రలో తొలిసారిగా మేము పత్రికను ప్రచురించలేకపోయాం. ఆన్‌లైన్ ఎడిషన్‌ను కూడా నిలిపివేశాం. ఇది కేవలం మా ఆఫీసుపై దాడి కాదు, బంగ్లాదేశ్ పత్రికా స్వేచ్ఛను హరించే ప్రయత్నం. ప్రభుత్వం తక్షణమే స్పందించి, ఈ అరాచకానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

## భారత్‌లో యేటా పెరుగుతున్న రొమ్ముకేన్సర్ కేసులు!



**న్యూఢిల్లీ, డిసెంబరు 20:** భారతీయ మహిళల్లో రొమ్ము క్యాన్సర్ ముప్పునకు గల నిర్దిష్ట కారణాలను భారత వైద్య పరిశోధన మండలి ఐసీఎంఆర్ శాస్త్రవేత్తలు గుర్తించారు. దేశంలో మహిళలు ఎదుర్కొంటున్న టాప్3 క్యాన్సర్లలో బ్రెస్ట్ క్యాన్సర్ ఒకటిగా ఉండగా, ఏటా దీని కేసులు 5.6 శాతం పెరుగుతున్నాయని అంచనా. ఈ నేపథ్యంలో ఐసీఎంఆర్‌నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ ఇన్ఫర్మాటిక్స్ అండ్ రీసెర్చ్ ఎన్‌సీడీఐఆర్, బెంగళూరు బృందం ఈ పరిశోధన చేపట్టింది. భారత మహిళల్లో బ్రెస్ట్ క్యాన్సర్‌కు ప్రధాన కారణాలివేనని తేల్చింది.31 వేర్వేరు అధ్యయనాలను విశ్లేషించి, సుమారు 28,000 మంది మహిళల వివరాలతో ఈ నివేదికను రూపొందించారు. ఈ అధ్యయన ఫలితాలను ఖిక్యాన్సర్ ఎపిడెమియాలజీఖి జర్నల్‌లో ప్రచురించారు. దీని ప్రకారం ఆలస్యంగా పెళ్లి చేసుకోవడం, 30 ఏళ్లు దాటిన తర్వాత తొలిసారి గర్భం దాల్చడం, 50 ఏళ్ల తర్వాత మెనోపాజ్ దశకు చేరుకోవడం, అధికంగా అబార్షన్లు కావడం, పొట్ట చుట్టూ కొవ్వు నడుముతుంటి నిష్పత్తి 85 సెం.మీ. కంటే ఎక్కువ పేరుకుపోవడం, కుటుంబంలో క్యాన్సర్ చరిత్ర ఉండటం వంటివి భారతీయ మహిళల్లో బ్రెస్ట్ క్యాన్సర్‌కు ప్రధాన కారణాలుగా ఉన్నాయని తేలింది. జీవనశైలికి సంబంధించిన అంశాల్లో సరిగా నిద్రపోకపోవడం, లైట్లు వేసుకుని నిద్రించడం, తీవ్రమైన ఒత్తిడి కూడా క్యాన్సర్ ముప్పును పెంచుతున్నట్లు కొన్ని అధ్యయనాల్లో తేలింది. అయితే, క్రమం తప్పకుండా వ్యాయామం చేసేవారిలో ఈ రిస్క్ తక్కువగా ఉన్నట్లు గమనించారు. 50 ఏళ్లు దాటిన మహిళల్లో ఈ ముప్పు మూడు రెట్లు ఎక్కువగా ఉండగా, 3550 ఏళ్ల మధ్య వయసు వారిలో 1.63 రెట్లు అధికంగా ఉందని పరిశోధకులు తెలిపారు. పాశ్చాత్య దేశాల్లో 50 ఏళ్లు దాటిన మహిళల్లోనే బ్రెస్ట్ క్యాన్సర్ ఎక్కువగా కనిపిస్తుండగా, భారతదేశంలో మాత్రం 4050 ఏళ్ల మధ్య వయసున్న మహిళల్లోనే దీని ప్రాబల్యం అధికంగా ఉంది. జన్యుపరమైన అంశాలు, జీవనశైలి మార్పులే ఇందుకు కారణమై ఉండవచ్చని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో భారతీయ మహిళలు 40 ఏళ్ల వయసు నుంచే బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవడం ఎంతో అవసరమని వారు సూచించారు. క్యాన్సర్ నివారణ, ముందస్తు గుర్తింపు వ్యూహాలను మరింత పక్కాగా రూపొందించడానికి దేశంలో పెద్ద ఎత్తున పరిశోధనలు జరగాల్సి ఉందని ఈ అధ్యయనం నొక్కి చెప్పింది.

## మలయాళ దర్శకుడు, నటుడు శ్రీనివాసన్ కన్నుమూత



**తిరువనంతపురం, డిసెంబరు 20:** ప్రముఖ మలయాళ నటుడు, రచయిత, దర్శకుడు శ్రీనివాసన్ కన్నుమూశారు. ఆయన వయసు 69 సంవత్సరాలు. గత కొంతకాలంగా గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ఆయన త్రిపుణితురలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. శ్రీనివాసన్‌కు భార్య విమల, ఇద్దరు కుమారులు వినీత్ శ్రీనివాసన్, ధ్యాన్ శ్రీనివాసన్ ఉన్నారు. వీరిద్దరూ మలయాళ చిత్ర పరిశ్రమలో నటులుగా, దర్శకులుగా రాణిస్తుండటం గమనార్హం. శ్రీనివాసన్ సినీ ప్రస్థానం ఐదు దశాబ్దాలకు పైగా కొనసాగింది. తన కెరీర్ లో ఆయన 225కి పైగా చిత్రాల్లో నటించారు.

తనదైన ప్రత్యేక నటన, సామాజిక అంశాలపై వ్యంగ్యాస్త్రాలు సంధించే హాస్యంతో మలయాళ సినిమాపై చెరగని ముద్ర వేశారు. నటుడిగానే కాకుండా రచయితగా, దర్శకుడిగానూ ఆయన పరిశ్రమకు ఎనలేని సేవ చేశారు. ఆయన కలం నుంచి సందేశం , నడోడికాట్టు , తలయానమంత్రం వంటి ఎన్నో అద్భుతమైన కథలు జాలువారాయి.

# ఉపాధి హామీపై కేంద్రం బుల్డోజర్

**- మహాత్మాగాంధీ పేరు తొలగింపు దుర్మార్గం - కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ ఆగ్రహం - నల్లచట్టంపై పోరాటానికి సిద్ధమని ప్రకటన**



**న్యూఢిల్లీ, డిసెంబరు 20:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ నేతృత్వంలో ఎన్‌డిఎ ప్రభుత్వంపై కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ తీవ్రస్థాయిలో ఆరోపణలు గుప్పించారు. ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ఓ పద్ధతి ప్రకారం బుల్డోజర్ చేసిందని మండిపడ్డారు. వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ జీవికా మిషన్ (గ్రామీణ్) (విబి జి రామ్ జి)బిల్లు 2025 ద్వారా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎ)ను బలహీనపరిచిందన్నారు. గ్రామీణ పేదలు, రైతులు, భూమిలేని కార్మికుల హక్కులను దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. దీనిని గ్రామీణ జీవనోపాధిపై దాడిగా సోనియా అభివర్ణించారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియాలో ఒక వీడియో సందేశాన్ని విడుదల చేశారు. ఇటీవల ముగిసిన పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో విబి జి రామ్ జి బిల్లు 2025ను ఆమోదించిన నేపథ్యంలో సోనియా వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. మహాత్మా గాంధీ పేరును ఉద్దేశపూర్వకంగానే కేంద్రం తొలగించిందని, ఉపాధి హామీ పథకం రూపు రేఖలను కుట్రపూరితకంగా మార్చేసిందని తప్పు పట్టారు. ఎలాంటి సంప్రదింపులు లేకుండా, భాగస్వాములతో సంప్రదింపులు జరపకుండా, విపక్షాలను పరిగణనలోకి తీసుకోకుండా కేంద్రం ఈ మార్పులు తీసుకువచ్చిందని అన్నారు. దాదాపు రెండు దశాబ్దాల క్రితం మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ హయాంలో ఈ చట్టాన్ని తీసుకొచ్చిన విషయాన్ని సోనియా గుర్తుచేశారు. ఇది కోట్లాది గ్రామీణ కుటుంబాలకు, ముఖ్యంగా అణగారిన వర్గాలకు జీవనోపాధి భద్రత కల్పించిన ఒక విప్లవాత్మక అడుగు అని ఆమె పేర్కొన్నారు. ఈ పథకంతో పేదల ఉపాధికి చట్టపరమైన హక్కు కలిగింది. తద్వారా గ్రామీణ పంచాయతీలు బలపడడానికి దోహదపడింది. ఎంజిఎన్‌ఆర్ ఇజిఎతో మహాత్మాగాంధీ కలస సాకారానికి పటిష్టమైన అడుగు వేశామని సోనియాగాంధీ చెప్పారు. కరోనా మహమ్మారి సమయంలో ఈ పథకం పేదలకు జీవనాధారంగా నిలిచిందని తెలిపారు. అయితే, గత 11 ఏళ్లుగా మోడీ ప్రభుత్వం ఈ పథకాన్ని నీరుగార్చేందుకు అనేక ప్రయత్నాలు చేసిందని సోనియా ఆరోపించారు. ప్రతిపక్షాలతో సంప్రదింపులు జరపకుండా, ఏకపక్షంగా ఉపాధి హామీ పథకం స్వరూపాన్నే మార్చేశారని, చివరకు మహాత్మా గాంధీ పేరును కూడా తొలగించారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరికి, ఎక్కడ, ఎంత పని ఇవ్వాలనే నిర్ణయాలను క్షేత్రస్థాయి వాస్తవాలకు దూరంగా ఢిల్లీ నుంచి తీసుకుంటున్నారని విమర్శించారు. "20 ఏళ్ల క్రితం ఈ చట్టం కోసం నేను పోరాడాను. ఇప్పుడు ఈ నల్ల చట్టానికి వ్యతి రేకంగా పోరాడేందుకు కూడా నేను కట్టుబడి ఉన్నాను" అని సోనియా ఉద్ఘాటించారు. నల్ల చట్టానికి వ్యతిరేకంగా పోరాడేందుకు దేశ వ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది పార్టీ కార్య కర్తలు సిద్ధంగా ఉన్నారని సోనియాగాంధీ తెలిపారు.

## రూ.3 కోట్ల బీమా సొమ్ముకోసం తండ్రిని చంపిన కన్నకొడుకులు!



**తిరువళ్లూరు, డిసెంబరు 20:** తమిళనాడులో ఓ దారుణ ఘటన వెలుగుచూసింది. కన్న తండ్రిని అత్యంత కిరాతకంగా హత్య చేయించి, అది ప్రమాదవశాత్తు పాము కాటుతో జరిగినట్టుగా చిత్రీకరించారు ఇద్దరు కుమారులు. రూ.3 కోట్ల బీమా సొమ్ము కోసమే వారు ఈ దారుణానికి ఒడిగట్టారని తెలుస్తోంది. బీమా క్లెయిమ్ ప్రక్రియలో అధికారులకు వచ్చిన అనుమానంతో ఈ హత్య వెనుక ఉన్న కుట్ర బయటపడింది. తిరువళ్లూరు జిల్లాకు చెందిన గణేశన్ (56) స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ల్యాబ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. అక్టోబర్‌లో ఆయన పాము కాటుతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు పోలీసులకు తెలిపారు. అంత్యక్రియలు పూర్తయ్యాక, గణేశన్ పేరు మీద ఉన్న రూ.3 కోట్ల బీమా కోసం ఆయన ఇద్దరు కుమారులు బీమా సంస్థను సంప్రదించారు. గణేశన్ పేరు మీద అధిక మొత్తంలో పలు బీమా పాలసీలు ఉండటం, క్లెయిమ్ కోసం వచ్చిన కుమారుల ప్రవర్తనపై అనుమానం రావడంతో బీమా సంస్థ అధికారులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. కేసును లోతుగా దర్యాప్తు చేసిన పోలీసులకు విస్తుపోయే నిజాలు తెలిశాయి. బీమా డబ్బు కోసమే కొడుకులు పథకం ప్రకారం తండ్రిని హత్య చేయించారని తేలింది. హత్యకు వారం రోజుల ముందు కూడా ఓసారి ప్రయత్నించి విఫలమయ్యారని నిందితులు అంగీకరించారు. ఆ తర్వాత అత్యంత విషపూరితమైన పామును తీసుకొచ్చి, నిద్రిస్తున్న తండ్రి మెడపై కాటు వేయించారు. అది ప్రమాదమని నమ్మించేందుకు పామును అక్కడే చంపేశారు. ఉద్దేశపూర్వకంగానే ఆసుపత్రికి తరలించడంలో ఆలస్యం చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసులో ఇద్దరు కుమారులతో పాటు వారికి సహకరించిన మరో ఆరుగురిని అరెస్టు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## బాద్‌షా తనయుడికి తొలి బెస్ట్ డెబ్యూ డైరెక్టర్ అవార్డు



**న్యూఢిల్లీ, డిసెంబరు 20:** బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్ తనయుడు ఆర్యన్ ఖాన్ దర్శకుడిగా తన తొలి అవార్డును అందుకున్నారు. ఢిల్లీలో జరిగిన ఇండియన్ ఆఫ్ ది ఇయర్ కార్యక్రమంలో బెస్ట్ డెబ్యూ డైరెక్టర్ ఆఫ్ ది ఇయర్ అవార్డును ఆయన స్వీకరించారు. అనంతరం ఆయన తన అవార్డును తల్లి గౌరీ ఖాన్‌కు అంకితం ఇస్తున్నట్లు ప్రకటించి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆర్యన్ ఖాన్ మాట్లాడుతూ, తొలిసారి దర్శకత్వం వహించిన నన్ను నమ్మిన నెట్‌ఫ్లిక్స్‌కు, నటీనటులకు, సిబ్బందికి ధన్యవాదాలు. ఇది నా మొదటి అవార్డు. మా నాన్నలాగే నాకూ అవార్డులంటే చాలా ఇష్టం. కానీ ఈ అవార్డు ఆయన కోసం కాదు, మా అమ్మ కోసం. ఎందుకంటే, త్వరగా పడుకోవాలని, ఇతరులను ఎగతాళి చేయొద్దని, అసభ్య పదజాలం వాడొద్దని అమ్మ ఎప్పుడూ చెబుతుంది. సరిగ్గా నేను చేసిన ఆ పనులకే ఈ రోజు నాకు ఈ అవార్డు వచ్చింది. మా అమ్మను సంతోషపెట్టినందుకు థ్యాంక్స్. ఈ రోజు ఇంటికి వెళ్లాక నాకు తిట్లు తక్కువ పడతాయని ఆశిస్తున్నానని చమత్కరించారు. ఇదే కార్యక్రమంలో ఆర్యన్ అమ్మమ్మ సవితా చిబ్బర్ మనవడి విజయాన్ని చూసి భావోద్వేగానికి గురయ్యారు. నాకు చాలా సంతోషంగా ఉంది. నా ఆశీస్సులు వాడికి ఎప్పుడూ ఉంటాయి. దేశమంతా నా మనవడి ప్రతిభను గుర్తించడం గర్వంగా ఉందని ఆమె ఆనందంతో అన్నారు. నానమ్మ మాటలకు స్పందించిన ఆర్యన్, తన తదుపరి అవార్డు కచ్చితంగా ఆమెకే అంకితం ఇస్తానని మాటిచ్చారు. ఆ తర్వాత వేదిక దిగివచ్చి నానమ్మను ఆలింగనం చేసుకోవడం అక్కడున్న వారిని కదిలించింది. ఆర్యన్ ఖాన్, నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలైన ది బాడ్స్ ఆఫ్ బాలీవుడ్ వెబ్ సిరీస్‌కు దర్శకత్వం వహించిన సంగతి తెలిసిందే. లక్ష్య, బాబీ డియోల్, సహెర్ బంబా ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సిరీస్‌కు ఆయనే క్రియేటర్, రైటర్, షోరన్నర్‌గా వ్యవహరించారు.

## ఎక్స్‌ప్రెస్ రైలు ఢీకొని 8 ఏనుగులు మృతి

**గువాహతి, డిసెంబరు 20:** అస్సాంలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. హోజాయ్ జిల్లాలో ఈరోజు తెల్లవారుజామున సైరంగ్‌న్యూఢిల్లీ రాజధాని ఎక్స్‌ప్రెస్ రైలు ఏనుగుల గుంపును ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో 8 ఏనుగులు అక్కడికక్కడే మృతి చెందగా, ఒక ఏనుగు పిల్లను అటవీ అధికారులు రక్షించారు. ప్రమాద తీవ్రతకు రైలు ఇంజన్‌తో పాటు ఐదు బోగీలు పట్టాలు తప్పాయి, శనివారం తెల్లవారుజామున 2:17 గంటల ప్రాంతంలో మిజోరాంలోని సైరంగ్ నుంచి ఢిల్లీ వెళుతున్న రాజధాని ఎక్స్‌ప్రెస్ ఈ ప్రమాదానికి గురైంది. గువాహటికి సుమారు 126 కిలోమీటర్ల దూరంలో ఈ ఘటన జరిగింది.

ప్రయాణికులకు ఎలాంటి గాయాలు కాలేదని, అందరూ సురక్షితంగా ఉన్నారని రైల్వే అధికారులు స్పష్టం చేశారు. ప్రమాద వార్త తెలియగానే సహాయక బృందాలు, అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

## తమిళనాడులో 97.37 లక్షలు, గుజరాత్‌లో 73.73 లక్షల ఓట్లు తొలగింపు

**సర్ ముగిసాక ఇసి ప్రకటన**

**న్యూఢిల్లీ, డిసెంబరు 20:** దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాలో ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియలో భాగంగా పలు రాష్ట్రాల్లో భారీ సంఖ్యలో ఓట్లు తొలగింపునకు గురయ్యాయి. తమిళనాడు, గుజరాత్ రాష్ట్రాలకు సంబంధించిన ముసాయిదా ఓటర్ల జాబితాను ఈసీ విడుదల చేసింది. ఒక్క తమిళనాడులోనే సుమారు 97.37 లక్షల ఓట్లను జాబితా నుంచి తొలగించినట్లు అధికారులు ప్రకటించారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి అర్చనా పట్నాయక్ తెలిపిన వివరాల ప్రకారం ఈ తొలగింపుల తర్వాత తమిళనాడులో మొత్తం ఓటర్ల సంఖ్య 6.41 కోట్ల నుంచి 5.43 కోట్లకు తగ్గింది. తొలగించిన వారిలో 26.94 లక్షల మంది మరణించగా, 66.44 లక్షల మంది శాశ్వతంగా వేరే ప్రాంతాలకు వలస వెళ్లారని, మరో 3.39 లక్షల డూప్లికేట్ ఓట్లు ఉన్నాయని ఆమె వివరించారు. ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ ప్రాతినిధ్యం వహిస్తున్న కొలత్తూర్ నియోజకవర్గంలో 1.03 లక్షల ఓట్లు, ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ నియోజకవర్గంలో 89 వేల ఓట్లు తగ్గడం గమనార్హం. రాజధాని చెన్నైలో అత్యధికంగా 14.25 లక్షల ఓట్లు, కోయంబత్తూరు జిల్లాలో 6.5 లక్షల ఓట్లను జాబితా నుంచి తొలగించారు. ఇదే తరహాలో గుజరాత్‌లో 73.73 లక్షల ఓట్లను, ఇటీవల పశ్చిమ బెంగాల్‌లో 58 లక్షల ఓట్లను ఈసీ తొలగించింది. గుజరాత్‌లో ఓటర్ల సంఖ్య 5.08 కోట్ల నుంచి 4.34 కోట్లకు పడిపోయింది. కాగా, ఈ ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు, మార్పులు చేర్పుల కోసం జనవరి 18 వరకు అవకాశం కల్పించారు. ఓటర్లు తమ పేరు జాబితాలో ఉందో లేదో ఈసీ వెబ్‌సైట్‌లో సరిచూసుకోవాలి.

## రష్యా అధినేత పుతిన్ ముందే.. ప్రియురాలికి ప్రపోజ్ చేసిన జర్నలిస్టు



**మాస్కో, డిసెంబరు 20:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ విలేకరుల సమావేశంలో ఓ ఆసక్తికర సంఘటన చోటుచేసుకుంది. పుతిన్ ముందే ఓ యువ జర్నలిస్టు.. తన ప్రియురాలికి ప్రపోజ్ చేశాడు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. అసలేం జరిగిందంటే.. విలేకరుల సమావేశంలో పాల్గొన్న పుతిన్‌ను రిపోర్టర్లు పలు ప్రశ్నలు అడగ్గా.. అధ్యక్షుడు బదులిస్తూ వచ్చారు. ఈ క్రమంలో కిరిల్ బజానోవ్ అనే 23 యేళ్ల యువ జర్నలిస్టు వంతు వచ్చింది. అతడు 'నేను పెళ్లి చేసుకోవాలనుకుంటున్నాను' అని ప్లకార్డును పట్టుకొని.. పుతిన్ ముందే తన ప్రియురాలికి ప్రపోజ్ చేశాడు. దీంతో అక్కడున్న వారంతా ఒక్కసారిగా నవ్వులు చిందించారు. కిరిల్ మాట్లాడుతూ.. 'నా స్నేహితురాలు దీన్ని చూస్తోంది. ఓల్గా నువ్వు నన్ను పెళ్లి చేసుకుంటావా? ప్లీజ్ నన్ను పెళ్లి చేసుకో.. నేను నీకు ప్రపోజ్ చేస్తున్నా' అని పేర్కొన్నాడు. వెంటనే ఆ ప్రాంగణంలోని వారంతా చప్పట్లు కొట్టారు. అనంతరం అతడు పుతిన్‌తో మాట్లాడుతూ.. రష్యాలో జీవన వ్యయం పెరగడంపై ఆందోళన వ్యక్తం చేశాడు. తాను, తన స్నేహితురాలు ఎనిమిదేళ్లుగా కలిసి ఉంటున్నామని అయితే, విస్తృత ఆర్థిక ఒత్తిళ్ల కారణంగా పెళ్లి చేసుకునేందుకు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఇక, సమావేశం కొనసాగుతుండగా.. ప్రోగ్రామ్ హోస్ట్ కీలక ప్రకటన చేశారు. జర్నలిస్టు కిరిల్ బజానోవ్ ప్రపోజల్‌ను అతడి స్నేహితురాలు అంగీకరించినట్లు తెలిపారు.

దీంతో పుతిన్‌తో సహా అక్కడున్న వారంతా ఆనందం వ్యక్తం చేస్తూ చప్పట్లు కొట్టారు. తన వివాహ వేడుకకు హాజరుకావాలని కిరిల్ పుతిన్‌ను ఆహ్వానించారు.

ఈ ఆహ్వానంపై అధ్యక్షుడి నుంచి ఎలాంటి స్పందన లేదు. అయితే, కిరిల్‌కు ఆర్థికసాయం ప్రకటించారు. 'కిరిల్ యువ కుటుంబాల ఆర్థిక పరిస్థితుల గురించి ఆందోళన వ్యక్తం చేశాడు. అది నిజమే. ఇప్పుడు మనం విరాళాలతో అతడి పెళ్లికి కావాల్సిన డబ్బును సేకరించాలి' అని అన్నారు.

## సంక్షిప్తంగా..

### అగ్నివీరులకు బిఎస్‌ఎఫ్ నియామకాల్లో రిజర్వేషన్ కోటా పెంపు



**న్యూఢిల్లీ, డిసెంబరు 20:** అగ్నివీరులకు కేంద్రం శుభవార్త చెప్పింది. సరిహద్దు భద్రతా దళం నియామకాల్లో అగ్నివీరులకు సంబంధించిన నిబంధనలను సవరిస్తూ కేంద్ర హోంమంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. బిఎస్‌ఎఫ్ కానిస్టేబుళ్ల నియామకాల్లో ఇప్పటివరకు 10 శాతంగా ఉన్న అగ్నివీరుల రిజర్వేషన్ కోటాను 50 శాతానికి పెంచినట్లు పేర్కొంది. మొదటి దశలో మాజీ అగ్నివీరులకు కేటాయించిన 50 శాతం ఖాళీలకు, రెండో దశలో మాజీ అగ్నివీరులు కాకుండా మిగిలిన (పది శాతం మాజీ సైనికులతో సహా) ఖాళీలకు నియామకాలు నిర్వహిస్తామని నోటిఫికేషన్‌లో స్పష్టం చేసింది. మొదటి దశలో ఒక నిర్దిష్ట విభాగంలో మాజీ అగ్నివీరులతో కాకుండా స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ద్వారా నియామకాలు చేపట్టనున్నట్లు తెలిపింది.

### యువకుడి కారుణ్యమరణంపై సుప్రీంకోర్టు అంతర్మథనం



**న్యూఢిల్లీ, డిసెంబరు 20:** పదమూడేళ్లుగా జీవచ్ఛవంలా మారిన యువకుడు హరీశ్ రాణాకు లైఫ్ సపోర్ట్ ను ఉపసంహరించి, కారుణ్య మరణం (పాసివ్ యుథునేషియా) ప్రసాదించే విషయంపై సుప్రీంకోర్టు తుది నిర్ణయం తీసుకోనుంది. ఈ కేసులో న్యాయపరమైన, నైతికపరమైన ఎన్నో ప్రశ్నలు తలెత్తుతున్న నేపథ్యంలో జనవరి 13న హరీశ్ తల్లిదండ్రుల వాదనలు విన్న తర్వాత కీలక తీర్పు వెలువరించనుంది. జస్టిస్ జేబీ పార్థీవాలా, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం ఈ కేసును విచారించింది. ఇక దీనిపై ఒక నిర్ణయం తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైందని వ్యాఖ్యానించింది. హరీశ్‌ను పరీక్షించిన ఢిల్లీ ఎయిమ్స్ సెకండరీ మెడికల్ బోర్డు ఇచ్చిన నివేదికను అధ్యయనం చేయాలని న్యాయవాదులను ఆదేశించింది. ఆ నివేదిక చాలా బాధాకరం. మాకు ఇదొక పెద్ద సవాలు.

### తోషాఖానకేసులో ఇమ్రాన్ దంపతులకు 17 యేళ్లచొప్పున జైలుశిక్ష

**ఇస్లామాబాద్, డిసెంబరు 20:** పాకిస్థాన్ మాజీ ప్రధాని, పాకిస్థాన్ తెహ్రీక్ఇఇన్సాఫ్ వ్యవస్థాపకుడు ఇమ్రాన్ ఖాన్‌కు మరో భారీ షాక్ తగిలింది. తోషాఖానా2 అవినీతి కేసులో ఇమ్రాన్ ఖాన్‌తో పాటు ఆయన భార్య బుష్రా బీబీకి ప్రత్యేక కోర్టు 17 ఏళ్ల చొప్పున జైలుశిక్ష విధించింది. ప్రస్తుతం ఇమ్రాన్ ఖాన్ ఉన్న రావల్పిండిలోని అడియాలా జైలులోనే విచారణ జరిపిన న్యాయస్థానం ఈ తీర్పును వెలువరించింది. 2021 మే నెలలో సౌదీ అరేబియా పర్యటన సందర్భంగా సౌదీ యువ రాజు ఇమ్రాన్ దంపతులకు ఖరీదైన బల్గరి నగల సెట్‌ను బహుమతిగా ఇచ్చారు.

ప్రభుత్వ ఖజానాకు (తోషఖానా) చేరిన ఈ బహుమతిని, నిబంధనలకు విరుద్ధంగా చాలా తక్కువ ధరకు కొనుగోలు చేశారనేది వీరిపై ఉన్న ప్రధాన ఆరోపణ.

ఈ కేసును విచారించిన ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి షారుఖ్ అర్జుమండ్ ఈ తీర్పును ప్రకటించారు.

### మోసాల కట్టడికి సింగపూర్‌లో కొరడాదెబ్బల శిక్షలు

**సింగపూర్‌సిటీ, డిసెంబరు 20:** పెరుగుతున్న సైబర్ మోసాలను అరికట్టేందుకు సింగపూర్ ప్రభుత్వం చట్టంలో కీలక మార్పులు చేసింది. దీని ప్రకారం, మోసాలకు పాల్పడిన వారికి శిక్షగా కొరడా దెబ్బలు విధించనుంది. ఈ శిక్ష ఈనెల30వ తేదీ నుంచి అమలులోకి రానున్నట్లు సింగపూర్ ప్రభుత్వం వెల్లడించింది. గత నెలలో పార్లమెంటు ఈ మార్పులను ఆమోదించింది. దేశంలో మోసపూరిత కార్యకలాపాలు పెరుగుతున్న నేపథ్యంలో వీటిని అరికట్టడానికి నిబంధనల్లో మార్పులు చేసినట్లు సింగపూర్ హోంమంత్రిత్వ శాఖ వెల్లడించింది. స్కామర్లు, వారిని నియమించుకునేవారు, ఆయా ముఠాల్లో ఉన్న వ్యక్తులకు కొరడా దెబ్బల శిక్షను విధించనున్నట్లు తెలిపింది.

### సిరియాలో ఐసిస్ స్థావరాలపై అమెరికా భీకర దాడులు



బీరూట్, డిసెంబరు 20: సిరియాలోని ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా అమెరికా సైన్యం భారీ ఎత్తున ప్రతీకార దాడులు నిర్వహించింది. శనివారం తెల్లవారుజామున అమెరికా సెంట్రల్ కమాండ్ నేతృత్వంలో జరిగిన ఈ వైమానిక దాడులు ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేశాయి. సిరియాలోని ఎడారి ప్రాంతాల్లో ఉన్న ఐసిస్ శిక్షణ కేంద్రాలు, ఆయుధ గిడ్డంగులు మరియు కమ్యూనికేషన్ కేంద్రాలపై అమెరికా యుద్ధ విమానాలు విరుచుకుపడ్డాయి. ఆపరేషన్ హాక్ఐ పేరుతో ఎయిర్ ఫోర్స్ చేపట్టిన ఈ దాడుల్లో పెద్ద సంఖ్యలో ఉగ్రవాదులు మరణించినట్లు సమాచారం. అమెరికా సైనికులు, మిత్రదేశాల దళాలపై ఐసిస్ జరిపిన దాడులకు సమాధానంగానే ఈ భారీ ఆపరేషన్ చేపట్టినట్లు అమెరికా రక్షణ శాఖ(పెంటగాన్) స్పష్టం చేసింది. ఐసిస్ ఉగ్రవాదులు పుంజుకోకుండా వారి సామర్థ్యాన్ని దెబ్బతీయడమే ఉద్దేశం.

# జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాన్ని విజయవంతం చేయాలి



### ప్రతి జిల్లాలో వలంటీర్ల బృందాలను ఏర్పాటు చేయాలి

### నెలాఖరులోపు ప్రతి జిల్లాలో రోడ్డు భద్రతా కమిటీల సమావేశం తప్పనిసరి

### కలెక్టర్లతో నిర్వహించిన విడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, డిసెంబరు 20, ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదాలను పూర్తిగా తగ్గించి మరణాల రేటును నివారించడమే లక్ష్యంగా జనవరి మాసంలో జరిగే జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను విజయవంతం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో తీసుకోవాల్సిన కార్యాచరణపై శనివారం సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే.రామకృష్ణారావు, స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్ ఇలాంబర్తితో కలిసి మంత్రి జిల్లా కలెక్టర్లతో విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గత సంవత్సరం తెలంగాణలో 25,934 రోడ్డు ప్రమాదాలు జరగగా వాటిలో 7949 మరణాలు జరిగాయన్నారు. ప్రమాదాలకు ప్రధాన కారణం రోడ్డు నిబంధనలు ఉల్లంఘించి రాష్ డ్రైవింగ్, డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే జరిగినట్లు గుర్తించామని ప్రమాదాలను నివారించడానికి రోడ్డు నిబంధనల విషయంలో కఠినంగా వ్యవహరిస్తూ రోడ్డు నిబంధనలపై ప్రజలకు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలపై అవగాహన కల్పించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. రోడ్డు సేఫ్టీపై ప్రతి జిల్లాలోని రోడ్ సేఫ్టీ కమిటీలు ఈ నెలాఖరు లోపు సమావేశాన్ని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ లకు సూచించారు. రవాణా శాఖ, ఆర్టీసీ, విద్యా శాఖ అధికారులు, పోలీస్, ట్రాఫిక్ విభాగాల అధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు. ప్రతి జిల్లాలో రోడ్ భద్రతా ఫోర్స్ వాలంటీర్ బృందాలను ఏర్పాటు చేసి అన్ని గ్రామాల్లో ,పాఠశాలల్లో అధికారులతో కలిసి ఈ టీం అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ బృందాలకు జనవరి 26న ప్రశంస పత్రాలతో సత్కరించారు. కొత్త వాహనాలు రిజిస్ట్రేషన్ చేసుకునేవారికి ,డ్రైవింగ్ లైసెన్స్ పొందిన ప్రతివారికి రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించడం జరుగుతుంది. స్క్రాపింగ్ పాలసీ ద్వారా ఫిట్నెస్ లేని వాహనాలను తొలగించడం జరుగుతుందన్నారు. ప్రమాదాలు జాతీయ రహదారుల పైనే అధికంగా అవుతుండడంతో రాత్రి వేళ వాహనాల పార్కింగ్, వాహనాల బ్రేక్ డౌన్ సమయంలో రేడియం రిఫ్లెక్టర్లు ఉండేలా చూసుకోవాలని, వాహనదారుల్లో క్రమశిక్షణ పెంచడానికి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రధాన రహదారుల్లో ప్రధాన నగరాల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ చేసి నిబంధలను ఉల్లగించే వారికి చలానాలు, వాహనదారులు హెల్మెట్ లు ధరించేలా చేయడం ,సీటు బెల్ట్ పెట్టుకునే విధంగా చేయడం , ట్రిపుల్ రైడింగ్,మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపేవారిపై చర్యలు తీసుకోవడం చేయడం వల్ల ప్రమాదాలు తగ్గించవచ్చు.. రోడ్డు ప్రమాదానికి గురైన బాధితులకు గోల్డెన్ అవర్ లో చికిత్స అందించే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన క్యాష్లెస్ ట్రీట్మెంట్ సమర్థవంతంగా అమలు చేస్తుంది దీని ద్వారా బాధితుడికి ఏడు రోజుల్లో లక్షా 50 వేల వరకు ఉచితంగా అందజేయబడును. రోడ్డు ప్రమాద బాధితులను తక్షణ సహాయం అందించిన వాహనదారులను ప్రోత్స హించడానికి రహవీర్ గుడ్ సమర్థన్ స్కీమ్ ద్వారా 25 వేల్ క్యాష్ అవార్డుతో అందించే పథకం రాష్ట్రంలో త్వరలోనే ప్రారంభం కానుందని తెలిపారు. రోడ్డు కూడళ్లలో సంకేతాలను ఏర్పాటు చేయాలి.రోడ్డు భద్రత మాసోత్సవం కార్యక్రమంలో మంత్రులు , ఎమ్మెల్యేలు , ఎమ్మెల్సీలు, ఐఏఎస్ లు, ఐపిఎస్‌లు, ఆర్టీఏ మెంబర్లు, నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు వార్డు సభ్యులు అవగాహన కార్యక్రమంలో పాల్గొనేలా రవాణా శాఖ, పోలీస్, ఆర్టీసీ, ఇతర విభాగాల అధికారులు సమన్వయం చేసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు.



స్వర్ణోత్సవాలను ప్రారంభిస్తున్న డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క తదితరులు

## సామాజిక అసమానతలు రూపుమాపే ఆయుధం విద్య

### డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

### అట్టహాసంగా అల్వాల్ లయోలా అకాడమీ స్వర్ణోత్సవాలు

**హైదరాబాద్ (అల్వాల్), డిసెంబరు 20, ప్రభాతవార్త:** మానవతా విలువలతో కూడిన ఉన్నత శ్రేణి విద్యను అందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. విద్య ద్వారానే సామాజిక అసమానతలు తొలుగుతాయనే విశ్వాసంతో ఉన్నామని స్పష్టం చేశారు. శనివారం అల్వాల్ లయోలా అకాడమి స్వర్ణోత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఐదు దశాబ్దాలుగా విద్యా వ్యవస్థకు లయోలా పునాదిలా నిలిచిందని కొనియాడారు. పంచాయతీరాజ్, రూరల్ డవలప్ మెంట్ శాఖ మంత్రి సీతక్క, ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు, మాజీ ఎమ్మెల్యేలు మైనంపల్లి హనుమంతరావు, జలగం వెంకటరావుతో ఇతర ప్రముఖులు ఉత్సవాలులో పాలు పంచుకున్నారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వంద ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ఏర్పాటులో భాగంగా పలు ప్రాంతాలులు నిర్మాణాలు ప్రారంభమయ్యాయని తెలిపారు. గ్రామ స్థాయి నుంచి విద్యా ప్రమాణాలను మెరుగు పరచడం ద్వారా సాంకేతిక పరమైన ఉన్నత శ్రేణి విద్యార్థులు బయటకి వస్తారని నమ్ముతున్నామని పేర్కొన్నారు. భారత్ ఫీచర్ సిటీలో స్కిల్ విశ్వవిద్యాలయం రూపొందుతోందన్నారు. వంద ఐటిఐలను ఉన్నత శ్రేణి టెక్నాలజీ సెంటర్లుగా మారుస్తున్నామని తెలిపారు. తాకట్టు లేకుండా విద్యా రుణాలను ప్రోత్సహించడం, సామాజిక గృహాలను విస్తరించడం, కిసాన్ క్రెడిట్ కార్డులను బలోపేతం చేయడం వంటి చర్యలు ద్వారా సామాజిక చైతన్యం స్పష్టంగా కనపడిందన్నారు. లయోలా అకాడమి రాష్ట్ర వ్యాప్తంగా విద్యను గ్రామ స్థాయి వరకు తీసుకుని వెళ్ళాలని భట్టి విక్రమార్క కోరారు. పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఏర్పాటు కానున్న కార్పొరేటర్ తరహా పాఠశాలలకు లయోలా కళాశాల సేవలు అందించాలని కోరారు.



## శంషాబాద్ నుంచి హెలికాప్టర్‌లో గుల్బర్గాకు వెళ్లిన మల్లికార్జునఖర్గే

**హైదరాబాద్, డిసెంబరు 20,ప్రభాతవార్త:** ఎఐసిసిఅధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే శనివారం శంషాబాద్ నుంచి హెలికాప్టర్‌లో గుల్బర్గాకు వెళ్లారు. ఎఐసిసి అధ్యక్షుడికి హైదరాబాద్ శంషాబాద్ విమానాశ్రయంలో టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్ మంత్రి శ్రీధర్‌బాబు ఘనస్వాగతం పలికారు. వీళ్లిద్దరి వెంట ప్రోటోకాల్ చైర్మన్ హర్కర వేణుగోపాల్ కూడా ఉన్నారు.

## ఉపాధి పథకం ఎత్తివేతకు బిజెపి కుట్రలు

### పిసిసి కమ్యూనికేషన్ చైర్మన్ సామ రామ్మోహన్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 20, ప్రభాతవార్త:** గ్రామీణ ఉపాధిహామి పథకంకు మహాత్మాగాంధీ పేరు తొలగించడమే కాదు రాబోయేరోజుల్లో ఈ పథకం రద్దుచేయడానికి కేంద్రంలని బిజెపి పాలకులు కుట్రపన్నుతోందని టిపిసిసి కమ్యూనికేషన్ చైర్మన్ సామ రాంమోహన్‌రెడ్డి ఆరోపించారు. గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ హిందువులపై బిజెపి కుట్ర చేస్తోందనీ, భగవద్గీతను నమ్మే గాంధీ పై మోడీ, అమిత్‌షా వంటి నేతలకు ఇంత కక్ష ఎందుకో? అని ప్రశ్నించారు. రామరాజ్యం కోసం కలలుగన్న గాంధీని హత్య చేసింది ఆరెస్సెస్ అని ఆయన గుర్తుచేసుకొన్నారు. రాముడి పేరుతో హిందువులపై బిజెపి నేతలు హైడ్రోజన్ బాంబు వేస్తున్నారని ఆవేదన చెందారు. ఉపాధి హామీ పథకంలో పని చేసే వారందరూ హిందువులేనాటి బ్రిటిషర్లు, నేటి బిజెపి నేతలు తప్పా అన్నారు. ప్రపంచంలో అందరూ గాంధీని కీర్తిస్తారురామరాజ్యం గ్రామ స్వరాజ్యమే మహాత్ముడి సిద్ధాంతం అలాంటి జాతిపిత హత్య చేసినప్పుడు ఛాతీలో బుల్లెట్లు తగిలినా హేరామ్ అంటూనే నేలకొరిగారని చరిత్రను విప్పిచెప్పారు. తెలంగాణలో ఉపాధి హామీ కోసం 53 లక్షల మందిజాబ్ కార్డు హోల్డర్లు ఉన్నారనీ తెలంగాణలో 53 కోట్ల పనిదినాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణకి అన్యాయం చేస్తూ గత సంవత్సరం 12 కోట్ల పనిదినాల నుండి కేవలం 6.5 కోట్ల పని దినాలకు కుదించారని చెప్పారు. ఈ లెక్కన 100 రోజుల గ్యారెంటీ పని ప్రకారం తెలంగాణలో ఒక్కొక్కరికి కేవలం 12 రోజుల పని వస్తుందని తెలిపారు. మోదీ కొత్త చట్టంలోని 125 రోజుల గ్యారెంటీ పని దినాల ప్రకారం తెలంగాణలో కేవలం 10 రోజులు మాత్రమే పని ఇవ్వగలరని సామరాంమోహన్‌రెడ్డి భయాందోళన వ్యక్తంచేశారు. కొత్త చట్టం ప్రకారం తెలంగాణలో 40 శాతం భారాన్ని వేస్తూ కేంద్రం చేతులు దులుపుకుందని ఆవేదన చెందారు. బిజెపి రాజకీయాలు చూసే రాముడు ఆపార్టీని అయోధ్యలో ఓడగొట్టాడు అనిఅన్నారు. బిజెపి అసలు రంగు బయటపెట్టి బజారుకు ఈడుస్తామని హెచ్చరించారు.



ఆందోళన చేస్తున్న కస్తూర్బా బాలికల పాఠశాల విద్యార్థులు

## ఎస్‌ఓ మేడం వద్దంటే వద్దు

### కలెక్టర్ రావాలి, తమకు న్యాయం చేయాలని డిమాండ్

### ఆమెను తొలగించాలని విద్యార్థుల ఆందోళన

### వాంకిడి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో తీవ్రఉద్రిక్తత

**వాంకిడి, డిసెంబరు 20, ప్రభాతవార్త :** కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఎస్‌ఓ తమకు తీవ్ర అనుచిత వ్యాఖ్యలతో మానసిక వేధింపులకు గురి చేస్తున్నారని ఆరోపిస్తూ విద్యార్థులు శనివారం తరగతులను బహిష్కరించి రోడ్డెక్కారు. తల్లిదండ్రులతో కలిసి పూకుమ్మడిగా వచ్చి తాసిల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించి ధర్నా చేపట్టారు. విశ్వ మేడం మాకు వద్దంటే వద్దు కలెక్టర్ రావాలి మాకు న్యాయం చేయాలి అంటూ విద్యార్థులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఎస్‌ఓ గత కొంతకాలంగా తనను తమ తల్లిదండ్రులను అకారణంగా తీవ్ర పదజాలంతో దూషిస్తుందని కోడిగుడ్లు సైతం ఇవ్వడం లేదని విద్యార్థులు ఆరోపించారు. మేడం టార్చర్ వల్ల పాఠశాలలో చదవలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఆమెపై తగు చర్యలు తీసుకోవాలని పిల్లల తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న ఎస్సై అక్కడికి చేరుకుని విద్యార్థులతో మాట్లాడి నచ్చచెప్పి ప్రయత్నం చేసినా వినలేదు. కలెక్టర్ వచ్చి తమకు న్యాయం చేసే వరకు ఆందోళన కొనసాగిస్తామని చెప్పారు.

## వామపక్షాలు ఏకమై మోడీని గద్దె దించవచ్చు

### సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్‌రెడ్డి

**హైదరాబాద్ (సైఫాబాద్), డిసెంబరు 20, ప్రభాతవార్త:** 'సిపిఐ శతాబ్ధి త్యాగాల, విజయాల స్ఫూర్తి సభ' మతోన్మాదాన్ని రెచ్చగోడుతూ, ఆర్థిక, రాజకీయ అరాచాకాలకు పాల్పడుతున్న కేంద్రం లోని బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు వామపక్షాలు ఏకమై పోరాటం చేయాలని, అప్పుడే మోదీ ప్రభుత్వాని గద్దె దించవచ్చునని సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి సూచించారు. భవిష్యత్తులో బిజెపి ప్రభుత్వం కొనసాగితే కార్మిక, రైతు, యువజన వ్యతిరేక చర్యలు మరింతగా ఉధృతం అవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఐ వందేళ్ళ ఉత్సవాలను పురస్కరించుకుని శనివారం నారాయణ గూడలోని మారేవ్వల్ ఫంక్షన్ హాల్‌లో సిపిఐ హైదరాబాద్ జిల్లా ఆధ్వర్యంలో జరిగిన 'వందేళ్ళ సిపిఐ త్యాగాల విజయాల స్ఫూర్తి సభ'లో ఆయన ప్రసంగించారు. అంతకు ముందు ఆయన సభ ప్రాంగణలో సిపిఐ పతాకాన్ని ఆవిష్కరించారు. కమ్యూనిస్టు పార్టీ లేకపోతే తమకు ఎదురుండదనే ఉద్ధేశంతో మోది ప్రభుత్వం పోరాట, ఉద్యమ చరిత్రను వక్రీకరిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జనవరి 18న ఖమ్మంలో జరిగే సిపిఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సిపిఐ రాష్ట్రసహాయ కార్యదర్శి ఇ.టి.నర్సింహ్మా మాట్లాడుతూ ఎంఐఎం, బిజపిలకు పోరాట చరిత్రలేదన్నారు. ఎంఐఎం నేత అసదుద్దీన్ ఓవైసీ దేశవ్యాప్తంగా తిరుగతూ విద్వేషాలను రెచ్చగోడుతున్నారని ఆరోపించారు. మతోన్మాద బిజెపి, ఎంఐఎం గుట్టు రట్టయితే ప్రజలే ఆ పార్టీలకు తగిన గుణపాఠం చెపుతారని హెచ్చరించారు. ఈ సభకు నగర కార్యదర్శి స్టాలిన్ అధ్యక్షత వహించగా, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.ఎస్.బోస్, సభ్యులు ఎస్.ఛాయాదేవి, ఎ.రవీంద్రాచారి తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న పల్లా వెంకట్‌రెడ్డి. చిత్రంలో సిపిఐ నేతలు ఇ.టి.నర్సింహ, బి.వెంకటేశం, ఛాయాదేవి తదితరులు

## రైలు నుంచి జారిపడి నవ దంపతులు మృతి

### మృతులు ఎపికి చెందిన వారిగా గుర్తించిన పోలీసులు

**యాదాద్రి భువనగిరి బ్యూరో, ప్రభాతవార్త:** ప్రమాదవశాత్తూ రైలు నుంచి జారిపడి నవదంపతులు మృతితెలంగాణలోని యాదాద్రి భువనగిరి జిల్లాలో హృదయవిదారక ఘటన చోటుచేసుకుంది. వంగపల్లి-ఆలేరు రైల్వే మార్గంలో గురువారం అర్ధరాత్రి మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్ రైలు నుంచి ప్రమాదవశాత్తు జారిపడి నవదంపతులు స్పాట్‌లోనే ప్రాణాలు కోల్పోయారు.స్థానికుల కథనం ప్రకారం, వంగపల్లి రైల్వే స్టేషన్ దాటిన అనంతరం రైలు ప్రయాణిస్తున్న సమయంలో డోర్ వద్ద నిలబడి ఉన్న దంపతులు సమతుల్యత కోల్పోయి కింద పడిపోయారు. తీవ్ర గాయాల పాలై అక్కడికక్కడే మృతి చెందినట్లు రైల్వే పోలీసులు తెలిపారు. మృతులను ఆంధ్రప్రదేశ్‌లోని పార్వతీపురం మన్యం జిల్లా గరుగుబిల్లి మండలం రావుపల్లి గ్రామానికి చెందిన కోరాడ సింహాచలం (25)గా, అదే జిల్లా అంకవరం గ్రామానికి చెందిన భవాని (19)గా గుర్తించారు. వీరిద్దరూ రెండు నెలల క్రితమే వివాహం చేసుకున్నట్లు సమాచారం. సింహాచలం హైదరాబాద్ శివారులోని ఓ రసాయన పరిశ్రమలో ఉద్యోగం చేస్తున్నాడు. విజయవాడలో ఉన్న బంధువుల ఇంటికి వెళ్లేందుకు సికిందరాబాద్ నుంచి గురువారం రాత్రి మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణం ప్రారంభించి నట్లు రైల్వే పోలీసులు తెలిపారు.సమాచారం అందుకున్న వెంటనే ఘటనాస్థలానికి చేరుకున్న రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ



ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాలను వారి సొంత గ్రామాలకు అప్పగించనున్నట్లు అధికారులు తెలిపారు.ఈ ఘటనతో రెండు కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. నవదంపతుల అకాల మరణంతో గ్రామాల్లో శోకసంద్రం అలుముకుంది.



## అనుచరుడి పాడె మోసిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**కూసుమంచి, డిసెంబరు 20, ప్రభాతవార్త :** పాలేరు గ్రామంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు యడవల్లి రామిరెడ్డి అంతిమయాత్ర శనివారం అశ్రునయనాల నడుమ ముగిసింది. రామిరెడ్డి కుమారుడు విదేశాలలో ఉన్న కారణంగా దేహాన్ని మమత హాస్పిటల్ ఫ్రీజర్ నందు భద్రపరిచి శనివారం అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు హాజరై రామిరెడ్డి పాడె మోసి అనుచరునికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి భావోద్వేగానికి లోనైనారు. మంచి లక్ష్యంతో పార్టీని నడిపించే నాయకున్ని కోల్పోవడం బాధగా ఉందని అన్నారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియపరిచి, ధైర్యంగా ఉండాలని కోరారు. ఎంత చేసినా రామిరెడ్డి లాంటి నిబద్ధత కలిగిన నాయకున్ని మనం తీసుకురాలేమని అన్నారు. కుటుంబ సభ్యులకు పార్టీ అండదండలు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## గత యేడాది కంటే ఎక్కువమంది చెల్లించిన టెన్త్ ఫీజు

### ఇప్పటివరకు ఫీజు కట్టిన వారి సంఖ్య 5.27 లక్షలు

### మొదటిసారిగా హాల్‌టికెట్లపై క్యూఆర్ కోడ్

### అపరాధ రుసుంతో 29 వరకు అవకాశం

**హైదరాబాద్, డిసెంబరు 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 10వ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల సంఖ్య గత యేడాది కంటే ఈ సంవత్సరం పెరగనుంది. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 5.27 లక్షల మంది విద్యార్థులు ఎస్ఎస్‌సి పరీక్ష ఫీజును చెల్లించారు. అపరాధ రుసుం రూ. 500 ఈ నెల 29 వరకు చెల్లించడానికి సమయం ఉంది. పరీక్షలకు ఇప్పటివరకు 5.27లక్షల విద్యార్థులు ఫీజు చెల్లించారు. వారిలో 10 వేలకుపైగా ప్రైవేట్ విద్యార్థులు ఉన్నట్టు తెలిసింది. గత యేడాది కంటే ఈ యేడాది ఇప్పటికే ఫీజు చెల్లించిన విద్యార్థుల సంఖ్య పెరిగింది. గత యేడాది ఎస్ఎస్‌సి పరీక్షలకు 5.09 లక్షల మంది పరీక్ష ఫీజు చెల్లించారు. ఈ యేడాది ఇప్పటికే 16వేల మంది అదనంగా ఫీజు చెల్లించారు. అపరాధ రుసుంతో ఫీజు చెల్లింపునకు గడువు ఉండటంతో.. మరికొంత మంది విద్యార్థులు ఫీజులను చెల్లించే అవకాశం ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. 10వ తరగతి పరీక్షల హాల్‌టికెట్లపై ఈసారి నుంచి క్యూఆర్ కోడ్ ముద్రించనున్నారు. ఈ కోడ్‌ను విద్యార్థులుగానీ, వారి తల్లిదండ్రులు గానీ స్కాన్ చేస్తే పరీక్ష కేంద్రం ఎక్కడ ఉందో సూచిస్తుంది. సెంటర్ లొకేటర్ యాప్‌తో ఈ కోడ్‌ను అధికారులు అనుసంధానం చేశారు. క్యూఆర్ కోడ్ అమలు మూలంగా విద్యార్థులు సులభంగా పరీక్ష కేంద్రానికి చేరుకునే అవకాశం ఏర్పడనుంది. ఇప్పటికే గత యేడాది నుంచి ఇంటర్ పరీక్షల్లో క్యూఆర్ కోడ్ ఆధారంగా సెంటర్లకు చేరుకునే విధానం అమలవుతున్న విషయం తెలిసిందే. ఇదే విధనాన్ని 10వ తరగతి పరీక్షల్లోనూ అమలు చేయాలని అధికారులు నిర్ణయించారు. పదో తరగతి వార్షిక పరీక్షలను వచ్చే యేడాది మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 వరకు నిర్వహించడానికి ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ షెడ్యూల్‌ను జారీ చేసిన విషయం తెలిసిందే.

అయితే పరీక్షల షెడ్యూల్ చాలా ఎక్కువగా ఉందని.. పరీక్షకు, పరీక్షకు మధ్య సెలవులను తగ్గిస్తూ షెడ్యూల్‌ను మార్చాలని ఉపాధ్యాయ సంఘాలు, విద్యార్థి సంఘాలు కొన్ని రాజకీయ పార్టీలు సైతం డిమాండ్ చేస్తున్నాయి. కానీ పరీక్షల నిర్వహణలో సిబిఎస్ఇ విధానం అమలు చేయడంతో విద్యార్థులకు లాభం జరుగుతుందని అధికారులు చెబుతున్నారు.

## పంచాయతీ ఎన్నికలప్పుడు సస్పెన్షన్‌కు గురైన ఉపాధ్యాయులను తక్షణమే పునర్నియమించాలి

### రాష్ట్ర ఎన్నికల సంఘానికి టిఎస్ యుటిఎఫ్ విజ్ఞప్తి

**హైదరాబాద్, డిసెంబరు 20, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 10 నుంచి 17 వరకు మూడు విడతల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగిన విషయం తెలిసిందే. ఈ ఎన్నికల్లో ప్రిసైడింగ్ అధికారులుగా ఏపివోలు ఇతర ఎన్నికల విధులను ఉపాధ్యాయులు నిర్వహించిన విషయం తెలిసింద. ఎన్నికల నిర్వహణ సమయంలో సస్పెండ్ చేయబడిన ఉపాధ్యాయులను వెంటనే పునర్నియ మించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టిఎస్ యుటిఎఫ్)డిమాండ్ చేసింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు సంఘం రాష్ట్ర అధ్యక్షులు చావ రవి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ వెంకట్ శనివారం విజ్ఞప్తి చేశారు. గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ సమయంలో నల్గొండ, ఖమ్మం జిల్లాల్లో అకారణంగా సస్పెండ్ చేయబడిన ఉపాధ్యాయుల సస్పెన్షన్లు తక్షణమే రద్దు చేయాలని లేఖలో కోరారు. రాష్ట్రంలో జరిగిన మూడు దశల గ్రామ పంచాయతీ ఎన్నికలు విజయవంతంగా, ప్రశాంతంగా నిర్వహించినందుకు ఎన్నికల యంత్రాంగానికి టిఎస్ యుటిఎఫ్ హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పోలింగ్ సిబ్బందిగా ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించారు. నల్గొండ జిల్లాలోని చిన్న కాపర్తి గ్రామంలో సర్పంచ్ బ్యాలెట్ పేపర్ల భద్రతకు రిటర్నింగ్ ఆఫీసర్-2 (ఆర్‌వో-2) ప్రాథమిక బాధ్యత వహించాల్సి ఉన్నప్పటికీ సంబంధం లేని ప్రిసైడింగ్ ఆఫీసర్లు పదిమందిని సస్పెండ్ చేశారని తెలిపారు. ఖమ్మం జిల్లాలోని చేగొమ్మ గ్రామంలో స్టేట్ ఎలక్షన్ కమిషన్ నిర్దేశించిన విధానాలను కచ్చితంగా అనుసరించినప్పటికీ ఆర్‌వో-2 విధులు నిర్వర్తించిన సీనియర్ ప్రధానోపాధ్యాయుడిని సరైన విచారణ లేకుండానే సస్పెండ్ చేశారని తెలిపారు.

## పంచాయతీ ఎన్నికల్లో బిసిలకు అడుగడుగునా అన్యాయం

### ఎంపిటిసి, జెడ్‌పిటిసి ఎన్నికలు 42 శాతం రిజర్వేషన్‌లతో నిర్వహించాలి:

### ఎంపి ఆర్.కృష్ణయ్య డిమాండ్

**హైదరాబాద్ (సైఫాబాద్), డిసెంబరు 20, ప్రభాతవార్త:** గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిసిలకు ప్రభుత్వం అడుగడుగునా అన్యాయం చేసిందని, ఒకవైపు రిజర్వేషన్‌లు తగ్గించడం, మరొక వైపు ఎన్నికల్లో ఓట్లు రిగ్గింగ్ చేసి అక్రమాలకు పాల్పడిందని రాజ్యసభ సభ్యుడు, బిసి జాక్ చైర్మన్ ఆర్.కృష్ణయ్య ఆరోపించారు. మూడో విడతలో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలంలోని షేర్‌గూడ గ్రామంలో జనరల్ స్థానంలో ఇద్దరు బిసి మహిళలు, ఒక ఒసి అభ్యర్థి పోటీ చేశారని తెలిపారు. ఒసి అభ్యర్థిని గెలిపించడానికి ఎన్నికల అధికారిగా పని చేస్తున్న, తన సోదరిని గెలుపు కోసం ఆ అధికారి ఓట్లు రిగ్గింగ్‌కు పాల్పడి దొంగ ఓట్లు వేయించారని, దీంతో ఆమె గెలిచిందని ఆరోపించారు. ఈ ఎన్నికను రద్దు చేసి తిరిగి ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన బిసి కోర్ కమిటీ మీడియా సమావేశంలో ఆర్. కృష్ణయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశానికి బిసి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గవ్వల భరత్ కుమార్ అధ్యక్షత వహించారు.

ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ ఎంపిటిసి, జెడ్‌పిటిసి ఎన్నికలకు చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్‌లతోనే వెళ్లాలని కోరారు. గత ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు బిసి రిజర్వేషన్‌లను 22 శాతానికి తగ్గిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం 17 శాతానికి తగ్గించి అక్రమాలకు పాల్పడ్డారని ఆయన మండిపడ్డారు. అయినప్పటికీ బిసిలు తిరగబడి జనరల్ స్థానాల్లో పోటీ చేసి 50 శాతానికిపైగా సీట్లు గెలుచుకోవడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో బిసి నేతలు నీల వెంకటేష్, సి.రాజేందర్ ముదిరాజ్, నిఖిల్‌పటేల్, షేర్‌గూడ బిసి సర్పంచ్ అభ్యర్థుల భర్తలు చీర శ్రీనివాస్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



శనివారం బిసి కోర్ కమిటీ సమావేశంలో ప్రసంగిస్తున్న ఆర్.కృష్ణయ్య.

## సహకార బ్యాంకులు సమర్థవంతంగా పనిచేయాలి

### నాబార్డ్, ఆర్‌బిఐ డైరెక్టర్ సతీష్

**హైదరాబాద్ (సైఫాబాద్), డిసెంబరు 20, ప్రభాతవార్త:** నాబార్డ్ సామాన్య ప్రజలకు ఆర్థిక స్వాలంభన పెంపుదలకు దోహదపడుతుందని నాబార్డ్, ఆర్‌బిఐ డైరెక్టర్ సతీష్ చెప్పారు. దేశంలో జాతీయ బ్యాంకులు రెండు లక్షల గ్రామాల్లో పనిచేస్తున్నాయని, అయినప్పటికి ఏడున్నర లక్షల గ్రామాలకు బ్యాంకుల సేవలు సరిపోవడం లేదని, అందుకే సహకార సంఘాలు సమర్థవంతంగా పనిచేయాలని ఆయన సూచించారు. ఈ మేరకు శనివారం సైఫాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర అర్బన్ కో-ఆపరేటివ్ హాల్‌లో జరిగిన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. గత పదేళ్లుగా దేశం అభివృద్ధి పథంలో పరిగెడుతూ జిడిపి 7 శాతం నుంచి 8 శాతానికి పెరిగిందన్నారు. సహకార సంఘాలు రూపు దిద్దు కోవాలని 16 రకాల సేవలు అందించాలని ఆయన సూచించారు. సంఘం అధ్యక్షుడు మాట్లాడుతూ సంఘాలు నష్టపోవడానికి సహకార బ్యాంకులు కారణమన్నారు. నేరుగా అఫెక్స్ బ్యాంక్‌తో అనుసంధానమైతే కొంత మేరకు వడ్డీ భారం తగ్గుతుందన్నారు. అలాగే ఇన్‌కాం ట్యాక్స్ అధికారుల వేధింపులు ఎక్కువైనాయని ఆవేదన వ్యక్తం చేశారు.




## పరీక్షలకు వార్షిక జాబ్ క్యాలెండర్ తప్పనిసరి

### డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 20:** పబ్లిక్ సర్వీస్ కమిషన్లు దేశ పరిపాలనా వ్యవస్థకు వెన్నెముకలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. న్యాయమైన, పారదర్శక నియామకాల ద్వారానే ప్రజాసేవలో ప్రతిభకు స్థానం ఉంటుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. రామోజీ ఫిల్మ్ సిటీలో ఏర్పాటు చేసిన 26వ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్ల జాతీయ సదస్సు ముగింపు కార్యక్రమంలో భట్టి విక్రమార్క పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ..పరీక్షలకు వార్షిక జాబ్ క్యాలెండర్ తప్పనిసరని అన్నారు. ఉద్యోగ నియామకాల జాప్యం యువత భవిష్యత్తును దెబ్బతీస్తాయని,ముందస్తు ప్రణాళికతోనే వారిలో విశ్వాసం పెరుగుతుందని చెప్పుకొచ్చారు. తెలంగాణ పీఎస్సీ విజయవంతంగా జాబ్ క్యాలెండర్ అమలు చేస్తోందని చెప్పి కమిషన్ ఛైర్మన్, సభ్యులను రాష్ట్ర ప్రభుత్వం తరఫున అభినందించారు. పారదర్శకతే పబ్లిక్ సర్వీస్ కమిషన్ల ప్రాణమని, ప్రశ్నాపత్రాల తయారీ నుంచి తుది ఎంపిక వరకు ప్రతి దశ స్పష్టంగా ఉండాలన్నారు.ప్రశ్నాపత్రాల లీకేజీలు ప్రజాసేవ విలువలకు విరుద్ధమని,వాటిని కట్టడి చేసేందుకు ఆధునిక భద్రతా వ్యవస్థలు, నైతిక శిక్షణ అవసరమని సూచించారు. రిజర్వేషన్లు సంఖ్యలకే కాదని, వాస్తవిక ఫలితాలు ఇవ్వాలంటూ డిప్యూటీ సీఎం భట్టి చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమానికి ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు, పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్ బుర్రా వెంకటేశం హాజరయ్యారు.

## ఉపాధి హామీ పేరు మార్పుపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారాలు

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 20:** ఉపాధిహామీ పథకం పేరు మార్పుపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారాలు చేస్తోందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు అన్నారు. నరేగా పథకం ద్వారా ప్రజలకు మరిన్ని లాభాలు చేకూరేలా కేంద్రం మార్పులు చేసిందని చెప్పారు. పథకం పేరు మాత్రమే మార్చారని దాని వల్ల కాంగ్రెస్ నాయకులకు వచ్చిన నష్టం ఏంతో అర్థం కావడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి నరేగాపై మాట్లాడే అధికారం కూడా లేదని విమర్శించారు. మన్మోహన్‌సింగ్ పదవీకాలం పూర్తయ్యే వరకు ఈ పథకం ద్వారా కేవలం లక్ష కోట్లు మాత్రమే దేశంలో ఖర్చు చేశారన్నారు. నరేంద్ర మోడీ వచ్చిన తర్వాత ఎనిమిది లక్షల రూపాయలు గ్రామీణ ప్రాంతాల్లో ఖర్చు చేశామని చెప్పారు. ఎవరు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల అభివృద్ధి కోసం పనిచేస్తున్నారో ప్రజలు ఆలోచించుకోవాలని అన్నారు. తెలంగాణలో గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందాలంటే వికసిత్ భారత్ వైపు అడుగులు వేయాలని వ్యాఖ్యానించారు. వీబీ జీ రామ్ జీ పథకంలో రాముడు పేరు ఉందని ఆయన ఆశీర్వాదంతో పాటు మోడీ కష్టం ఉన్నాయని పేర్కొన్నారు.



## బిజెపిలో చేరిన సీనియర్ నటి ఆమని

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 20:** టాలీవుడ్ సీనియర్ నటి ఆమని రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించింది. శనివారం ఆమె అధికారికంగా భారతీయ జనతా పార్టీలో చేరింది. నాంపల్లిలో ఉన్న రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో శనివారం ఈ కార్యక్రమం వైభవంగా జరిగింది. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి సమక్షంలో ఆమని బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. రాంచందర్ రావు ఆమెకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఆమనీతో పాటు ప్రముఖ సినీ మేకప్ ఆర్టిస్ట్ శోభలత కూడా ఇదే వేదికపై కాషాయ గూటికి చేరారు.పార్టీలో చేరిన తర్వాత ఆమని మీడియాతో మాట్లాడుతూ.. తన మనసులోని మాటను పంచుకున్నారు.

ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచవ్యాప్తంగా గర్వించదగ్గ స్థాయికి చేరుకుంది. భారతీయురాలిగా గర్వపడేలా చేసిన ఆయన అడుగుజాడల్లో నడవాలని నిర్ణయించుకున్నాను అని ఆమని తెలిపారు. మోదీ ప్రభుత్వం సనాతన ధర్మ పరిరక్షణ కోసం తీసుకుంటున్న చర్యలు తనను ఎంతగానో ప్రభావితం చేశాయని ఆమె పేర్కొన్నారు. పదవుల కోసం కాకుండా, కేవలం సామాన్య ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతోనే తాను రాజకీయాల్లోకి వచ్చినట్లు స్పష్టం చేశారు.1992లో జంబలకిడిపంబ సినిమాతో సెన్సేషన్ క్రియేట్ చేసిన ఆమని, ఆ తర్వాత తెలుగు చిత్రసీమలో అగ్ర నటిగా ఎదిగారు. శుభలగ్నం, మావిచిగురు, శుభ సంకల్పం వంటి సినిమాలతో తెలుగు ప్రేక్షకుల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న ఈ నటి మిస్టర్ పెళ్లాం చిత్రంలో ఆమె నటనకు ప్రతిష్టాత్మక నంది అవార్డు లభించింది.

## పత్తి కొనుగోలు కేంద్రాలపై సిసిఐ ఆకస్మిక తనిఖీలు

**హైదరాబాద్, డిసెంబరు 20, ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా పత్తి కొనుగోలు కేంద్రాలు, జిన్నింగ్ మిల్లులలో రైతుల దోపిడీని అరికట్టడానికి, పారదర్శకతను పెంచడానికి అకస్మిక తనఖీలు నిర్వహించినట్లు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) అధికారులు వెల్లడించారు. పత్తి కొనుగోళ్లలో అక్రమాలను అరికట్టడానికి, లీగల్ మెట్రాలజీ, మారెటింగ్ శాఖ, విజిలెన్స్‌ల సమన్వయంతో ఈ ఆపరేషన్ నిర్వహించినట్టు తెలిపారు. రాష్ట్రంలోని ఆదిలాబాద్, ఖమ్మం, నల్గొండ, వరంగల్, వికారాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, నాగర్‌కర్నూల్, నారాయణపేట వంటి జిల్లాల్లో 65కు పైగా జిన్నింగ్ మిల్లులు, పత్తి కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసినట్టు వివరించారు. ఈ సందర్భంగా వేబ్రిడ్జి ధృవీకరణ పత్రాలు, తేమ కొలిచే యంత్రాలు, సీసీటీవీలు (15 నుంచి 120 రోజుల బ్యాకప్), అగ్నిమాపక భద్రత లైసెన్స్‌లు, కిసాన్ కపాస్ యాప్ అమలు తీరును పరిశీలించామని వివరించారు యాదాద్రి భువనగిరి జిల్లా మోతూరు, నల్లగొండ జిల్లా చింతపల్లిలో నాణ్యత లేని, సీలు లేని వేబ్రిడ్జిలను ఉపయోగిస్తున్నట్టు గుర్తించి కేసు నమోదు చేశామని పేర్కొన్నారు.

సంగారెడ్డిలో తూకాల్లో అక్రమాలు, రంగారెడ్డిలో వేబ్రిడ్జి వ్యత్యాసాలకు బాధ్యులపై రూ.85,000 జరిమానా విధించామని స్పష్టంచేశారు. వరంగల్, ఉమ్మడి మహబూబ్‌నగర్‌లోని మిల్లుల నుంచి సేకరించిన నమూనాలను సాంకేతిక ధృవీకరణ కోసం ప్రయోగశాలలకు పంపామని, చాలాచోట్ల సీసీటీవీలు ఉన్నా తగినంత డాటా బ్యాకప్ లేదని తేలినట్టు పేర్కొన్నారు.

# రాష్ట్రంలో మళ్లీ పెరిగిన చలి తీవ్రత

### 28 జిల్లాల్లో సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలు

### అత్యల్పంగా సంగారెడ్డిలో 4.5, ఆసిఫాబాద్‌లో 4.8, రంగారెడ్డిలో 5.1 డిగ్రీలు

**హైదరాబాద్, డిసెంబరు 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మరోసారి చలి తీవ్రత ఒక్కసారిగా పెరిగింది. గత వారం చలి తీవ్రత పెరిగి తిరిగి కొంత త గ్గడం తెలిసిందే. అయితే శుక్రవారం నుంచి చలి తీవ్రత మళ్లీ పెరిగింది. శనివారం నాడు ఏకంగా 28 జిల్లాల్లో సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలు నమో దయ్యాయి. రాష్ట్రంలో అత్యల్పంగా సంగారెడ్డిలోని కోహీర్‌లో 4.5 డిగ్రీలు, ఆసిఫాబాద్‌లో సిర్పూర్‌లో 4.8, రంగారెడ్డి జిల్లా మొయినాబాద్‌లో 5.1 డిగ్రీలు నమోదయ్యాయి. వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట్‌లో 5.8 డిగ్రీలు, ఆదిలాబాద్ జిల్లా అర్లిలో 5.9 డిగ్రీలు, మెదక్ జిల్లా ఎల్లుర్తిలో 7.2, కామారెడ్డిలోని గాంధారిలో 7.4, మేడ్చల్ ఉప్పల్‌లో 7.5, సిద్దిపేట్ అంగడి కిష్టాపూర్‌లో 7.5, మహబూబ్‌నగర్‌లో దోనూరులో 8, నిర్మల్ లోని కుంటాలలో 8, నిజామాబాద్‌లోని బోధన్‌లో 8.2, నారాయణ్‌పేట్‌లోని కొత్తపల్లిలో 8.2, భూపాల పల్లిలోని టేకుమట్లలో 8.4, నాగర్‌కర్నూ లులోని కల్వకుర్తి తోటపల్లిలో 8.5, పెద్దపల్లి రామగిరిలో 8.6, మంచిర్యాల్ కొత్తపల్లిలో 8.6, సిరిసిల్లాలో రుద్రంగిలో 8.8, జగిత్యాలలోని ధ ర్మపూరిలో 8.9, నల్లగొండ చందురులో 9, హనుమకొండలోని కాంటాత్మకూర్‌లో 9, వరంగల్‌లోని చెన్నారావుపేటలో 9, భువనగిరిలో 9, జన గాంలో 9, కరీంనగర్‌లో 9, గద్వాల్‌లో 9, మహబూబాబాద్‌లో 9.2, హైదరాబాద్‌లో పది డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ జిల్లాలలో ఆ రెంజ్ అలర్ట్ ప్రకటించారు. కాగా ఖమ్మం, వనపర్తి, కొత్తగూడెం, సూర్యాపేట్ జిల్లాలు ఎల్లో అలర్ట్‌లో వున్నాయి. ఖమ్మంలో 10.4, వనపర్తిలో 10.4, కొత్తగూడెంలో 10.6, సూర్యాపేట్‌లో 11.2 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. కాగా రాష్ట్రంలో సగటు ఉష్ణోగ్రత 4.5గా నమోదయ్యిం ది. వాస్తవానికి 14 డిగ్రీల ఉష్ణోగ్రతలు వుండాలి. గత ఏడాది ఇంతే ఉష్ణోగ్రతలు వున్నాయి. రాబోయే మూడు రోజుల్లో చలి తీవ్రత మరింతగా వుంటుందని వాతావరణ అధికారులు తెలిపారు. చలి తీవ్రత పెరగడంతో అన్నిచోట్ల ప్రజలు ఉదయం వేళ బయటకు వచ్చేందుకు భయపడుతున్నా రు. పల్లెలతో పాటు పట్నాలలోనూ చలి మంటలు కనిపిస్తున్నాయి.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్‌రావు రెండోదఫా విచారణ షురూ

### వరుస ప్రశ్నలతో ఎస్ఐబి మాజీ బాస్‌ను ఉక్కికిబిక్కిరి చేసిన కొత్త సిట్ అధికారులు


**హైదరాబాద్, డిసెంబరు 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎస్ఐబి మాజీ బాస్ ప్రభాకర్ రావు రెండవ దఫా వి చారణ శనివారం మొదలయ్యింది. ఇప్పటి వరకు ఎసిపి స్థాయి అధికారి నేతృత్వంలో సాగిన మొదటి విచారణలో ప్రభాకర్ రావు నుంచి ఆశించిన మేరకు సమాధానాలు రాని విషయం విదితమే. దీంతో సిటీ కొత్వాల్ సజ్జన్నార్ నేతృత్వంలో మరో సిట్ ఏర్పాటవడం విదితమే. ఇందులో ముగ్గు రు ఐపిఎస్ అధికారులతో పాటు సాంకేతిక అంశాలపై పట్టువున్న మరో ఐదుగురు అధికారులు వున్నారు. ఈ క్రమంలో ప్రభాకర్ రావును మరో వార ం రోజుల పాటు తమ కస్టడీకి విచారణ నిమిత్తం ఇవ్వాలని పోలీసు శాఖ సుప్రీం కోర్టును కోరి అనుమతి పొందింది. ఈ అనుమతి శుక్రవారం నా డు రాగా వెంటనే సిట్ బృందం ప్రభాకర్ రావు విచారణపై ఎలా ముందుకు సాగాలనే దానిపై భేటీ అయ్యింది. అనంతరం శనివారం నాడు జూ బ్లీహిల్స్ ఎసిపి కార్యాలయంలో నిర్బంధించిన ప్రభాకర్ రావును జూబ్లీహిల్స్ పోలీసు స్టేషన్‌కు తీసుకువచ్చారు. దీని తరువాత సిట్ అధికారుల బృ ందం ప్రభాకర్ రావును ఏడు గంటల పాటు విచారించినట్లు తెలిసింది. మధ్యన ఒకసారి ఆయనను సిసిఎస్‌కు తరలించినట్లు సమాచారం. దీని త రువాత ఆయనను మళ్లీ జూబ్లీహిల్స్ పోలీసు స్టేషన్‌కు తరలించి సుధీర్ఘంగా విచారించారని సమాచారం. మొదటి దఫా విచారణతో పోలిస్తే రెండవ దఫా విచారణలో ప్రభాకర్ రావును సిట్ అధికారులు వరుస ప్రశ్నలతో ఉక్కిరి బిక్కిరి చేసినట్లు తెలిసిం ది. ఫోన్ ట్యాపింగ్‌తో తనకు ఎలాంటి సంబ ంధం లేదని ప్రభాకర్ రావు చెబుతున్న మాటలను వమ్ము చేసే విధంగా సిట్ అధికారులు ఆయన ఎదుట ఆధారాలను వుంచారని తెలిసింది. సాం కేతికంగా ఈ కేసులో ప్రభాకర్ రావు దోషిగా వుండేలా ఈ ఆధారాలు వున్నాయని తెలిసింది. ప్రభాకర్ రావును ఈ నెల 25వ తేదీ వరకు కస్టడీ వి చారణకు సుప్రీం కోర్టు అనుమతించడం తెలిసిందే. ఆదివారం రెండోరోజు విచారణ జరగనుంది. కాగా ప్రభాకర్‌రావుకు సుప్రీం కోర్టు ఆదే శాల మేరకు ఇంటి నుంచి భోజనంతో పాటు మందులు అందేలా చేశారు.

## చార్మినార్‌ను సందర్శించిన సిఇసి జ్ఞానేష్‌కుమార్

**హైదరాబాద్ (చార్మినార్), డిసెంబరు 20, ప్రభాతవార్త :** భారత ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ కుటుంబ సభ్యులు శనివారం సాయంత్రం చారిత్రక చార్మినార్‌ను సందర్శిం చారు. భారత ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్‌కు ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా అధికారులు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. చార్మినార్ కట్టడం మొదటి అంతస్థు నుంచి భారత ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ చార్మినార్‌తో పాటు పరిసర ప్రాంతాలలో ఉన్న చారిత్రక కట్టడాలను తిలకించారు. ఈ సందర్భంగా భారత ఎన్నికల అధికారి జ్ఞానేష్ కుమార్‌మాట్లాడుతూ శుక్రవారం శ్రీశైలం భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి, అమ్మవార్లను దర్శించుకుని, ఆశీర్వాదం తీసుకున్నా మని, శనివారం ఉదయం గోల్కొండ కోటను సందర్శించామని తెలిపారు.

సాయంత్రం చారిత్రక చార్మినార్‌ను తిలకించటానికి వచ్చామని, హైదరాబాద్ హెరిటేజ్ నగరమని, హైదరాబాద్ ప్రజలు ఎంతో మంచి వారని, ఇక్కడ భోజనాలు చాలా బాగున్నాయని తెలియజేశారు. అనంతరం చార్మినార్ శ్రీ భ్యాగలక్ష్మీ మందిరాన్ని సందర్శిం చారు.

మందిరం కమిటి ప్రతినిధులు ఆలయ మర్యాదలతో ఆయనకు స్వాగతం పలికారు. చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ అమ్మ వారికి పూజలు నిర్వహించి అమ్మవారి అశీస్సు లు పొందారు. చార్మినార్ సమీపంలో ఉన్న లాడ్‌బజార్‌ను సందర్శించారు. హైదరాబాద్ పాతబస్తీకి భారత ఎన్నికల అధికారి జ్ఞానేష్ కుమార్ విచ్చేసిన సందర్భంగా చార్మినార్, హుస్సేనీఆలం పోలీసులు గట్టి బందో బస్తును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, జిహెచ్‌ఎంసి అధికారు లతో పాటు ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా అధికారులు పాల్గొన్నారు.



చార్మినార్ భాగ్యలక్ష్మి మందిరంలో పూజలు నిర్వహించిన భారత ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్‌కుమార్, కుటుంబసభ్యులు

## పెండింగ్ బిల్లుల్లో సిపిఎస్ ఉద్యోగుల వాటా ఇవ్వాల్సిందే!

### సిపిఎస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు స్థితప్రజ్ఞ

**హైదరాబాద్, డిసెంబరు 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఉద్యోగుల పెండింగ్ బిల్లుల్లో కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్(సిపిఎస్) ఉద్యోగుల వాటాను ఇవ్వాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ డిమాండ్ చేశారు. సిపిఎస్ ఉద్యోగుల పెండింగ్ బకాయిల కోసం రాష్ట్ర నోడల్ కార్యాలయము డిటిహెచ్ ప్రాంగణంలో పోరు దీక్ష నిరసన కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ నిరసన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు స్థిత ప్రజ్ఞ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్, రాష్ట్ర కోశాధికారి నరేష్ గౌడ్ హాజరయ్యారు. రాష్ట్ర అధ్యక్షులు స్థిత ప్రజ్ఞ మాట్లాడుతూ, పెండింగ్ డిఏ బకాయిల తక్షణ చెల్లింపులు చేయాలని, మ్యానిఫెస్టోలో సిపిఎస్‌ని రద్దు చేసి పాత పెన్షన్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. నెలకు రూ. 7 వందల కోట్లు పెండింగ్ బిల్లులకు ఇస్తున్నామంటున్న ప్రభుత్వం ..అందులో నెలకు రూ. 100 కోట్లు కానీ బకాయిలను చెల్లించలేని స్థితిలో సిపిఎస్ ఉద్యోగుల పరిస్థితి ఉన్నదా అని స్థితప్రజ్ఞ ప్రశ్నించారు. అందులో సిపిఎస్ ఉద్యోగుల వాటా ఎంత ఉందో చెప్పాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ విధానంలో ఇప్పటికే పదవీ విరమణ చెందిన ఉద్యోగికి అన్ని వాయిదాలు చెల్లించ్చినాక మాత్రమే మార్కెట్ నుండి పెన్షన్ కొనుక్కొనే దుస్థితి ఈ సిపిఎస్ విధానం లో ఉందన్నారు. అటు పాత పెన్షన్ లేక కొత్త పెన్షన్ రాక రిటైర్ అయిన సిపిఎస్ ఉద్యోగులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటురాన్నారు. రిటైర్డ్ ఐన ఉద్యోగి అటు జీతం ఇటు పెన్షన్ లేకుండా తన కుటుంబాన్ని ఎలా పోషించుకోగలుగుతాడని ప్రభుత్వం ఆలోచించాలన్నారు. ఇప్పటి వరకు పెండింగ్ లో ఉన్న డిఏ వాయిదాలను ఏకకాలంలో జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఇతర భాషలు బలవంతంగా రుద్దడం సరికాదు

### సినీనటుడు ప్రకాశ్‌రాజ్

**హైదరాబాద్, డిసెంబరు 20, ప్రభాతవార్త :** ప్రాంతీయ భాషలను అణిచివేసి ఇతర భాషలను బలవంతంగా రుద్దే ప్రయత్నం చేయడం ఏమాత్రం ఆమోదయోగ్యం సినీ నటుడు ప్రకాశ్‌రాజ్ అన్నారు. భాషతోపాటు సంస్కృతిపై దాడులు జరిగితే సహించేది లేదని స్పష్టంచేశారు. హైదరాబాద్‌లో దక్షి ణ భారతదేశ భాషలు గుర్తింపు రాజకీయాలు అనే అంశంపై జరిగిన జాతీయ సదస్సులో పాల్గొన్న ప్రకాశ్‌రాజ్ మాట్లాడుతూ మాతృభాషపై ప్రతి ఒక్కరికీ మమకారం ఉంటుందన్నారు. ప్రధానంగా దక్షి ణాది రాష్ట్రాలకు చెందిన ప్రాంతీయ భాషలపైనే ఎక్కువ దాడులు జరుగుతుంటాయని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే ఇక్కడే భాషాసదస్సు లు ఎక్కువగా జరుగుతుంటాయని పేర్కొన్నారు. ఉత్తరాదివారికి హిందీ మినహా వేరే భాషలపై పట్టు ఉండదన్నారు. ఈ కారణంతోనే దక్షణాది రాష్ట్రాలపై హిందీని బలవంతంగా రుద్దే ప్రయత్నం చేస్తుంటారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి, మళయాళ రచ యిత్రి డాక్టర్ మీనా కందస్వామి, అరవింద్ వారియార్ (మళయాళం), ప్రొఫె సర్ తారకేశ్వర్ (కన్నడ), ప్రొఫెసర్ పార్థసారథి (తమిళం) తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ బోర్డు ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా వెన్న జగదీశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 20, ప్రభాతవార్త :** రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యా మండలి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా వెన్న జగదీశ్వర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం బోర్డు కార్యాలయంలో జరిగిన ఎన్నికల్లో ఆయన్ను అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎలక్షన్ అధికారులు భీంసింగ్, మోహన్, బాబురావు, సంజయ్ కుమార్‌లు తెలిపారు. ఇంటర్మీడియట్ బోర్డు ఉద్యోగుల సర్వసభ్య సమావేశం నాంపల్లిలోని విద్యా భవన్‌లో జరిగింది. ఈ సమావేశానికి డిస్ట్రిక్ట్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీస్ లోని ఉద్యోగులు, అధికారులు హాజరయ్యారు. ఎలక్షన్ అధికారులుగా ఇంటర్ బోర్డు జాయింట్ సెక్రటరీ భీమ్ సింగ్, మోహన్, బాబురావు, సంజయ్ కుమార్ వ్యవహరించారు. సమావేశం లో ఇంటర్మీడియట్ బోర్డు ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా వెన్న జగదీశ్వర్ రెడ్డి, జనరల్ సెక్రటరీగా చల్లా జయ నాగసుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షులుగా తోట మురళీధర్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా చంద్రమౌళి, ట్రెజరర్‌గా వంశీ కృష్ణ, మహిళా రిప్రజెంటేటివ్‌గా స్వప్న జోషి, స్పోర్ట్స్ సెక్రటరీగా ఎల్పుల మధు ఎన్నికైనట్టు ఎన్నికల అధికారులు ప్రకటించారు.

## ఉపాధి హామీ పథకానికి గాంధీ పేరు తొలగించడంపై కాంగ్రెస్ శ్రేణుల నిరసన

### మోడీ, అమిత్‌షాలకు గాంధీ పేరు పలికితే ఉలుకు

### పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్ (బేగంపేట) డిసెంబరు 20, ప్రభాతవార్త:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం (యంజీనరేగా)ని రద్దుచేసి వీబీ.జీ.రామ్.జీ పేరుతో లోక్ సభలో బిల్లు ప్రవేశపెట్టి మంద బలంతో ఆమోదింపజేసుకున్న కేంద్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఏఐసీసీ ఇచ్చిన పిలుపు మేరకు శనివారం పీసీసీ ఆధ్వర్యంలో ఎంజీరోడ్డు గాంధీ విగ్రహం ఎదుట కాంగ్రెస్ శ్రేణులు నిరసన వ్యక్తం చేసాయి. ఈ సందర్భంగా మహేష్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ గాంధీ కుటుంబం పేరు పలికితే బిజేపీ నేతల గుండెల్లో రైళ్లు పరిగెడతాయన్నారు. గాడ్సే ను పూజించేవారు కాబట్టే గాంధీ పేరు తొలగించారన్నారు. గాంధీ కుటుంబాన్ని ధైర్యంగా ఎదుర్కొనే ధైర్యం మోదీ, అమీత్‌షాకి లేదన్నారు. గాంధీ పేరు పలికితే ప్రజల హృదయాల్లె సోనియాగాంధీ, ప్రియాంక గాంధీ కనపడ తారన్నారు. దేశ ప్రజల గుండెల్లో గాంధీ పేరు చిరస్మరణీయంగా ఉంటుందన్నారు. అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్‌తో మాట్లాడి జాతీయ ఉపాధి హామీ పథకం తీసుకొచ్చారని మహేష్‌కుమార్ గౌడ్ గుర్తు చేసారు. ప్రజలకు 100రోజుల ఉపాధికోసం జాతీయ ఉపాధి హామీ పథకం అమలులోకి తీసుకు వచ్చారన్నారు. 2014లో అధికారంలోకి వచ్చిన బీజేపీ జాతీయ ఉపాధి హామీ పథకానికి నిధుల కోత పెడుతూ వస్తొందని గుర్తు చేసారు. జాతీయ ఉపాధి హామీ పథకంలో గాంధీ పేరు తొలగింపు అప్రజాస్వామికం అన్నారు. మహాత్మాగాంధీ పేరు ప్రజల హృదయాల్లో నుంచి చెరపలేర న్నారు. రాజ్యాంగాన్ని మార్చే కుట్రలకు బీజేపీ తెరలేపిందని ఆయన ఆరోపించారు. మనుస్మృతి అమలు చేయాలని బీజేపీ పన్నాగం పన్నుతుందన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడుస్తూ గాంధీ పేరు తొలగించడం విచారకర మన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద పనిచేసిన వెడమ బొజ్జు ఎమ్మెల్యే అయ్యారని ఆయన గుర్తు చేసారు. సోనియా గాంధీ కుటుంబంపై కక్ష్య పూరితంగా కేసులు నమోదు చేస్తున్నారన్నారు. గాంధీ, నెహ్రూలెగసినీ మరపించే ప్రయత్నం అన్నారు. లౌకిక వాద దేశంలో మోదీ, అమీత్‌షా పప్పులు ఉడకవు అన్నారు. కులాలు మతం పేరిట రాజకీయం చేసే వారికి గుణపాఠం తప్పదన్నారు. వచ్చే ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమన్నారు. పంచాయితీ ఎన్నికల్లో బీజేపీకి ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టారని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.




## సహకార సంఘాలు, బ్యాంకులకు పర్సన్ ఇన్‌ఛార్జ్‌లు

### తాత్కాలిక ఏర్పాట్లలో రాష్ట్ర సర్కార్

**హైదరాబాద్, డిసెంబరు 20, ప్రభాతవార్త :** సహకార వ్యవస్థలో విస్తృత సంస్కరణలకు తెలంగాణ ప్రభుత్వం నడుంకట్టింది. సహకార రంగాన్ని మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలుతో పాటు, తొమ్మిది జిల్లాలకు చెందిన జిల్లా సహకార కేంద్ర బ్యాంకుల పాలకవర్గాలను పూర్తిగా రద్దు చేసిన నేపథ్యంలో సహకార రంగంలో రాజకీయ, పరిపాలన పరంగా కొత్త దశ ప్రారంభమైంది. పాలకవర్గాల రద్దుతో సంస్థల కార్యకలాపాలు నిలిచిపోకుండా ప్రభుత్వం తాత్కాలిక ఏర్పాట్లు చేపట్టింది. తదుపరి ఎన్నికలు నిర్వహించే వరకు వ్యవసాయ సహకార సంఘాలు, జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల నిర్వహణ బాధ్యతలను పర్సన్ ఇన్ చార్జ్ (పిఐసీ) కమిటీలకు లేదా ప్రభుత్వ అధికారులకు అప్పగించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ప్రత్యేకంగా తొమ్మిది జిల్లాల కేంద్ర సహకార బ్యాంకులకు సంబంధించిన బాధ్యతలను ఆయా జిల్లా కలెక్టర్లకు అప్పగించనుండటంతో పరిపాలనలో పారదర్శకత పెరుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ పరిణామాలతో సహకార ఎన్నికలకు మార్గం సుగమం కావడంతో పాటు, కొత్త జిల్లాల ప్రాతిపదికన సహకార సంస్థల పునర్వ్యవస్థీకరణ జరగవచ్చున్న చర్చ కూడా ప్రారంభమైంది. కాగా గత ప్రభుత్వ హయాంలో 2020 ఫిబ్రవరి 13న సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించబడ్డాయి. నిబంధనల ప్రకారం ఐదేళ్ల పదవీకాలం ఈ ఏడాది ఫిబ్రవరితో ముగిసింది. అయితే పరిపాలనాపరమైన అంశాలను దృష్టిలో ఉంచుకుని అప్పట్లో ఆ పాలకవర్గాలకు మరో ఆరు నెలల పొడిగింపు ఇచ్చారు. ఆ గడువు కూడా ఆగస్టు 14తో ముగియడంతో, ప్రస్తుత ప్రభుత్వం పాలకవర్గాలను కొనసాగించాల్సిన అవసరం లేదని భావించి రద్దు నిర్ణయం తీసుకుంది.

## టిజిఒ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా శ్యామ్ ఎన్నిక

### ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ప్రకటన

**హైదరాబాద్, డిసెంబరు 20, ప్రభాతవార్త:** తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ (టిజివో) రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బి శ్యామ్ ఎన్నికయ్యారు. ప్రస్తుత ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న సత్యనారాయణ ఈ నెల 31న ఉద్యోగ పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో కొత్త ప్రధాన కార్యదర్శిని ఎన్నుకోవల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో ప్రస్తుతం టిజివో అసోసియేట్ ప్రెసిడెంట్‌గా కొనసాగుతున్న బి శ్యామ్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శిగా ఎన్నికైనట్టు ప్రస్తుత ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ ప్రకటించారు. టిజివోస్ ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న ఎ. సత్యనారాయణ పదవీ విరమణ ఈ నెల 31న ఉన్నందువల్ల ఆ పదవీలో కొత్త వ్యక్తిని జనరల్ సెక్రెటరీ కొఆప్షన్, ఎన్నుకోవటానికి అక్టోబర్ 10న మెదక్ జిల్లా ఏడుపాయల దగ్గర జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావుకి, ఏకగ్రీవ తీర్మానంతో సంపూర్ణ అధికారం ఇచ్చారు. విస్తృత అభిప్రాయ సేకరణలో బాగంగా మెజారిటీ సభ్యులు అందరు కూడ ప్రస్తుత రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి నూతన ప్రధాన కార్యదర్శిని ఎన్నుకోనే సంపూర్ణ అధికారం ఇచ్చారు. అందులో భాగంగా సంఘ ప్రయోజనాల దృష్ట్యా, రాష్ట్ర అధ్యక్షునికి ఎల్లప్పుడు అందుబాటులో ఉండే వ్యక్తి అయిన రాష్ట్ర అసోసియేట్ అధ్యకుడు బి. శ్యామ్‌ను నూతన రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగిందని ఏ సత్యనారాయణ శనివారం ప్రకటించారు.




గుర్తింపు పత్రాన్ని అందుకుంటున్న ప్రొ.గడ్డం మల్లేశం

## ఒయు ఇంజినీరింగ్ కళాశాలకు జాతీయస్థాయి గుర్తింపు

**హైదరాబాద్ (తార్నాక), డిసెంబరు 20, ప్రభాతవార్త :** విద్య, పరిశోధన, ఆవిష్కరణల్లో ఉస్మానియా యూనివర్సిటీ ఇంజినీరింగ్ కళాశాల జాతీయ స్థాయిలో అరుదైన గుర్తింపు సాధించింది. విద్య, పరిశోధనలు, సాంకేతిక ఆవిష్కరణల్లో చేస్తున్న కృషికి గాను ప్రతిష్టాత్మక ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీర్స్ (ఐఈఈఈ) ఇండియా కౌన్సిల్ అవుట్ స్టాండింగ్ ఎమర్జింగ్ స్టూడెంట్ బ్రాంచ్ అవార్డ్ 2025 ఓయూ ఇంజినీరింగ్ కళాశాలను వరించింది. ఐఈఈఈ స్టూడెంట్ బ్రాంచ్ కనపరిచిన అత్యుత్తమ ప్రదర్శన, నిరంతర సాంకేతిక కార్యక్రమాలు, విద్యార్థులను క్రియాశీలకంగా భాగస్వామ్యం చేసినందుకుగాను ఈ పురస్కారానికి ఓయూ ఇంజినీరింగ్ కళాశాల ఎంపికైంది. ఐఐటీ బెంగుళూరులో జరిగిన ఐఈఈఈ ఇండియా కౌన్సిల్ వార్షిక ఫ్లాగ్షిప్ కాన్ఫరెన్స్ ఖిఐఈఈఈ ఇండికాన్ 2025ఖి లో ఐఈఈఈ ఇండియా కౌన్సిల్ చైర్ ప్రొఫెసర్ ప్రేరణా గౌర్ చేతుల మీదుగా ఓయూ ఐఈఈఈ స్టూడెంట్ బ్రాంచ్ కౌన్సిలర్ ప్రొఫెసర్ మల్లేశం, స్టూడెంట్ బ్రాంచ్ చైర్ (20242025) నితిన్ నరసింహ వద్ద ఈ అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ మల్లేశం మాట్లాడుతూ ఓయూ అధ్యాపకుడిగా విద్యార్థులకు మార్గదర్శకుడిగా ఈ అవార్డు అందుకోవడం ప్రత్యేకమైన అనుభూతిని కలిగించిందని అన్నారు. ఓయూ ఇంజనీరింగ్ కళాశాలకు అవార్డు దక్కడం పట్ల ఓయూ వీసీ ప్రొఫెసర్ కుమార్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ నరేష్ రెడ్డి, ఓఎస్డి ప్రొఫెసర్ జితేందర్ కుమార్ నాయక్, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ చంద్రశేఖర్, వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మంగు తదితరులు అభినందించారు.

## 2026లో నీటిపారుదల శాఖలో 68 ఇంజినీర్లు పదవీవిరమణ

**హైదరాబాద్, డిసెంబరు 20, ప్రభాతవార్త:** 2026లో నీటిపారుదలశాఖలో ఇంజనీర్ ఇన్ చీఫ్ మహ్మద్ అంజద్‌హుస్సేన్‌తోపాటు 68 మంది కీలక ఇంజనీర్లు పదవి విరమణ చెందనున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఈమేరకు గెజిట్ విడుదలచేయడానికి సన్నాహాలు చేస్తోన్నది. ఇంజనీర్ ఇన్‌చీఫ్ అంజద్ హుస్సేన్ జనవరిలో వజీఫా పొందుతారు. 11 మంది చీఫ్ ఇంజనీర్‌లు తొమ్మిది మంది సూపరింటెండింగ్ ఇజనీర్లు, 30 మంది ఎగ్జిక్యూటివ్ ఇంజనీరున, 17 మంది డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు రిటైర్డుఅవుతారు. జనవరి నుంచి అక్టోబర్ నెల నాటికి వీరంతా పదవి విరణ చేయడంతో కీలక పోస్టులు నవంబర్‌లో68 ఖాళీ ఏర్పడబోతున్నాయి. చీఫ్ ఇంజనీర్లు జి.శంకర్‌నాయక్, ఒ వెంకటరమేష్‌బాబు, తొడుపునూరి శ్రీనివాస్, ఎ సత్య నారాయణరెడ్డి, ఎస్.కుమారస్వామి, తమటం శ్రీనివాస్, సత్యరాజ్‌చంద్ర, ఎసిబి కేసుతో సస్పెన్షన్‌లో ఉన్న బి.హరిరామ్, ఎం సత్యనారాయణరెడ్డి, పిఎ వెంకటకృష్ణ, పివినాగేందర్ పదవి విరమణ చేయబోతున్నారు.



# నాణ్యమైన హెల్మెట్ ధారణపై విస్తృత ప్రచారం

**తిరుపతి,డిసెంబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:** రోడ్డుప్రమాదాల నివారణలోభాగంగా తిరుపతి నగరంలోజిల్లావ్యాప్తంగా ద్విచక్రవాహనదారులు హెల్మెట్ధరించి వాహనాలను నడపాలని తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు హితవుచేశారు. వాహనదారులు బాధ్యతతో ఈ హెల్మెట్ ధరించాలని సూచించారు. హెల్మెట్పై విస్తృత ప్రచారంలో భాగంగా శనివారం తిరుపతి జిల్లాలోని ఐఓసి పెట్రోల్ బంకు పోలీసులే నడుపుతున్న చోట నాణ్యమైన ఐఎస్ఐ మార్కు హెల్మెట్ల విక్రయ కేంద్రాన్ని ఎస్పీ సుబ్బరాయుడు ప్రారంభించారు. తిరుపతి జిల్లా వ్యాప్తంగా,తిరుపతికి వచ్చిన యాత్రికులు కూడా ద్విచక్రవాహనాలు నడిపే సమయంలో తలకు హెల్మెట్ ధరించి బండి నడపాలని హితవు పలికారు.

# ఆ మూడురోజులే కీలకం!



- టోకెన్లున్నవారికే ఆలయంలోనికి అనుమతి
- జనవరి 2నుండి 8వరకు అందరూ దర్శనానికి రావచ్చు
- సకలసౌకర్యాలు.. పూర్తిస్థాయిలో ఏర్పాట్లలో తలమునకలు

**తిరుమల,డిసెంబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలోపల వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి తొలిమూడురోజులు (ఈనెల 30,31-వైకుంఠ ఏకాదశి,ద్వాదశి,జనవరి 1)ఇప్పటికే జారీచేసిన టోకెన్లు కలిగిన భక్తులను మాత్రమే ఆలయంలోనికి అనుమతించేలా టిటిడి అధికారులు ఏర్పాట్లు చేపడుతున్నారు. ఆ మూడురోజులు 1.75లక్షల టోకెన్లను ఇడిప్లో ఇప్పటికే గత నెలలో జారీచేసిన విషయం విదితమే. రాజ్యాంగహోదాలోని ప్రముఖులు, మాజీమంత్రులు, ఎంపిలు స్వయంగా వారి కుటుంబసభ్యులతో వస్తే వారికి వైకుంఠద్వార దర్శనాలనుకల్పించేందుకు టిటిడి ఛైర్మన్ బిఆర్నాయుడు, ఇఒ అనిల్కుమార్సింఘాల్, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఏర్పాట్లు చేయిస్తున్నారు. ఎంతో కీలకమైన ఆ మూడురోజులు దర్శన టోకెన్లు లేని భక్తులు తిరుమలకు వచ్చినా వారిని ఆలయంలోనికి అనుమతించరు. స్థానికంగా ఉన్న ఆలయాలు, పుణ్యతీర్థాలను సందర్శించుకోవచ్చు. ఆలయం ముందు అఖిలాండం వద్ద కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకునేందుకు కూడా చర్యలు తీసుకుంటున్నారు. సాధారణంగానే వారాంతం శుక్ర,శని,ఆదివారాలతోబాటు ప్రత్యేక పర్వదినాల్లో తిరుమలకు 1.50లక్షలమందికి పైగానే భక్తులు వస్తున్నారు. అలాంటిది పవిత్రమైన ధనుర్మాసంలో వైకుంఠ ద్వారదర్శనాలకు భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేస్తారు. వీరం దరికీ సాధారణ సర్వ దర్శనం కల్పించడం క్లిష్టమని భావించిన టిటిడి బోర్డు పూర్తిగా ఆన్లైన్ లోనే టోకెన్లు జారీ చేసింది. అ లాగే జనవరి 2వతేదీ నుండి 8వరకు రోజుకు 15వేల 300 రూపా యలు ప్రత్యేక దర్శనాలు టిక్కెట్లు, వెయ్యి శ్రీవాణి దర్శన టిక్కెట్లును ఇప్పటికే టిటిడి జారీచేసింది. ఇక స్థానిక భక్తులకు జనవరి 6,7,8తేదీలకు సంబంధించి వైకుంఠ దర్శనాలకు రోజుకు ఐదువేలమందికి 30వతేదీ ఆన్లైన్లో టోకెన్లు జారీచేస్తోంది. పది రోజులకు కలిపి సు మారుగా 9లక్షల మంది భకు_లకు దర్శనాలు చేయిం చాలని లక్ష్యంగా నిర్ధేశించుకున్నారు.

**-జనవరి 2నుండి అందరికీ సర్వ దర్శనాలు:** తిరుమలేశుని ఆలయంలో ముక్తిమార్గం వైకుంఠద్వారం కోసం సామాన్యభక్తులు దక్షిణ భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక,కేరళ రాష్ట్రాలనుండి మహారాష్ట్ర నుండి కూడా భక్తులు పెద్దసంఖ్యలో తరలివస్తారు. ఇలా వచ్చే సామాన్యభక్తుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని టిటిడి అధికారులు పూర్తిగా అన్ని రకాల దర్శనాలను, ఆఫ్ లైన్లో టైమ్స్లాట్ టోకెన్లు కూడా రద్దుచేసింది. ఆస్థానంలో తిరుమలకు చేరుకున్న భక్తులను నేరుగా వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్ ద్వారా ఆలయం లోనికి అనుమతించ నున్నారు. ఏరోజుకారోజు సామాన్యభక్తులకు దర్శనాలు చేయించాలనే ప్రణాళికలు కూడా టిటిడి ఇఒ అనిల్కుమార్సింఘాల్, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఆలయ వర్గాలతో, విజిలెన్స్ అధికారులతో కలసి కార్యాచరణ రూపొందించారు. ఈ నేపథ్యంలో జనవరి 2వతేదీ నుండి 8వతేదీ వరకు వారంరోజులు వైకుంఠద్వార దర్శనాలను సామాన్యభక్తులకు నిరంతరాయంగా,ఎలాంటి ఇబ్బందులు అసౌకర్యం కలగకుండా చూడాలని నిర్ణయించారు. గత ఏడాది వరకంటే అమలైన విధానానికి భిన్నంగా ఈ ఏడాది పూర్తిగా ఆన్లైన్ విధానంలో ఇ డిప్ ద్వారా సర్వదర్శనం టోకెన్లు విడుదల చేయడం విశేషం.

# మంచుపొగల మధ్య భారీ ప్రమాదం

**వాహనాలను ఢీకొన్న కారు - పామిడి శివార్లలో దుర్ఘటన**
**వృద్ధదంపతుల మృతి - యువజంటకు తీవ్రగాయాలు**



సంఘటనా స్థలంలో పూర్తిగా ధ్వంసమైన కారు

**పామిడి, డిసెంబర్ 20 ప్రభాతవార్త** పట్టణ శివారు ప్రాంతం నీలూరు క్రాస్ జాతీయరహదారిపై శనివారం వేకువజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకోగా కర్ణాటక చిక్బళ్ళాపూర్ వాసులైన ఏ.ఆర్.వెంకటాచార్ (66) అతని భార్య గీతమ్మ (58) దుర్మరణం చెందగా వారి కుమారుడు విష్ణు, డ్రైవర్ నరసింహ తీవ్రగాయాలపాలవ్వగా కోడలు అక్షిత స్వల్పగాయాలతో ప్రమాదం నుండి బయటపడ్డారు. సంఘటనకు సంబంధించి మృతుల బంధువులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలిలావున్నాయి.. కర్ణాటక చిక్బళ్ళాపూర్ ప్రాంతం గావిగానహళ్ళికి చెందిన ఏ.ఆర్.వెంకటాచార్ అతని భార్య గీతమ్మ వారి కుమారుడు కోడలు విష్ణు అక్షిత చిక్బళ్ళాపూర్ నుండి కారులో మంత్రాలయం వెళ్తుండగా నీలూరు క్రాస్ వద్ద వేకువజామున మంచుపొగలు అలుముకోవటం డ్రైవర్ నరసింహకు ముందు ఆగివున్న వాహనం కనిపించకపోవటంతో ఢీ వేగంగా ఢీ కొట్టడంతో కారు ముందుభాగం పూర్తిగా ధ్వంసమైందన్నారు. ఘటనలో ఏ.ఆర్.వెంకటాచార్ అతని భార్య గీతమ్మ అక్కడికక్కడే మృతి చెందగా తీవ్రంగా గాయపడ్డ విష్ణు, నరసింహలను గుత్తి, అనంతపురం ప్రభుత్వాసుపత్రులకు తరలించి పోస్టుమార్టం నిమిత్తం మృతి చెందిన వారి మృతదేహాలను పామిడి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. విష్ణు, నరసింహలు అపస్మారక స్థితిలో ఉన్నారని తెలిపారు. ఏ.ఆర్.వెంకటాచార్ వారి ప్రాంతంలోని ఆంజనేయస్వామి దేవాలయం అర్చకులు కాగా విష్ణు బెంగుళూరులో సాఫ్ట్వేర్ ఉద్యోగి అని తెలియజేశారు. వేకువజామున దట్టంగా అలుముకున్న పొగమంచే ప్రమాదానికి ప్రధాన కారణం అంటూ పలువురు చర్చించుకుంటుండటం గమనార్హం. విషయం తెలుసుకున్న అనంతపురం ఎస్పీ జగదీష్ సంఘటనా స్థలాన్ని పరిశీలించి సంఘటన జరిగిన తీరుపై డిఎస్పీ శ్రీనివాస్, ఇన్చార్జ్ సిఐ ప్రవీణ్కుమార్, ఎస్ఐ రవిప్రసాదు అడిగి తెలుసుకుంటూ రోడ్డు ప్రమాదాల నివారణపై పలు సూచనలు చేశారు. జరిగిన సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేస్తున్నారు.

# రాష్ట్రంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసులకు ఎబిసిడి అవార్డులు

- పోలీసు ప్రధాన కార్యాలయంలోఎబిసిడి పురస్కారాల కార్యక్రమం
- విజేతలను సత్కరించిన డిజిపి హరీశ్ కుమార్ గుప్తా
- మూడు త్రైమాసికాలకు గాను 13 కేసులను ఉత్తమమైనవిగా ఎంపిక

**విజయవాడ,డిసెంబరు 20,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన పోలీసులకు ఏబీసీడీ అవార్డులను డీజీపీ హరీష్కుమార్ గుప్తా ప్రకటించారు.ఏపీ పోలీసు ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అవార్డు గ్రహీతలకు డీజీపీ స్వయంగా వాటిని అందజేశారు.గత మూడు త్రైమాసికాలకు గాను 13 కేసులను ఉత్తమమైనవిగా ఎంపిక చేశారు.సంబంధిత కేసులను సమర్థవంతంగా నిర్వహించిన అధికారులకు అవార్డులు ప్రకటించారు.ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖలో నేర పరిశోధన విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు 2025 సంవత్సరానికి గాను "అవార్డ్ ఫర్ బెస్ట్ ఇన్ క్రైమ్ డిటెక్షన్ (ఏబీసీడీ) పురస్కారాలను ప్రదానం చేశారు. డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా విజేతలకు అవార్డులతో పాటు నగదు బహుమతి, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ ఏడాది మూడు త్రైమాసికాలకు సంబంధించి నేర పరిశోధనలో ఉపయోగించిన సాంకేతిక పద్ధతులు, వినూత్న విధానాలపై సీఐడీ డీజీపీ రవిశంకర్ అయ్యన్నార్ సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఇందులో భాగంగా మొదటి త్రైమాసికంలో 4, రెండో త్రైమాసికంలో 4, మూడో త్రైమాసికంలో 5 చొప్పున మొత్తం 13 కేసులను అత్యుత్తమమైనవిగా ఎంపిక చేశారు. ఈ కేసులను ఛేదించడంలో విశేష ప్రతిభ చూపిన అధికారులను ఏబీసీడీ అవార్డులకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా మాట్లాడుతూ.. పోలీసు సిబ్బంది తమ వృత్తి నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగుపరుచుకోవాలని సూచించారు. నేర పరిశోధనలో ఉత్తమ పనితీరు కనబరిచిన వారిని గుర్తించి ప్రోత్సహించడం ద్వారా మిగతా సిబ్బందికి కూడా స్ఫూర్తినిచ్చినట్లు అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

# రౌడీషీటర్లపై పిడి చట్టం



**డిజిపి హరీష్కుమార్ గుప్తా**

**విజయవాడ, డిసెంబరు 20,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని ప్రతి రౌడీషీటర్ కదలికలపై నిఘా పెట్టామని డీజీపీ హరీష్కుమార్ గుప్తా తెలిపారు. వారు తీరు మార్చుకోకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ మేరకు డీజీపీ కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది..కరుడుగట్టిన రౌడీషీటర్లపై పీడీచట్టం ప్రయోగించబోతున్నట్లు ఆయన వివరించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రౌడీల రాష్ట్ర బహిష్కరణకూ చర్యలు చేపడుతున్నట్లు డీజీపీ హరీష్ గుప్తా తెలిపారు. ఎన్ని కేసులు నమోదు చేసినా, ఎన్నిసార్లు అరెస్టు చేసినా తీరు మార్చుకోకుండా పదే పదే నేరాలకు పాల్పడుతున్న కరడుగట్టిన రౌడీషీటర్లపై రాష్ట్ర ప్రభుత్వం పీడీ చట్టం (ఆంధ్రప్రదేశ్ ప్రివెన్షన్ ఆఫ్ డేంజరస్ యాక్టివిటీస్ చట్టం1986 (ప్రమాదకర కార్యకలాపాల నియంత్రణ చట్టం) ప్రయోగిస్తోంది. ఏదైనా కేసులో అరెస్టు చేసినా కొన్ని రోజులకే బెయిల్పై బయటకు వచ్చేసి పేట్రేగిపోతున్న రౌడీలను ఏడాదిపాటు జైలుకే పరిమితం చేసేందుకు ఈ చట్టాన్ని వాడుతోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకూ సుమారు 220 మంది రౌడీషీటర్లపై పీడీ చట్టాన్ని ప్రయోగించారు. రాష్ట్ర వ్యాప్తంగా 26,518 మంది రౌడీలు ఉండగా ఈ ఏడాది 153 మందిపై పీడీ చట్టం ప్రయోగించారు. అత్యధికంగా బాపట్ల జిల్లాలో 36 మందిపై, ఎన్టీఆర్ జిల్లాలో 23, గుంటూరులో 20, విశాఖపట్నంలో 14, ప్రకాశంలో 12, పల్నాడు, నెల్లూరుల్లో వెరో 10 మంది రౌడీషీటర్లపై పీడీ చట్టం ప్రయోగించారు. 11,728 మందిని బౌండోవర్ చేశారు. నంద్యాల, కర్నూలు, కృష్ణా, అన్నమయ్య, చిత్తూరు, కాకినాడ, అనకాపల్లి, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో ఒక్కరిపైనా ఈ చట్టం ప్రయోగించలేదు. గత ఆరు నెలల్లో కనీసం మూడు తీవ్ర నేరాల కేసులు నమోదైన రౌడీషీటర్లను గుర్తించి, వారిలో కరుడుగట్టిన వారిపై పీడీ చట్టం ప్రయోగిస్తున్నారు. ఈ చట్టం ప్రకారం నాటుసారా, అక్రమ మద్యం, మాదకద్రవ్యాల తయారీ, సరఫరా, రవాణా, ఎగుమతి, దిగుమతిదారులు, విక్రయదారులు, బందిపోటు దొంగతనాలకు పాల్పడే ముఠాలు, మానవ అక్రమరవాణాదారులు, భూకబ్జాదారులు, ఇతర వ్యవస్థీకృత, తీవ్ర నేరాలకు పాల్పడేవారిని ముందస్తుగా నిర్బంధించేందుకు అవకాశముంది. ఎస్పీల సిఫార్సుల మేరకు కలెక్టర్లు, పెద్ద నగరాల్లో నేరుగా పోలీస్ కమిషనర్లే పీడీ యాక్ట్ కింద ఉత్తర్వులిస్తున్నారు. వాటికి ఆమోదం తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులిస్తోంది. ఎవరిపైనైనా ఈ చట్టాన్ని ప్రయోగిస్తే వారు గరిష్ఠంగా ఏడాదిపాటు జైల్లో ఉండాల్సిందే. బెయిల్కూ అవకాశం ఉండదు.

# ఎన్టీఆర్ భవన్లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు..

- కూటమి పాలనలో అన్ని మతాలకు సమన్యాయం - క్రైస్తవ సోదరులకు అనేక సంక్షేమ కార్యక్రమాలు: పొలిట్ బ్యూరో సభ్యుడు వర్లరామయ్య



ఎన్టీఆర్ భవన్ లో ఘనంగా క్రిస్మస్ వేడుకల్లో మాట్లాడుతున్న పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య

**విజయవాడ,డిసెంబరు 20,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం కేంద్ర కార్యాలయంలో అత్యంత సంతోషకరంగా సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. క్రైస్తవ మత ప్రబోధకుల మధ్య పార్టీ సీనియర్ నాయకులు ఎమ్మెల్యే నక్క ఆనంద బాబు, పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, లిడ్ క్యాప్ ఛైర్మన్ పిల్లి మాణిక్యా రావు, మాదిగ కార్పొరేషన్ ఛైర్మన్ ఉండవల్లి శ్రీదేవి, తదితర నాయకుల ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. బైబిల్ సందేశం ఇచ్చిన వాక్యోపదేశకులు దైవ వాక్యాన్ని విపులంగా వివరించి ఆహూతులందరికీ ప్రభువు ఈ లోకానికి వచ్చిన ప్రాశస్త్యాన్ని వివరించారు. ఇదిలో ప్రజలందరికీ కలుగుకొను మహా శుభవార్త.. దావీదు పట్టణమందు రక్షకుడు నేడు మీ కొరకు పుట్టియున్నాడు ఆయనే ప్రభువైన క్రీస్తు" అని వ్యాఖ్య సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా ఏసుక్రీస్తును కీర్తిస్తూ పాటలు పాడగా.. ఆవరణం మారుమోగింది. ఈ కార్యక్రమంలో పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ అధినేత మాన్య శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు లౌకిక వాదానికి (సెక్యులరిజం) ప్రాధాన్యత ఇస్తున్నారని, అన్ని మతాలను సమ దృష్టితో చూస్తున్నారని పేర్కొన్నారు. మతాల విషయంలో మైనార్టీ, మెజారిటీ అనే వ్యత్యాసం చంద్రబాబు గారి ఆలోచనలో ఉండదని వివరించారు. చంద్రబాబు గారి పాలనలో అన్ని మతాల వారు నిర్భయంగా గుండెల మీద చేతులు వేసుకొని ఉంటున్నారని తెలియజేశారు. ముఖ్య అతిథి ఎమ్మెల్యే నక్క ఆనంద బాబు మాట్లాడుతూ... ప్రపంచ వ్యాప్తంగా అత్యధికులు ఆరాధించే ప్రభువు ఏసుక్రీస్తుని ఆయన బోధనలు సర్వదా ఆచరణీయమని తెలియజేశారు. అన్ని మతాల వారికి కూటమి ప్రభుత్వంలో సమ న్యాయం లభిస్తుందని.. ప్రత్యర్థుల మాయ మాటలు నమ్మొద్దని వ్యాఖ్యానించారు. పిల్లి మాణిక్య రావు , ఉండవల్లి శ్రీదేవి మాట్లాడుతూ పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకలు ఇంత ఉత్సాహంగా క్రైస్తవ సోదరులు తరలి రావడం తెలుగుదేశం పార్టీ పట్ల వారికి ఉన్న అభిమానం తెలియజేస్తుందన్నారు. చివరిగా ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పాస్టర్ కుమార్ ముగింపు ప్రార్థన చేసి ఆహూతులందరికీ ఆశీస్సులు తెలియజేశారు. ఈ సందర్భంగా పెద్ద క్రిస్మస్ కేక్ కట్ చేశారు. వచ్చిన వారందరికీ మీఠాయిలు పంచి ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. కార్యక్రమంలో పార్టీ పెద్దలతో పాటు, పాస్టర్స్, పార్టీ కార్యకర్తలు, రాష్ట్ర మీడియా కో ఆర్డినేటర్ నరేంద్ర బాబు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రాకెట్ ప్రయోగాల్లో ఇస్రో సెంచరీ

**- శ్రీహరికోట వేదికగా 24న ఎల్వీఎం3-ఎం6 ప్రయోగం**

**సూళ్లూరుపేట, డిసెంబర్ 20 ప్రభాతవార్త** అంతరిక్ష ప్రయోగాల్లో ఇస్రో సెంచరీ మైలురాయిని చేరుకోనుంది. ఈ నెల 24న ఎల్వీఎం3-ఎం6 రాకెట్ ద్వారా బ్లూబర్డ్ ఉపగ్రహ ప్రయోగం ఇందుకు మార్గం సుగమం చేయనుంది. అమెరికాలోని టెక్సాస్లో గల ఎఎస్టీ స్పేస్ మొబైల్ రూపొందించిన బ్లూబర్డ్ బ్లాక్-2 ఉపగ్రహం శ్రీహరికోటలోని రెండవ ప్రయోగ వేదిక నుండి ఈ నెల 24న ఉదయం 8 గంటల 50 నిమిషాలకు నింగిలోకి పంపేందుకు ఇస్రో సన్నాహాలు చేస్తోంది. ఎల్వీఎం3-ఎం6 రాకెట్ ద్వారా 6,500 టన్నులు బరువు ఉన్న బ్లూబర్డ్ బ్లాక్-2 ఉపగ్రహాన్ని లియో ఆర్బిట్లోకి ప్రవేశపెట్టనున్నారు. ఇస్రో చరిత్రలో అత్యంత బరువైన ఉపగ్రహ ప్రయోగమిది. ఇస్రో బాహుబలిగా పేరొందిన ఎల్వీఎం3-ఎం6 రాకెట్ ఇందుకు దోహదపడుతుంది. సాలిడ్ స్ట్రాపాన్ మోటార్లు (ఎస్200), ఒక లిక్విడ్ కోర్ స్టేజ్ (ఎల్110), ఒక క్రయోజెనిక్ అప్పర్ స్టేజ్ (సి25) వంటి మూడు దశలు గల రాకెట్ ఇది. 640 టన్నుల లిఫ్ట్ ఆఫ్ ద్రవ్యరాశి, 43.5 మీటర్ల ఎత్తు, జియో సింక్రోనస్ ట్రాన్స్ఫర్ ఆర్బిట్ (జిటిఒ)కు 4,200 కిలోల పేలోడ్ సామర్థ్యం కలిగి ఉంటుంది. ఎల్వీఎం3 రాకెట్ గతంలో చంద్రయాన్-2, చంద్రయాన్-3, 72 ఉపగ్రహాలను మోసుకెళ్లి వన్ వెబ్ మిషన్ను విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టి ఉంది. నవంబర్ 2వ తేదీన ఎల్వీఎం3-ఎం5 ద్వారా సీఎంఎస్03 ఉపగ్రహాన్ని రోదసిలోకి విజయవంతంగా పంపి ఉన్నారు. ప్రస్తుతం ఎల్వీఎం3-ఎం6 ద్వారా బ్లూబర్డ్ బ్లాక్-2 ఉపగ్రహాన్ని భూస్థిర కక్ష్యలోకి పంపుతున్నారు.

# ఎంజిఎన్ఆర్ఇజిఎ పేరు మార్పు గాంధీని అవమానపర్చటమే :సీపీఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ

**విజయవాడ,డిసెంబరు 20,ప్రభాతవార్తప్రతినిధి:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజిఎన్ఆర్ఇజిఎ) పేరు మార్పు, సవరణ బిల్లును పార్లమెంటులో మోదీ ప్రభుత్వం ఆమోదం తెలిపి, పార్లమెంట్ సాక్షిగా మహాత్మా గాంధీని అవమానించిందని సీపీఐ జాతీయ కార్యదర్శి కె రామకృష్ణ తెలిపారు. విజయవాడలోని దాసరి భవన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో పేద ప్రజల ఉపాధిని దెబ్బ తీయడానికి, గ్రామీణ వ్యవసాయ కార్మికులకు ఉపాధి లేకుండా చేయడానికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు వ్యతిరేకంగా ఈ నెల 22న దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో వామపక్ష పార్టీల ఆధ్వర్యాన నిరసన కార్యక్రమాలు పెద్దయెత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 20 ఏళ్లుగా గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా వ్యవసాయ కూలీలు, చేతి వృత్తిదారులు ఉపాధి పొందుతున్నారన్నారు.

# రాజకీయపార్టీల ప్రతినిధులు బిఎల్ఎజాబితా ఇవ్వాలి

**తిరుపతి,డిసెంబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతినియోజకవర్గంలో అన్ని రాజకీయపార్టీల ప్రతినిధులు బూత్లెవెల్ ఏజెంట్ల జాబితాను అందజేయాలని తిరుపతి నియోజకవర్గ ఓటరునమోదు అధికారి,కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గుర్తింపు పొందిన రాజకీయపార్టీల ప్రతినిధులతో ఆమె శనివారం సమావేశం నిర్వహించారు. బూత్లెవెల్ ఏజెంట్ల జాబితాను వీలైనంత త్వరగా అందజేయాలని నియోజకవర్గ ఓటరు నమోదు అధికారిణి కోరారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ -2026 పై ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. ఈ సమావేశంలో తహశీల్దార్ సురేష్బాబు, వివిధ రాజకీయపార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## ఆళ్వార్ల దివ్యప్రబంధ పాశురాలు పారాయణం



**తిరుమల,డిసెంబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:** ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశికి ముందు 12మంది ఆళ్వార్లు రచించిన దివ్యప్రబంధ పాశురాలను తిరుమలేశుని ఆలయంలో జీయంగార్లు పారాయణం చేస్తున్నారు. ఎంతోపవిత్రమైన శనివారం సాయంత్రం ఆలయంలోపల రంగనాయకుల మండపంలో పెద్దజీయంగారు, చిన్నజీయం గారు, వేదపండితులు అధ్యయనోత్సవాలు నిర్వహించారు. వైకుంఠ ఏకాదశికి 11రోజుల ముందు ఈ అధ్యయనోత్సవాలు మొదలవుతాయి. పగల్పత్తు,రాపత్తుగా పిలుస్తారు. ఈ వేడుకల్లో పెద్దజీయర్స్వామి,చిన్నజీయర్స్వామి, టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, వేదపండితులు పాల్గొన్నారు.

## ధనుర్మాసంలో గోవిందనామంతో మార్మోగిన ఆధ్యాత్మిక నగరం



**తిరుపతి,డిసెంబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మికనగరం తిరుపతిలో సర్వమానవాళి శ్రేయస్సుకోరుతూ రాయలసీమ రంగస్థలి ఆధ్వర్యంలో ప్రతి శనివారం చేపట్టే నగరసంకీర్తన నిరంతరాయంగా కొనసాగుతోంది. పవిత్రమైన ధనుర్మాసంలో శనివారం వేకువజామున గోవిందరాజస్వామి ఆలయ పరిసరాల్లో భజనకళాకారులు, రంగస్థలి కళాకారులు భక్తితో ఆధ్యాత్మిక వాతావరణంలో భజనలు చేశారు. నగరం భక్తితో పులకించింది. ధనుర్మాసంలో వివిధ వేషధారణలు ధరించి కళాకారులు ఉదయం వేళ నగరసంకీర్తన,మంగళవాయిద్యాలతో ప్రజలను ఆధ్యాత్మికతవైపు తీసుకురావడం శుభపరిణామంగా మారింది.అనంతరం నగరసంకీర్తనతో ప్రసాదాలు పంపిణీచేశారు. రాయలసీమ రంగస్థలిఛైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి, భజనమండళ్ల కళాకారులు తొండమనాటి సుబ్రమణ్యంరెడ్డి, సునీల,మునికుమారి, పద్మ, కల్పన, ఉషారాణి, భారత్, పార్వతి, ధనలక్ష్మి, నిర్మలవాసురెడ్డి, మునినాథరెడ్డి, కస్తూపద్మనాభం, రాజశేఖర్రెడ్డి తదితరులు తిరునామం ధరించి భజనలు చేసుకుంటూ ఆధ్యాత్మిక చింతనతో కదిలారు. భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

## శ్రీవారి సేవలో పరిపూర్ణానందస్వామి



**తిరుమల,డిసెంబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన ధనుర్మాసం శనివారంఉదయం తిరుపతి జిల్లా ఏర్పేడులోని వ్యాసాశ్రమం మఠాధిపతి పరిపూర్ణానందగిరిస్వామి శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. శనివారం ఉదయం ఆలయం వద్దకు విచ్చేసిన స్వామికి టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ,ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, అర్చకులు ఆలయ సాంప్రదాయంగా స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకున్న స్వామి తొలుత ధ్వజస్తంభానికి నమస్కరించారు. ఆనందనిలయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. రంగనాయకులమండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.


## గువాహతిలో 25 ఎకరాల్లో టిటిడి దివ్యక్షేత్రం

**- అసోం భక్తులకు చేరువగా శ్రీవేంకటేశ్వరస్వామి**



**తిరుమల,డిసెంబర్ 20ప్రభాత వార్తప్రతినిధి:** అఖిలాండ కోటిబ్రహ్మాండ నాయకుడు..కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాలను దేశవిదేశాల్లోనూ నిర్మించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచనలతో తలపెట్టిన తిరుమల తిరుపతిదేవస్థానం అందుకు అనుగుణంగా అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు లేఖలు రాసింది. అస్సాం రాష్ట్రం గౌహతిలో 25 ఎకరాల స్థలంలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాన్ని,ధార్మిక కార్యక్రమాలతో కూడిన దివ్యక్షేత్రాన్ని నిర్మించేందుకు సహకారం అందిస్తామని అస్సాం ప్రభుత్వం టిటిడికి లేఖ ద్వారా తెలియజేసింది. త్వరలోనే అవసరమైన ప్రణాళికలు,కార్యాచరణ సిద్ధంచేసే దిశగా టిటిడి అడుగులు వేయనుంది. దేశంలోని ఈశాన్యరాష్ట్రాల్లో శ్రీవారి ఆలయాలను నిర్మించే దిశగా కీలక ముందడుగు వేసింది. గౌహతి నగరంలో శ్రీవేంకటేశ్వర దివ్యక్షేత్రం నిర్మాణానికి అవసరమైన 25ఎకరాల భూమిని కేటాయించేందుకు అస్సాం ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గౌహతి సమీపంలోని సిల్చార్ ,డిబ్రూగఢ్నగరాల్లో 25 ఎకరాలు కేటాయిస్తున్నట్లు అస్సాం ముఖ్యమంత్రి డాక్టర్ హిమంత బిశ్వశర్మద్వారా ప్రభుత్వ అదనపు ప్రధాన కార్యదర్శి కెకే ద్వివేది తెలిపారు. ఈశాన్యరాష్ట్రాల్లో గౌహతి ప్రధాన కేంద్రంగా ఉన్నందున భక్తుల సౌకర్యాలు,నిత్యఅన్నదానం,ధార్మిక కార్యక్రమాలు నిర్వహణకు దివ్యక్షేత్రం నిర్మాణానికి 25 ఎకరాల భూమిని కేటాయించింది. భూమి కేటాయింపుకు సంబంధించి విధివిధానాలు పూర్తిచేసే ఈశాన్యభారతదేశంలో తొలి శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణ పనులను త్వరలోనే ప్రారంభించేందుకు అస్సాం ప్రభుత్వంలో సమన్వయం చేసుకుంటామని టిటిడి ఛైర్మన్ బిఆర్నాయుడు తెలిపారు.

## శ్రీవారి సేవలో తెలంగాణ హైకోర్టు జడ్జి



**తిరుమల,డిసెంబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని శనివారం ఉదయం తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎస్.చలపతిరావు కుటుంబంతో కలసి దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం అందించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారి ఆశీస్సులందరిపై కలగాలి: ప్రముఖులు



**తిరుమల,డిసెంబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి కరుణాకటాక్షాలు, ఆశీస్సులు ప్రజలందరిపై కలగాలని పలువురు ప్రముఖులు ఆకాంక్షించారు. దేవదేవునిఆశీస్సులతో అందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని తెలిపారు. శనివారం ఉదయం నైవేద్యవిరామసమయంలో సిఇఒ. ముఖేశ్కుమార్మీనా, ఇండియన్ రిసైటర్ మెరారి బాపు, రాష్ట్రగ్రంథాలయసంస్థ సభ్యురాలు మాగ్ల పద్మజ కుటుంబంతో కలసి వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు. ధ్వజస్తంభానికి నమస్కరించి శ్రీవారిని దర్శించుకుని, మొక్కులు చెల్లించుకున్నారు.

## నేటి పల్స్పోలియో చుక్కలకు టిటిడి సిద్ధం

**తిరుమల,డిసెంబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:** దేశవిదేశాల నుండి శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి తిరుమలకు వచ్చిన యాత్రికుల్లో 0-5ఏళ్లలోపు చిన్నారులకు పల్స్పోలియో చుక్కలు వేయించేందుకు టిటిడి సిద్ధమైంది. ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను టిటిడి ఆరోగ్యవైద్య విభాగం ద్వారా చేపట్టారు. యాత్రికుల్లో,స్థానికుల్లో పల్స్పోలియో చుక్కలపై అవగాహన కల్పించేందుకు శనివారం ఉదయం తిరుమల బాలాజీనగర్లో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి సూచనలతో తిరుమల అశ్విని ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో వైద్యసిబ్బంది. విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇలా చేయండి.



ఇంట్లో చదువుకునే పిల్లలు ఉంటే.. పుస్తకాల్లో బొమ్మలు అంటించడం, ప్రాజెక్టులు వంటివి తప్పనిసరి. వీటికోసం గమ్ వాడక తప్పదు. చాలా సార్లు అవి గడ్డ కట్ట సమయానికి పనికి రాకపోవడం, పిల్లల చేతులకు అంటుకున్న చర్మం ఊడటం, అలర్జీలకు కారణమవ్వడం వంటివి గమనిస్తూనే ఉంటాం. ఇలాంటి తిప్పలు ఉండొద్దంటే.. ఇంట్లోనే ఈ జిగురును తయారు చేసుకుని చూడండి. ఒక చిన్నపాత్రలో టేబుల్ స్పూను పంచదార వేయాలి. దానిలో కొంచెం షాంపూ వేసి, పంచదార కరిగేదాకా గిలకొట్టండి. తరవాత స్పూను గోధుమపిండి చేర్చి, మరోసారి కలపండి. ఇది కాగితాలు, ఫొటోలు, ఛార్టులు వంటివి అంటించడంలో చక్కగా సాయపడుతుంది. చేతికి అంటినా సులువుగా పోతుంది. చర్మానికి హాని ఉండదు. ప్రయత్నించి చూడండి.

# నది వ్యర్థాలతో మ్యాట్ల తయారీ..



నదుల ఒడ్డున ఎన్నో నాగరికతలు వికసించాయి. కానీ ప్రస్తుతం మన అజాగ్రత్త వల్ల అవి కాలుష్య కాసారాలుగా మారుతున్నాయి. ఇందుకు తమిళ నాడులోని తామిరభరణి నది కూడా మినహాయింపు కాదు. మానవ, గృహవ్యర్థాలు, పారిశ్రామిక మురుగుతో పాటు గుడికి వచ్చే భక్తులు పారేసే పాత దుస్తులతో ఇది ఉక్కిరిబిక్కిరవుతోంది. ఈ పరిస్థితిని ఓ ఎన్జీవో సహకారంతో స్థానిక మహిళలు మారుస్తున్నారు. ముఖ్యంగా పాత దుస్తులను ఉపయోగకరమైన వస్తువులుగా మార్చుతూ ఉపాధి పొందుతున్నారు. పొతిగై కొండల్లో పుట్టి, కరైయార్ అటవీ ప్రాంతం గుండా ప్రవహించి పాపనాశం, శ్రీవైకుంఠం మీదుగా పున్నక్కాయల్‌లో సముద్రంలో కలుస్తుంది తామిరభరణి. ఈ నదీ తీరంలో ఉన్న ప్రసిద్ధ ఆలయాల్లో పాపనాశం ఒకటి. పాపాలు కడిగేసే ప్రదేశంగా ఇది పేరు పొందడంతో భక్తులు స్నానం చేసి పాత దుస్తుల్ని నదిలో వదిలేస్తారు. ముఖ్యంగా అమావాస్య వచ్చిందంటే చాలు.. ఆ రోజు ఆ నదిలో దుస్తులు కుప్పలు కుప్పలుగా కనిపిస్తాయి. మొత్తం 128 కిలోమీటర్లు ప్రవహిస్తుంది. నగరాల్లో సరైన మురుగునీటి వ్యవస్థ లేకపోవడం, ఇళ్ల నుంచి వచ్చే వ్యర్థాలు నదిలో కలవడం వల్ల అది కాలుష్యం అవుతోంది. ప్రజల ఆరోగ్యానికి నడుం బిగించాయి. ముఖ్యంగా ఓ ఎన్జీవో మహిళల నేతృత్వంలో దీన్ని శుభ్రపరచడంతో పాటు మళ్లీ వినియోగంలోకి తీసుకురావాలని సంకల్పించింది. వాటిని సేకరించి మ్యాట్‌లను తయారుచేస్తోంది. ముఖ్యంగా పాపనాశం శివాలయ పరిసరాల్లో అమావాస్య వచ్చేసరికి భక్తులు పితృదేవతలకు తిథులు నిర్వహిస్తుంటారు. స్నానం చేసి ఆ దుస్తుల్ని నదిలో విడుస్తుంటారు. దాంతో అవి పెద్ద ఎత్తున నదిలో పేరుకుంటున్నాయి. ఈ పరిస్థితిలో మార్పు తేవడానికి ఓ ఇనుప మెష్‌ని ఏర్పాటు చేశారు. తర్వాత నదిలో తేలే బట్టల్ని సేకరించి, శుభ్రం చేసి ఆరబెట్టి ఆ సంస్థను అప్పగిస్తారు. ఇవి నెలకు సుమారు పది టన్నుల వరకూ ఉంటాయి. వీటిల్లో కాటన్ చీరలు, ధోతీలు, లుంగీలు, స్కర్టులు మాత్రమే ఈ మ్యాట్‌లకోసం వాడతారు. పాలిస్టర్ డ్రెస్‌లను మెషీన్‌లో వేసి చిన్న ముక్కలుగా చేసి రీసైక్లింగ్ కోసం పంపుతారు. ప్రస్తుతం ఈ పనిలో 15 మందిమహిళలు పనిచేసునతన్నారు. వారిలో ఒకరైన పద్మ గతంలో చేసిన ఉద్యోగం వల్ల పిల్లల్ని చూసుకోవడం కష్టమయ్యేది. ఇప్పుడు పిల్లలకోసం మధ్యలో ఇంటికి,స్కూలుకి వెళ్లే అవకాశం దొరుకుతోంది. ఇది నాకు సౌకర్యంగా ఉంది. దీనికి తోడు మా నదీ శుభ్రపడుతోంది. ఇంతకన్నా సంతోషం ఏముంటుంది అని అంటారు. ఇక్కడ నెలకు సగటున 5000లకు పైగానే మ్యాట్లను తయారు చేస్తారు. ఆర్థిక భరోసానీ అందుకుంటున్నారు.



## తిరుప్పావై

### 6వ పాశురము



పుళ్ళుమ్ శిలుమ్బినగాణ్
పుళ్ళరైయిన్ కోయిలిల్
వెళ్ళై విళిశఙ్గిన్ పేరరవమ్
కేట్టిలైయో?
పిళ్ళాయ్ ఎళుందిరాయ్ పేయ్
ములై నంజుండు
కళ్ళచ్చగడమ్ కలక్కళియ
క్కాలోచ్చి,
వెళ్ళత్తరవిల్ తుయిలమర్ద్గ
విత్తినై,
ఉళ్ళత్తుక్కొండు మునివర్గళుమ్
యోగిగళుమ్,
మెళ్ళవెళున్ద అరియెన్ద పేరరవమ్
ఉళ్ళమ్‌పుకున్ద కుళిర్న్దేలో
రెమ్బావాయ్.

తెలతెలవారుతోంది. ఆహారము కొరకు కలకల రావముతో పక్షులు బయల్దేరినవి. అది గరుడవాహనుని ఆలయం. అందునుండి పెద్దనైన శబ్దముతో తెల్లని శంఖు మ్రోగుచున్నది. పూతన స్తనములోని విషము అరగిం చినవాడు, కృత్రిమ శకటమును తన కాలుతో నుగ్గు చేసిన వాడు. జగత్కారకుడు, శేషశయ్యపై యోగనిద్రలో ఉన్నవాడు, అటు వంటి విష్ణుదేవుని ధ్యానిస్తూ మునులు హరి హరి యని పెద్దశబ్దముతో నామసంకీర్తన చేస్తున్నారు. మేము వింటున్నాము. నీకు వినరావటం లేదా? అని గోపికలు తన తోటి గోపికను మేలుకొలుపుతున్నారు..

**ఫలం:** "భక్తులతో కలిసే భాగ్యం లభిస్తుంది"

# క్రిస్మస్ స్నోఫ్లేక్స్

ఇంటి ముందు స్టార్స్.. ఇళ్లల్లో క్రిస్మస్ ట్రీ.. సందడే సందడి. ఎప్పట్లాగే శాంటాక్లాజ్ అనేక కానుకలు తెస్తున్నాడు. మీరూ మీ వాళ్లకోసం డోనట్స్, కేక్స్, కుకీస్ లాంటి వంటలతో పసందైన విందు చేసేందుకు సిద్ధమయ్యే ఉంటారు. ఈ పండుగ మరింత సంతోషాలు పంచాలంటే ఈ ప్రత్యేక రెసిపీలు ప్రయత్నించండి.

## క్యారమెట్ క్యారమెట్ పుడ్డింగ్

**కావలసినవి:** చిక్కటి పాలు రెండు కప్పులు, కస్టర్డ్ పౌడర్ రెండు స్పూన్లు, పంచదార అర కప్పు, వెనీలా ఎక్స్‌ట్రా ట్రాక్ట్ చెంచా, యోగర్ట్ కప్పు,వెనీలా ఎసెన్స్ అర చెంచా



**తయారీ:** నాన్స్టిక్ పాన్‌లో పంచదార, కొన్ని నీళ్లు పోసి, మరిగించి క్యారమెల్ తయారు చేయాలి. బంగారు రంగులోకి మారాక.. మరో పాత్రలోకి తీసుకోవాలి. పాలు, యోగర్ట్, కస్టర్డ్ పౌడర్, వెనీలా ఎసెన్స్‌లను ఒకసారి గ్రైండ్ చేసి ముందు సిద్ధం చేసిన క్యారమెల్ ఉన్న పాత్రలో పోయాలి. దీన్ని సుమారుగా అరగంట సేపు ఆవిరి మీద ఉడికించాలి. చల్లారాక మూడు గంటలు ఫ్రిజ్లో ఉంచాలి. అంతే నోరూరించే క్యామెట్ పుడ్డింగ్ రెడీ..

## బెబింకా.



**కావలసినవి:** మైందాపిండి-పావుకిలో,కోడిగుడ్లు-10 పంచాదా- అర కిలో, కొబ్బరి పాలు-గ్లాసు, జాజికాయ పొడి- చిటికెడు. నెయ్యి-పావు కప్పు.

**తయారీ :** ఒక పాత్రలో మైదాపిండి కోడిగుడ్ల సొన, పంచదార, కొబ్బరి పాలు, జాజికాయ పొడి, చెంచా నెయ్యి వేసి బాగా కలపాలి. అవెన్‌లో పెట్టదగిన అడుగునకాస్త నెయ్యి రాయాలి. దాని మీద తయారు చేసుకున్న పిండిలో సంగం వేసి, సమంగా సర్ది,ర గోల్డెన్ బ్రౌన్ రంగు వచ్చేదాకా బేక్ చేయాలి. మిగిలిన పిండిని కూడా ఇలాగే బేక్ చేయాలి. చల్లారాక స్లైసులుగా కట్ చేసి వడ్డించండి.రోలర్ లేదంటే ఫోర్క్, లేదా కొత్త దువ్వెన సాయంతో చేయొచ్చు. అన్నీ అయ్యాక కడాయిలో నూనె కాగనిచ్చి, బంగారు రంగు వచ్చేదాకా వేయిస్తే సరిపోతుంది.

## జింజర్‌బ్రెడ్ స్నోఫ్లేక్స్ ..



**కావలసినవి:** మైదాపిండి 2 కప్పులు, అల్లం ముద్ద ఒకటిన్నర చెంచా, లవంగాల పొడి, దాల్చినచెక్క పొడి, బేకింగ్ సోడా, బేకింగ్ పౌడర్, జాజికాయ పొడి, ఉప్పు అర చెంచా చొప్పున, నూనె తగినంత, పంచదార పొడి రెండున్నర కప్పులు, సోయా మిల్క్, బెల్లం పాకం పావు కప్పు చొప్పున, ఎగ్ రీప్లేసర్ టేబుల్ స్పూన్, నిమ్మరసం ఒకటిన్నర చెంచా, ఆల్మండ్ ఎక్స్‌ట్రా ట్రాక్ట్ చెంచా, పంచదార ఐదున్నర కప్పులు, ఫుడ్ కలర్ చిటికెడు **తయారీ:** ఒక పాత్రలో మైదాపిండి, అల్లం ముద్ద, లవంగాల పొడి, దాల్చినచెక్క పొడి, బేకింగ్ సోడా, బేకింగ్ పౌడర్, జాజికాయ పొడి, ఉప్పు, నూనె, పంచదార పొడి వేసి ఎలక్ట్రిక్ మిక్సర్తో మూడు నిమిషాలు బీట్ చేయాలి. సోయా మిల్క్ పోసి మరోసారి బీట్ చేయాలి. ఈ పిండిని రెండు భాగాలుగా చేసి.. పాలిథిన్ కవర్ చుట్టి మూడు గంటలు ఫ్రిజ్‌లో ఉంచాలి. అవెన్ను 350 డిగ్రీ స్థాయి వరకూ ప్రీహీట్ చేయాలి. పిండిని కాస్త మందమైన రొట్టెల్లా వచ్చేట్టు.. చపాతీకర్రతో రోల్ చేయాలి. వాటిని కుకీ కటర్స్తో నచ్చిన ఆకృతుల్లోకి కట్ చేసి., బేకింగ్ షీట్ మీద అమర్చాలి. అలా అన్నీ సిద్ధమయ్యాక.. అవెన్లో బేక్ చేయాలి. ఫ్లేక్స్ సైజు, మందాలను బట్టి 8 నుంచి 12 నిమిషాలు పడుతుంది. ఇవి చల్లారేలోపు.. ఒక పాత్రలో ఎగ్ రీప్లేసర్ పొడి, కొన్ని నీళ్లు పోసి.. నాలుగు నిమిషాలు బీట్ చేయాలి. అందులో నిమ్మరసం, ఆల్మండ్ ఎక్స్‌ట్రా ట్రాక్ట్, పంచదార, ఫుడ్ కలర్ వేసి మెత్తగా అయ్యేదాకా కలపాలి. దీన్ని కోన్లో వేసి కుకీస్ మీద నచ్చిన డిజైన్లు వేయాలి.

## గ్వావా చీజ్



**కావలసినవి:** జామకాయలు కిలో, పంచదార అర కిలో, ఫుడ్ కలర్ చిటికెడు, నిమ్మరసం రెండు చెంచాలు, నెయ్యి మూడు చెంచాలు **తయారీ:** జామకాయలను కడిగి, తుడిచి నాలుగు భాగాలుగా కోయాలి. గింజలను తీసేసి, చిన్న ముక్కలుగా కోయాలి. అడుగు భాగం మందంగా ఉన్న పాత్రలో ఈ ముక్కలు వేసి, కొన్ని నీళ్లు పోసి మూత పెట్టి ఉడికించాలి. మెత్తగా మగ్గిన తర్వాత రెండు చెంచాల నెయ్యి, పంచదార, నిమ్మరసం కలపాలి. ఇంకో రెండు నిమిషాలు సన్న సెగ మీద ఉడికించి, దించాలి. ఒక ప్లేటులో మిగిలిన నెయ్యి రాసి జామకాయ మిశ్రమాన్ని సమంగా సర్దాలి. ముక్కలుగా కోసి గాలి చొరబడని పాత్రలో నిలవచేసుకోవాలి. ఈ గ్వావా చీజ్ డిజర్ట్ ఎంత రుచిగా ఉంటుందో, అంత ఆరోగ్యం కూడా.

**చెలిచిట్కా:**
ఈ కాలంలో అరచేతులకు కొబ్బరినూనెగాని, గ్లిజరిన్, రోజ్‌వాటర్, మిశ్రమంతో గాని మర్ధనం చేయండి.

## రంగవల్లి



- గరిమెళ్ల పద్మావతి
విశాఖపట్నం



15 చుక్కలు, 5 వరుసలు,
ఇటు అటు వదిలి 5 వరకు



**ముగ్గులకుఆహ్వానం:**

మా చిరునామా: ఎడిటర్, 'చెలి' వార్త, నం.396, లోయర్ ట్యాంక్ బండ్, డిబిఆర్ మిల్స్ పక్కన, హైదరాబాద్-80.
Gmail: cheli@vaartha.com

కృత్రిమ మేధతో రూపొందించిన ముగ్గులు

# తెర


## 'మోగ్లీ' సక్సెస్ చేసిన అందరికీ థాంక్ యూ

యంగ్ హీరో రోషన్ కనకాల లేటెస్ట్ వైల్డ్ బ్లాక్ బస్టర్ 'మోగ్లీ 2025'. జాతీయ అవార్డు గ్రహీత సందీప్ రాజ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించారు. డిసెంబర్ 13న వరల్డ్ వైడ్ విడుదలై వైల్డ్ బ్లాక్ బస్టర్‌గా అలరిస్తూ సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ థాంక్ యూ మీట్ నిర్వహించారు. సుప్రీం హీరో సాయిదుర్గ తేజ్ చీఫ్ గెస్ట్‌గా విచ్చేసిన ఈ వేడుక చాలా గ్రాండ్‌గా జరిగింది. థాంక్ యూ మీట్‌లో హీరో సాయి దుర్గతేజ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. మోగ్లీ లాంటి మంచి సినిమాని సపోర్ట్ చేసినందుకు థాంక్యూ. మోగ్లీ నాకు చాలా ఫేవరెట్.



చిన్నప్పుడు నుంచిఆ క్యారెక్టర్ చూస్తూ పెరిగా. ఈరోజు ఆ టైటిల్‌తో సినిమా రావడం అనేది చాలా ఆనందాన్ని ఇచ్చింది. హీరో రోషన్ కనకాల మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. నాకు సినిమా అంటే ప్రాణం పిచ్చి. మీరందరూ కూడా ఈ సినిమాని ఆదరించారు. సపోర్ట్ చేశారు. ప్రతి ప్రేక్షక దేవుడికి నా శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను. నిర్మాత టీజీ విశ్వప్రసాద్ మాట్లాడుతూ.. మా చిత్రానికి మంచి విజయాన్ని అందించిన ప్రేక్షకులకు మీడియాకి అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. మేము చిన్న సినిమాని తీసాం. కానీ ఆడియన్స్ చాలా పెద్ద సక్సెస్ ఇచ్చారు. డైరెక్టర్ హేమంత్ మధుకర్ మాట్లాడుతూ... ఈ సినిమాకి ఇంత పెద్ద సక్సెస్ ఇచ్చిన ఆడియన్స్‌కి థాంక్యూ. టీమ్ అందరికీ అభినందనలు.

## మోదీ బయోపిక్ "మా వందే"



ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బయోపిక్ ను "మా వందే" టైటిల్‌తో సిల్వర్ కాస్ట్ క్రియేషన్స్ బ్యానర్ పై నిర్మిస్తున్నారు ప్రొడ్యూసర్ వీర్ రెడ్డి.ఎం. ఈ చిత్రంలో నరేంద్ర మోదీ పాత్రలో మలయాళ స్టార్ హీరో ఉన్ని ముకుందన్ నటిస్తున్నారు. ఎన్నో పోరాటాల కన్నా తల్లి సంకల్పం గొప్పదనే సందేశాన్నిస్తూ ప్రధాని మోదీ జీవితాన్ని యదార్థ ఘటనల ఆధారంగా అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చేలా తెరకెక్కిస్తున్నారు దర్శకుడు క్రాంతికుమార్.సీహెచ్. ఈ రోజు "మా వందే" సినిమా పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైంది. ఈ రోజు నుంచే రెగ్యులర్ షూటింగ్ మొదలుపెడుతున్నట్లు మేకర్స్ వెల్లడించారు. ప్రధాని మోదీ వ్యక్తిగత, రాజకీయ జీవితంలోని విశేషాలన్నీ ఎంతో సహజంగా "మా వందే సినిమాలో చూపించబోతున్నారు. ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలోని టాప్ టెక్నీషియన్స్ పనిచేస్తున్న ఈ సినిమా అంతర్జాతీయ ప్రమాణాల తో, అత్యున్నత సాంకేతిక విలువలు, వీఎఫ్‌ఎక్స్‌తో రూపొందుతోంది. "మా వందే" చిత్రాన్ని పాన్ ఇండియా భాషలతో పాటు ఇంగ్లీష్ లోనూ రిలీజ్ చేయనున్నారు. ఎన్నో పోరాటాల కన్నా తల్లి సంకల్పం గొప్పదనే సందేశం "మా వందే" చిత్రంలో ప్రేక్షకుల్ని ఆకట్టుకోనుంది.

## ఘనంగా 'సోగ్గాడు' స్వర్ణోత్సవం



నటభూషణ్ శోభన్ బాబు కథా నాయకుడిగా రూపొందిన "సోగ్గాడు" చిత్రం 50 ఏళ్ల పూర్తి చేసుకుంటున్న సందర్భంగా సురేష్ ప్రొడక్షన్స్, అఖిల భారత శోభన్ బాబు సేవా సమితి ఆధ్వర్యంలో "సోగ్గాడు" సినిమా స్వర్ణోత్సవ కార్యక్రమం శుక్రవారం హైదరాబాద్ లోని కొమరం భీమ్ ఆదివాసీ భవన్ లో ఘనంగా జరిగింది. పలువురు ప్రముఖ నిర్మాతలు, దర్శకులు, హీరోయిన్స్, రచయితలు ఈ కార్యక్రమంలో అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రచయిత పరుచూరి గోపాలకృష్ణ మాట్లాడుతూ రచయితగా నన్ను నేను నమ్ముకుని 1975లో చిత్ర పరిశ్రమకు వచ్చాను. ఆ ఏడాది "సోగ్గాడు" సినిమా రిలీజైంది. ఆ సినిమా తర్వాత శోభన్ బాబు గారు హీరోగా ఒక్కో మెట్టు పైకి అధిరోహిస్తూ వెళ్లారు. శోభన్ బాబు గారికి మహిళా అభిమానులు ఎక్కువ. నా భార్య కూడా ఆయనకు అభిమాని. శోభన్ బాబు గారు ఎన్నో చిత్రాల్లో తన విశిష్ట నటనతో ఆకట్టుకున్నారు. నిర్మాత కేఎస్ రామారావు మాట్లాడుతూ శోభన్ బాబు గారు క్రమశిక్షణ కలిగిన హీరో. నిర్మాత ఎవరైనా బడ్జెట్ లోనే సినిమా పూర్తయ్యేలా చేసేవారు. సురేష్ ప్రొడక్షన్స్ అనే గొప్ప సంస్థను తీర్చిదిద్దారు. శోభన్‌బాబుగారి సినిమాల్లో పాడిన ప్రతి పాటా నా మదిలో ఇంకా మెదులుతూనే ఉన్నాయి. అన్నారు. నిర్మాత సురేష్ బాబు మాట్లాడుతూ సోగ్గాడు సినిమా మా సురేష్ ప్రొడక్షన్స్ సంస్థకు ఎంతో కీలకమైన మూవీ. 1964లో మా సంస్థ స్థాపించిన తర్వాత కొన్ని మూవీస్ చేస్తూ వచ్చాం. 75లో మా సంస్థకు మళ్లీ మంచి కమ్ బ్యాక్ ఇచ్చిన సినిమా సోగ్గాడు. ఈ సినిమా శోభన్ బాబు గారి కోసమే రాశారా అనిపిస్తుంది. ఆయన తన క్యారెక్టర్‌లో ఎంతో సహజంగా నటించారు.

## ప్రారంభమైన 'బొమ్మ హిట్'



చైల్డ్ ఆర్టిస్టుగా పలు సూపర్ హిట్ చిత్రాల్లో నటించిన అభినవ్ మణికంఠ హీరోగా నటిస్తున్న కొత్త సినిమా "బొమ్మ హిట్". ఈ చిత్రాన్ని అంజనీపుత్ర ఫిలింస్ బ్యానర్ లో ప్రొడక్షన్ నెంబర్ 1గా గుర్రాల సంధ్యారాణి నిర్మిస్తున్నారు. బొమ్మ హిట్ చిత్రంతో రాజేష్ గడ్డం దర్శకుడిగా పరిచయమవుతున్నారు. పూజా యడం హీరోయిన్ గా నటిస్తోంది. కాగా ఈ చిత్రం నేడు పూజా కార్యక్రమాలతో హైదరాబాద్‌లో ప్రారంభమైంది. అనంతరం మూవీ హైలైట్స్‌ను ఈ రోజు ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో చిత్ర బృందం తెలిపారు. ఈ కార్యక్రమంలోహీరో అభినవ్ మణికంఠ మాట్లాడుతూ ఇది హీరోగా నాకు రెండో సినిమా. ఫస్ట్ ఫిలిం వర్క్స్ జరుగుతున్నాయి. డైరెక్టర్ రాజేష్ గడ్డం మాట్లాడుతూ బొమ్మ హిట్ మూవీతో నేను దర్శకుడిగా టాలీవుడ్ లోకి వస్తుండటం సంతోషంగా ఉంది. మా ప్రొడ్యూసర్స్ సంధ్యారాణి గారు ఎంతో సపోర్ట్ చేస్తున్నారు. నిర్మాత గుర్రాల సంధ్యారాణి మాట్లాడుతూ మా అంజనీపుత్ర ఫిలింస్ బ్యానర్ పై ప్రొడక్షన్ నెంబర్ 1 గా బొమ్మహిట్ సినిమాను నిర్మిస్తున్నాం. దర్శకుడు రాజేష్ మంచి కథ చెప్పాడు. బలమైన ఈ కథను బాగా తెరకెక్కిస్తే తప్పకుండా హిట్ మూవీ అవుతుంది.

## 'సన్ ఆఫ్' మూవీ టీజర్ లాంచ్




సాయి సింహాద్రి సైన్మా పతాకంపై నిర్మాత సాయి సింహాద్రి హీరోగా నటిస్తూ... నిర్మించిన చిత్రం "S/O"(సన్ ఆఫ్). బత్తల సతీష్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో సీనియర్ నటుడు వినోద్ కుమార్ కీలక పాత్రలో నటించారు. ఈ చిత్రం టీజర్ ను శుక్రవారం విడుదల చేశారు.దర్శకుడు సతీష్ మాట్లాడుతూ... "ఈ చిత్రం వినోద్ కుమార్ గారికి కం బ్యాక్ అవుతుంది. కచ్చితంగా ఆయన ఆల్బమ్ లో ఓ 'మామ గారు' చిత్రం లాగా ఈ సినిమా కూడా ఉండిపోతుంది. నేను చెప్పిన ప్రతి సన్నివేశానికి ఆయన ఒప్పుకుని ఎంతో స్ట్రాంగ్ గా నటించారు. మా హీరో సాయి సింహాద్రి కూడా నన్ను నమ్మి అమెరికా నుంచి వచ్చి ఈ సినిమా చేశారు. ఆయనకోసం ఎంతో కష్టపడి ఈ సినిమా తీశాం. కొడుకు తండ్రి మీద ఎందుకు కేసు వేశాడు అనేది చాలా స్ట్రాంగ్ గా చూపించాం' అన్నారు హీరో సాయి సింహాద్రి మాట్లాడుతూ... "ఎప్పటి నుంచో ఇలాంటి కథను తెరమీద చూపించాలి అని వుంది. ఈ కథ రియల్ లైఫ్ లో నాకూ, మా నాన్నకు కనెక్ట్ అవుతుంది. ఈ సందర్భంగా సీనియర్ నటుడు వినోద్ కుమార్ మాట్లాడుతూ... 'సన్ ఆఫ్' మూవీ ఒక రెగ్యులర్ ఫార్మాట్ సినిమా కాదు.. ఇది స్క్రీన్ ప్లే బేస్డ్ మూవీ. రెగ్యులర్ లైఫ్ లో ఓ తండ్రి, కొడుకుల మధ్య సాగే స్టోరీ ఇది.

## 'ఈషా' మేకర్స్‌వీడియో విడుదల



డిసెంబర్ 25న ప్యూర్ ఫియర్ అండ్ ఎడ్జ్ఆఫ్‌దిసీట్ ఎక్స్‌పీరియెన్స్ లోడింగ్ ఇటీవల లిటిల్‌హార్ట్స్, రాజు వెడ్స్ రాంబాయి లాంటి సూపర్‌హిట్ కల్ట్ చిత్రాలను ప్రేక్షకులకు అందించిన బన్నీవాస్, వంశీ నందిపాటి ద్వయం తాజాగా 'ఈషా' పేరుతో ఓహారర్ థ్రిల్లర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకరాబోతున్నారు. వంశీ నందిపాటి ఎంటర్ టైన్ మెంట్స్, బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్స్ పై వంశీ నందిపాటి, బన్నీ వాస్ గ్రాండ్‌గా ఈ చిత్రాన్నిడిసెంబరు 25న చిత్రాన్ని థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. ఇటీవల రాజు వెడ్స్ రాంబాయి చిత్రంతో సూపర్‌హిట్ కొట్టిన అఖిల్‌రాజ్‌తో పాటు త్రిగుణ్ హీరోలుగా నటిస్తున్న ఈ చిత్రంలో హెబ్బాపటేల్ కథానాయిక. సిరి హనుమంతు, బబ్లూ, పృథ్వీరాజ్ ఇతర ముఖ్యపాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రాన్ని హెచ్‌వీఆర్ ప్రొడక్షన్స్ పతాకంపై ప్రముఖ నిర్మాత కేఎల్ దామోదర ప్రసాద్ సమర్పణలో హేమ వెంకటేశ్వరరావు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శ్రీనివాస్ మన్నె దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం నుంచి ఇటీవల విడుదలైన ట్రైలర్‌కు అనూహ్యమైన స్పందన వచ్చింది తెలిసిందే.. ఈ వీడియోను గమనిస్తే.. ఇప్పటి వరకు వచ్చిన హారర్ థ్రిల్లర్ జానర్‌లో వార్నింగ్ పేరిట ఇలాంటి వీడియోను విడుదల చేయడం ఇదే తొలిసారి. ఇదొక ఆసక్తికరమైన పాయింట్‌తో అల్లుకున్న భయపెట్టే కథ అనిపిస్తుంది.

## బ్యాడ్మింటన్ వరల్డ్ టూర్‌లో
# సెమీస్‌కు సాత్విక్-చిరాగ్



**న్యూఢిల్లీ:** బిడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్ టోర్నీలో భారత్ డబుల్స్ జోడీ రాంకిరెడ్డి సాత్విక్ సాయిరాజ్-శెట్టి చిరాగ్ చరిత్ర సృష్టించారు. ప్రతిష్టాత్మక సీజన్ ముగింపు ఈవెంట్‌లో సెమీఫైనల్‌కు చేరుకున్న తొలి భారతీయ పురుషుల డబుల్స్ జోడీగా నిలిచారు. భారత పురుషుల డబుల్స్ జోడీ, ప్రపంచ నెంబర్ 3 జంట 17-21, 21-18, 21-15 తేడాతో ప్రపంచ నంబర్ 2, పారిస్ 2024 కాంస్య పతక విజేతలు మలేషియాకు చెందిన ఆరోన్ చియా-సోహ్ వూయి యిక్‌లపై విజయం సాధించి చివరి నాలుగు స్థానాల్లో తమ స్థానాన్ని పదిలం చేసుకుంది. తొలి గేమ్‌లోని ఓటమి నుండి సాత్విక్, చిరాగ్ కోలుకుని మూడు గేమ్‌ల విజయాన్ని నమోదు చేశారు. రెండు, మూడవ గేమ్‌లను గెలుచుకుని గ్రూప్ బి టాపర్‌లుగా నిలిచారు. 2024 పారిస్ ఒలింపిక్ క్రీడల్లో మలేషియన్లతో జరిగిన ఓటమికి భారత ద్వయం ప్రతీకారం తీర్చుకోవడంతో ఈ ఫలితం మరింత ప్రాముఖ్యతను సంతరించుకుంది. గ్రూప్ దశలో భారత జట్టు ఇప్పటికే బలమైన ఊపును సంపాదించుకుంది, చైనాకు చెందిన లియాంగ్ వీ కెంగ్-వాంగ్ చాంగ్‌లపై అద్భుతమైన విజయంతో తమ ప్రచారాన్ని ప్రారంభించింది, ఆ తర్వాత ఇండోనేషియాకు చెందిన ఫజర్ అల్ఫియన్-ముహమ్మద్ షోహిబుల్ ఫిక్రీలపై మూడు గేమ్‌ల విజయంతో ఆధిక్యంలో నిలిచింది.

# ప్రతీకారం తీర్చుకున్న గుకేష్




**న్యూఢిల్లీ:** రివర్స్ మ్యాచ్‌లో అలిరేజా ఫిరోజ్జా చేతిలో జరిగిన ఓటమికి ప్రపంచ ఛాంపియన్, భారత్ గ్రాండ్ మాస్టర్ డి. గుకేష్ ప్రతీకారం తీర్చుకున్నాడు. టోర్నమెంట్ తొలి అర్ధభాగంలో అలిరేజా చేతిలో ఓడిపోయిన గుకేష్, నల్ల పావులతో పటిష్టమైన ఆటను ఆడి ఎండ్‌గేమ్‌లో తన సమయ ప్రయోజనాన్ని సద్వినియోగం చేసుకున్నాడు. కానీ గుకేష్ విజయం నైట్స్ కు వరుసగా మూడో విజయాన్ని నమోదు చేయడానికి సరిపోలేదు. విదిత్ గుజరాతీ లీనియర్ డొమింగ్యూజ్‌ను 39 ఎత్తుగడలలో ఓడించి తన జట్టు 15 మ్యాచ్ పాయింట్లతో అగ్రస్థానంలో ఉండేలా చూసుకోవడంతో గుకేష్‌కు ఈ పరిస్థితి ఎదురైంది. అలాగే ఖియార్ మమెద్యరోవ్ మరియు కోనేరు హంపి తమ తమ ఆటలను గెలిచి ముంబా మాస్టర్స్ గ్యాంగెస్ గ్రాండ్ మాస్టర్స్‌పై విజయం సాధించడంలో సహాయపడ్డారు. ఐకాన్ బోర్డులో, విశ్వనాథన్ ఆనంద్ మాక్సిమ్ వాచియర్‌లాగ్రేవ్ పై ఒత్తిడి పెంచగలిగాడు కానీ నల్ల పావులతో ముందుకు వెళ్లలేకపోయాడు. కాగా ఇదే రోజు మరో మ్యాచ్‌లో అర్జున్ ఎరిగైసి వ్లాడిస్లావ్ ఆర్టెమీవ్ మరియు సారా ఖాడెమ్‌లను ఓడించి టియోడోరా ఇంజాక్‌పై విజయం సాధించడంతో, పిబిజి అలాస్కాన్ నైట్స్ 9-7 తేడాతో ఫైయర్స్ అమెరికన్ గాంబిట్స్‌ను ఓడించింది.

# ఆరెంజ్ ఆర్మీ ప్రక్షాళన!

## టీమ్‌లో నలుగురికి ఛాన్స్
### ఐపిఎల్ కప్ సన్‌రైజర్స్ హైదరాబాద్ లక్ష్యం







**న్యూఢిల్లీ:** ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)కు ఫ్రాంచైజీలు సన్నద్ధమవుతున్నాయి. గత ఐపీఎల్‌లో ఫైనల్స్ వరకూ వచ్చిన తృటిలో టైటిల్ మిస్ అయిన సన్‌రైజర్స్ హైదరాబాద్ ఈ సారి కప్ గ్యారంటీపైనే దృష్టిసారించింది. ఇప్పటికే దీనికి సంబంధించి మినీ వేలం ఇటీవలే పూర్తయింది. దీంతో ఇప్పుడు జట్టు ప్రక్షాళనకు సన్‌రైజర్స్ కసరత్తు చేస్తోంది. ఐపీఎల్ 2026 మినీ వేలంలో రూ.25.5 కోట్ల భారీ పర్స్‌తో బరిలోకి దిగిన ఆరెంజ్ ఆర్మీ ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ లియామ్ లివింగ్‌స్టోన్‌ను రూ.13 కోట్లు, జాక్ ఎడ్వర్డ్స్ కోసం రూ. 3 కోట్లు ఖర్చు చేసింది. ఇలా సన్‌రైజర్స్ మొత్తం 10 మంది ఆటగాళ్లను కొనుగోలు చేసింది. అయితే వీరిలో నలుగురికి మాత్రమే తుది జట్టులో చోటు దక్కే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఇంగ్లండ్ విధ్వంసకర ఆల్‌రౌండర్ అయిన లియామ్ లివింగ్ స్టోన్‌కు సన్‌రైజర్స్ తుది జట్టులో చోటు దక్కనుంది. నెంబర్ 7 బ్యాటర్‌గా లోయరార్డర్ ఫినిషర్‌గా లివింగ్ స్టోన్ ఆరెంజ్ ఆర్మీకి అద్భుతంగా ఉపయోగపడుతాడు. అతని బ్యాటింగ్‌లో జట్టుకు కావాల్సిన పవర్ ఉంది. తనదైన రోజున ఒంటిచేత్తో మ్యాచ్ ఫలితాన్ని శాసించగలడు. అంతేకాకుండా లివింగ్ స్టోన్ బౌలింగ్‌లోనూ రాణించగలడు. ఆఫ్ స్పిన్, లెగ్ స్పిన్ వేయగలడు. అన్నింటికి మించి ఎంతో అనుభవం కలిగిన ఆటగాడు. ఇక పంజాబ్ వికెట్ కీపర్ కమ్ సలీల్ అరోరా దేశవాళీ క్రికెట్‌లో టాక్ ఆఫ్ ది నేషన్‌గా మారాడు. ముస్తాక్ అలీ ట్రోఫీలో ఈ పంజాబ్ బ్యాటర్ దుమ్మురేపాడు. 9 మ్యాచ్‌ల్లో 199 స్ట్రైక్‌రేట్, 71 యావరేజ్‌తో 359 పరుగులు చేసింది. ఇందులో బౌండరీల కంటే సిక్స్‌లే ఎక్కువ. ప్రస్తుతం సూపర్ ఫామ్‌లో ఉన్న సలీల్ హైదరాబాద్ మిడిలార్డర్‌లో సెట్ అవుతాడు. మధ్యప్రదేశ్‌కు చెందిన లెఫ్టార్మ్ చైనా బౌలర్ శివాంగ్ కుమార్‌కు చోటు దక్కనుంది.

అత్యంత అరుదైన బౌలింగ్ ఆల్‌రౌండర్ అతను. నూర్ అహ్మద్ తరహాలో ఫ్లాట్ వేస్తాడు. బౌలింగ్‌తో పాటు బ్యాటింగ్ చేయగల సమర్థుడు. లెఫ్మార్మ్ బ్యాటర్ అయిన శివాంగ్ లోయరార్డర్‌లో విధ్వంసకర ఇన్నింగ్స్‌లు ఆడగలడు. అతను గన్ ఫీల్డర్. ఇక విదర్భ పేసర్ అయిన ప్రఫుల్ హింగే గంటకు 140 ప్లస్ కిలోమీటర్ల వేగంతో నిలకడగా బౌలింగ్ చేయగలడు. మహమ్మద్ షమీ స్థానాన్ని భర్తీ చేయగలడు. కొత్త బంతితో పవర్ ప్లేలో రాణించగలడు. రంజీ ట్రోఫీలో 5 మ్యాచ్‌ల్లోనే 15 వికెట్లు పడగొట్టాడు. ఇప్పటివరకు ఆడిన 9 ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌లలో 26 వికెట్లు తీసాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ తుది జట్టుకు సరిగ్గా సరిపోతాడు.

## ప్రపంచ టెన్నిస్ లీగ్‌లో
# ఈగల్స్ విజయం




**న్యూఢిల్లీ:** ప్రపంచ టెన్నిస్ లీగ్-2025లో సుమిత్ నాగల్, తెలంగాణకు చెందిన భమిడిపాటి శ్రీవల్లి నాయకత్వంలోని ఎఒఎస్ ఈగల్స్ ఆధిపత్య విజయం సాధించింది. పోటీల మూడవ రోజున భారత్ ఫేవరెట్‌లు నాగల్, శ్రీవల్లి, మాయ రాజేశ్వరన్ రేవతి అందరి దృష్టిని ఆకర్షించారు. ఈ రోజు జరిగిన తొలి మ్యాచ్‌లో ఈగల్స్ 22-12 తేడాతో విబి రియాల్టీ హాక్స్‌ను ఓడించి అగ్రస్థానంలో తమ ఆధిక్యాన్ని పెంచుకుంది. వారు మూడు మ్యాచ్‌ల్లో 65 పాయింట్లతో డబ్ల్యూటిఎల్ లీగ్ దశను ముగించారు. మిక్స్‌డ్ డబుల్స్ పోటీలో హాక్స్ తరపున ఆడుతున్న స్విటోలినా-యుకీ భాంబ్రీ 6-4 తేడాతో మోన్‌ఫిల్స్-శ్రీవల్లిని ఓడించారు. కానీ భారత్ అగ్రశ్రేణి సింగిల్స్ ఆటగాడు నాగల్, పురుషుల సింగిల్స్‌లో ఆధిపత్య ప్రదర్శనతో హాక్స్‌ను మట్టికరిపించాడు. 28 ఏళ్ల అతను మాజీ వింబుల్డన్ ఫైనలిస్ట్ డెనిస్ షాపోవలోవ్‌పై స్వింగ్ చేస్తూ 6-1 తేడాతో గెలిచి తన జట్టుకు ఊపునిచ్చాడు. మొదటి రెండు రోజుల్లో శ్రీవల్లి టీనేజ్ సంచలనం మాయతో పోటీ పడి ఓడించింది. అలాగే 16 ఏళ్ల నాదల్‌ను 62 తేడాతో ఓడించి తన క్లీన్ హిట్టింగ్‌తో ఆశ్చర్యపరిచింది. ఆ తర్వాత శ్రీవల్లి పౌలా బడోసాతో జతకట్టి స్విటోలినామాయ జట్టును 6-3 తేడాతో ఓడించింది.




## జాతీయ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో
# లక్ష్మిత, శర్వన్ జోడీకి టైటిల్

**న్యూఢిల్లీ:** జాతీయ షూటింగ్ ఛాంపియన్‌షిప్ (షాట్‌గన్) 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ స్వర్ణ పతక పోటీలో లక్షిత బిష్ణోయ్ మరియు శర్వన్ కుమార్ ఆర్మీ జోడీ అద్భుతమైన ప్రదర్శన ఇచ్చి బంగారు పతకాన్ని సాధించింది. లక్షిత-శర్వన్ ద్వయం 16-10 తేడాతో హర్యానాకు చెందిన సురుచి సింగ్-సామ్రాట్ రాణాను ఓడించి టైటిల్‌ను కైవసం చేసుకున్నారు. లక్షిత (290+12) మరియు శర్వన్ (292+9) కూడా 58221 స్కోర్ చేసి స్వర్ణ పతక పోరుకు అర్హత సాధించింది, సురుచి సింగ్ 293+8 స్కోర్ చేసి, సామ్రాట్ రాణా 289+6 స్కోర్ చేసి, ఇన్నర్10 కౌంట్‌లో స్వర్ణ పతక పోరుకు చేరుకున్నారు. సీనియర్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో రాజస్థాన్ జట్టు రైల్వేస్‌కు చెందిన సాక్షి అనిల్ సూర్యవంశీ-సౌరభ్ చౌదరిలను 17-13 తేడాతో ఓడించి కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది. జూనియర్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో కర్ణాటకకు చెందిన జోనాథన్ గవిన్ ఆంటోనీ-అవంతిక మధు స్వర్ణ పతకాన్ని గెలుచుకున్నారు. ఫైనల్‌లో హర్యానాకు చెందిన కపిల్ బైన్స్లా-పాలక్ గులియాపై 17-11 తేడాతో విజయం సాధించారు. కర్ణాటక జంట ఆరాధ్య మిశ్రా-యుగ్రప్రతాప్ సింగ్ రాథోడ్ 16-2 తేడాతో ఉత్తరాఖండ్‌కు చెందిన అభినవ్ దేశ్వాల్ మరియు యశస్వి జోషిపై ఆధిపత్య విజయం సాధించడంతో మధ్యప్రదేశ్ కాంస్య పతకాన్ని సాధించింది. జూనియర్ క్వాలిఫికేషన్ రౌండ్‌లో ముందుగా, హర్యానా 580+21తో బంగారు పతక పోరును కైవసం చేసుకుని అగ్రస్థానంలో నిలిచింది.

# మార్కెట్లను ముంచెత్తుతున్న కొత్త ఐపిఓలు




**న్యూఢిల్లీ, డిసెంబరు 20:** కొత్తవారంలో ప్రైమరీ మార్కెట్‌లో ఐపిఓల సందడి నెలకొంటున్నది. ఈనెల 22నుంచి 26 మధ్య మొత్తం 11 ఐపిఒలు సబ్‌స్క్రిప్షన్‌కు వస్తున్నాయి. ఒకటి మెయిన్ బోర్డు ఐపిఒ కాగా ఇతరత్రా అన్నీ ఎస్‌ఎంఇ కేటగిరీకి చెందినవే ఉన్నాయి. గుజరాత్ కిడ్నీ అండ్ సూపర్‌స్పెషాలిటీ సంస్థ మెయిన్‌బోర్డు కేటగిరీలో వస్తోంది. గుజరాత్‌లో మిడ్‌సైజ్ మల్టీస్పెషాలిటీ ఆసుపత్రి నిర్వహిస్తున్న ఈసంస్థ 250.80 కోట్ల నిధులు సమీకరించాలని పబ్లిక్ ఇష్యూకు వస్తోంది. 22న ప్రారంభం అయి 24న ముగుస్తుంది. ఒక్కోషేరు రూ.108 నుంచి రూ.114గా కంపెనీ ప్రకటించింది. ఎస్‌ఎంఇ కేటగిరీలో వచ్చేవారం పది కంపెనీలు వస్తున్నాయి. ఈపిడబ్ల్యు ఇండియా రూ.31.81కోట్లు, దాచేపల్లి పబ్లిషర్స్ రూ.40.39కోట్లు, శ్యాధనీ ఇండస్ట్రీస్ రూ.38.49కోట్లు, సన్‌డ్రెక్స్ ఆయిల్ రూ. 32.25కోట్లు నిధులు సేకరిస్తున్నాయి. 22నుంచి 24తో వీటి సబ్‌స్క్రిప్షన్ ముగుస్తుంది. ధారా రైల్‌ప్రాజెక్టు రూ.50.209 కోట్లు, నంతా టెక్ రూ.31.81కోట్లు, అడ్మాచ్ సిస్టమ్స్ రూ. 42.60కోట్లు,భాయ్ కాకాజీ పాలిమర్స్ రూ. 105.17కోట్లు, అపోలో టెక్నో ఇండస్ట్రీస్ రూ. 47.96కోట్లు చొప్పున సమీకరించేందుకు ఈనెల 23న సబ్‌స్క్రిప్షన్‌కు వస్తున్నాయి. 26తో ముగుస్తాయి. ఈటూఈ ట్రాన్స్‌పోర్టేషన్ ఇన్‌ఫ్రా రూ. 84.22కోట్లు సమీకరించాలని ఈనెల 26న బిడ్డింగ్‌కు వస్తోంది. 30న ముగుస్తుంది. ఇక మెయిన్‌బోర్డులో కెఎస్‌హశ్రీచ్ ఇంటర్నేషనల్ ఈనెల 22న లిస్టింగ్‌కు వస్తుంది. ఈనెల 18న ముగుస్తుండగా కేవలం 83శాతంమాత్రమే బిడ్డింగ్ జరిగింది. ఎస్‌ఎంఇ కేటగిరీలో నెప్ట్యూన్ లాజిటెక్‌కూడా అదేరోజు లిస్ట్ అవుతుంది. ఈకేటగిరీలో మార్క్ టెక్నోక్రాట్స్, గ్లోబల్ ఓషన్ లాజిస్టిక్స్ 24న ఫైటోకెమ్ రెమిడీస్ 26న లిస్టింగ్‌కు రానున్నాయి.

# ఇండిగో ప్రయాణికులకు 26 నుంచి రూ.10వేల ట్రావెల్ వోచర్లు



**న్యూఢిల్లీ, డిసెంబరు 20:** ఇండిగో సంక్షోభంలో తీవ్రమైన ఇక్కట్లకు గురయిన ప్రయాణీకులకు పరిహారం చెల్లించేందుకు సంస్థ ముందుకొచ్చింది. ఈ నెల 3, 4, 5 తేదీల్లో విమానాశ్రయాల్లో గంటల తరబడి చిక్కుకుపోయిన ప్రయాణికులకు ఈ నెల 26 నుంచి రూ.10,000 విలువైన ట్రావెల్ వోచర్లను జారీచేస్తోంది. నిబంధనల ప్రకారం చెల్లించాల్సిన రూ.5,000 నుంచి రూ.10,000 పరిహారానికి ఇది అదనం. విమానయాన శాఖ కార్యదర్శి సమీర్ సిన్హా అధ్యక్షతన జరిగిన ఉన్నత స్థాయి సమీక్షలో నిర్ణయించారు. అర్హులైన ప్రయాణికులందరికీ తక్షణమే చెల్లింపులు జరిగేలా చూడాలని ఇండిగోను ప్రభుత్వం ఆదేశించింది. నేరుగా ఇండిగో వెబ్‌సైట్‌లో టికెట్లు బుక్ చేసుకున్న వారికి వారం రోజుల్లోగా చెల్లింపులు ప్రారంభించాలని సమావేశంలో సూచించారు. ట్రావెల్ ఏజెంట్లు, ఆన్‌లైన్ పోర్టళ్ల నుంచి ప్రయాణికుల వివరాలు సేకరించి, వారికి కూడా నేరుగా పరిహారం అందించాలని ఇండిగోకు తెలిపారు. ఈ ప్రక్రియను డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ), ఎయిర్ సేవా పోర్టల్ ద్వారా విమానయాన శాఖ పర్యవేక్షించనుంది. రద్దయిన విమానాలకు సంబంధించి ఇండిగో రిఫండ్లు ప్రారంభించినప్పటికీ, ఆన్‌లైన్ ట్రావెల్‌ఏజెన్సీల ద్వారా బుక్ చేసుకున్న చాలా మందికి ఇంకా డబ్బులు అందలేదని తెలుస్తోంది.డీజీసీఏ ఆదేశాలతో మేక్ మై ట్రిప్‌సంస్థ ఇండిగో నుంచి డబ్బులు రాక ముందే దాదాపు రూ.10 కోట్లు రిఫండ్ చేసినట్లు సమాచారం. మరోవైపు భవిష్యత్తులో ఇలాంటి భారీ వైఫల్యాలు పునరావృతం కాకుండా సమస్య మూలాలను గుర్తిం చడానికి బయటి సాంకేతిక నిపుణులతో కలిసి పనిచేస్తామని ఇండిగో ఛైర్మన్ విక్రమ్ సింగ్ మెహతా తెలిపారు. ఈ నెల 8వ తేదీనుంచి తమనెట్‌వర్క్‌లోని అన్ని గమ్యస్థానాలకు విమాన సేవలు పూర్తిగా పునరుద్ధరించామని, తొమ్మి దో తేదీనుంచి కార్యకలాపాలు సాధారణ స్థితికి వచ్చాయని కంపెనీ పేర్కొంది.

# ఇకపై రిస్క్ ఆధారంగా డిపాజిట్లపై బీమా ప్రీమియం

**ముంబయి, డిసెంబరు 20:** ఆర్థికంగా పటిష్ఠంగా ఉన్న బ్యాంకులకు భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) భారీ ఊరటకల్పించింది. డిపాజిట్ల బీమాకోసం చెల్లించే ప్రీమియం విధానంలో కీలక మార్పులకు ఆమోదం తెలిపింది. ఇప్ప టివరకు అన్ని బ్యాంకులకు ఒకేలా ఉన్న ప్రీమి యం విధానాన్ని సవరించి, ఇకపై బ్యాంకు నష్ట భయం (రిస్క్) ఆధారంగా ప్రీమియంను అమలు చేయనుంది. ప్రస్తుతం దేశంలోని అన్ని బ్యాంకులు తమ డిపాజిట్లలో ప్రతీ రూ.100కు 12 పైసల చొప్పునడిపాజిట్ ఇన్సూరెన్స్ అండ్ క్రెడిట్‌గ్యారెంటీ కార్పొరేషన్ (డీఐసీజీసీ)కి ప్రీమియంగా చెల్లిస్తున్నాయి. అయితే, ఆర్‌బీఐ తాజా నిర్ణయంతో ఈ ఫ్లాట్ విధానానికి తెరపడనుంది. బ్యాంకు ఆర్థిక పనితీరును బట్టి ప్రీమియం మొత్తం మారుతుంది. దీనివల్ల ఆర్థికంగా బలంగా,మెరుగైన పనితీరు కనబరిచే బ్యాంకు లకు ప్రీమియం భారం గణనీయంగా తగ్గ నుంది. హైదరాబాద్‌లో ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్‌మల్హోత్రా అధ్యక్షతన జరిగిన డైరెక్టర్ల బోర్డు సమావేశంలో ఈ కీలకనిర్ణయానికి ఆమోదముద్ర వేశారు. ఈ భేటీలో జాతీయ, అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితులు, ప్రస్తుతం ఎదురవుతున్న సవాళ్లపై కూడా చర్చించినట్లు సమాచారం.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.